
నాగులుప్పలపాడు సమీపంలో ఎండుతెగులు సోకిన శనగ పైరు

జిల్లాలోని రైతులకు ఈ ఏడాది అంతగా కలిసిరా లేదు. ఒకవైపు అతివృష్టి, అనావృష్టి.. మరోవైపు తెగుళ్లు, పురుగుల దాడి పంటలను తీవ్రంగా దెబ్బతీశాయి. ప్రధానమైన మిర్చి, శనగ, వరి, కంది, మినుము, పత్తి పంటల్లో ఏ ఒక్కటి కూడా సాధారణ విస్తీర్ణంలో సాగుకు నోచుకోలేదు. వేసినవి కూడా దారుణంగా దెబ్బతిన్నాయి. మిర్చికి నల్లి, ఆకుముడత తెగుళ్లు సోకి.. పత్తికి గులాబి రంగు పురుగు ఆశించి తీవ్రంగా నష్టపరిచాయి. విభిన్న వాతావరణ పరిస్థితులతో కంది, శనగ, వరి దెబ్బతిన్నాయి. మినుము, అలసంద వంటి పంటలు దాదాపు తుడిచిపెట్టుకుపోయాయి. లక్షలాది క్వింటాళ్ల పంట ఉత్పత్తికి గండి పడింది. మరోవైపు ఏ ఒక్క పంట ఉత్పత్తులకూ గిట్టుబాటు ధరలు లేవు. ఇంచుమించు అన్నింటి ధరలు గణనీయంగా దిగజారిపోయాయి. దీంతో రైతులు పెట్టుబడులు, రాబడి రూపంలో సుమారు రూ.1,200 కోట్లకుపైగా కోల్పోయారు.


ముండ్లమూరు మండలం ఉమామహేశ్వర అగ్రహారం వద్ద మిర్చిని గ్రేడ్ చేస్తున్న కూలీలు

సాగు సంక్షోభం

- తగ్గిన దిగుబడులు.. దిగజారిన ధరలు
- ఉధృతంగా తెగుళ్లు, పురుగుల దాడి
- ఆపై అతివృష్టి, అనావృష్టి
- ప్రధాన పంటలపై తీవ్ర ప్రభావం
- సగానికి సగం పడిపోయిన ఉత్పత్తి
- మరోవైపు మార్కెట్లో ధరలు పతనం
- రైతులకు కోలుకోలేని దెబ్బ
- రూ.1,200 కోట్లు నష్టపోయిన వైనం

ఒంగోలు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో సాగు సంక్షోభం నెలకొంది. కీలకమైన జూలై, నవంబరుల్లో అనావృష్టి, డిసెంబరులో ఎన్నడూ లేనంతగా అతివృష్టి పైర్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీని వల్ల ప్రధాన పంటలు సగం విస్తీర్ణానికి మించి సాగుకు నోచుకోలేదు. సాగైన పంటలపై కూడా తెగుళ్ల, పురుగుల దాడి పెరిగింది. ఒక్క పొగాకు మినహా ఇతర పంటలు సాధారణ విస్తీర్ణంలో సాగైన దాఖలాలు లేవు. పొగాకు మార్కెట్‌కు మరికొంత సమయం ఉండగా ఇతర పంట ఉత్పత్తులు ఇళ్లకు చేరుతున్నాయి. అలా ప్రస్తుతం ఇళ్లకు చేరుకున్న, మరికొద్దిరోజుల్లో చేరే అవకాశం ఉన్న కంది, పత్తి, వరి, శనగ, మినుము, అలసంద, మిర్చి ఇలా ఏ పంట పరిస్థితి చూసినా వాటి ద్వారా రావాల్సిన రాబడిని రైతులు కోల్పోక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. పలు పంటలు సాగు చేసిన వారు పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేదని వాపోతున్నారు.

మిర్చిని ముంచిన తెగుళ్లు

జిల్లాలో ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో కలిపి 66వేల ఎకరాలలో మిర్చి సాగైంది. ఎకరాకు సగటున రూ.2లక్షల వరకు సాగుదారులు ఖర్చు చేశారు. సీజన్ బాగుంటే కనీసం 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. గతంలో లభించిన ధరలను పరిశీలిస్తే సగటున క్వింటాకు రూ.15వేల వరకూ ఉంది. ఆ ప్రకారం ఎకరాకు మూడు లక్షల రాబడి వచ్చి ఖర్చులు పోను నికరంగా లక్ష మిగులుతుంది. అలాంటిది ఈ ఏడాది మిర్చిపై తెగుళ్లు, పురుగులు తీవ్రంగా దాడి చేశాయి. ఆకుముడత, నల్లిపురుగుతో మొక్కలు గిడసబారాయి. రైతులు చెప్తున్న ప్రకారం ఈ ఏడాది ఎకరాకు 10 క్వింటాళ్లు మించి దిగుబడి వచ్చే అవకాశం లేదు. ధర కూడా క్వింటా రూ.10వేలు మించి లేదు. ఆ ప్రకారం ఎకరాకు రూ.లక్ష పెట్టుబడిని, మరో రూ.లక్ష రాబడిని వెరసి రూ.2లక్షల వంతున రైతులు కోల్పోనున్నారు. అంటే సాగైన 66వేల ఎకరాలకు దాదాపు రూ.66 కోట్లు పెట్టుబడులు, మరో రూ.66కోట్ల మేర రాబడి వెరసి రూ.132 కోట్ల మేర రైతులు కోల్పోయారు.


ముండ్లమూరు మండలం పసుపుగల్లులో నల్లి తెగులు సోకిన మిర్చి తోట

జిల్లాలో ఈ ఏడాది సాగైన ప్రధాన పంటలు, సాగు విస్తీర్ణం.. పెట్టుబడి, రాబడి రూపంలో రైతులు కోల్పోయిన మొత్తం వివరాల పట్టిక

పంట	సాగైన విస్తీర్ణం (ఎకరాలు)	రైతులు కోల్పోయిన మొత్తం
మిర్చి	66,000	రూ.132.00 కోట్లు
మినుమ	25,000	రూ.110.00 కోట్లు
కంది	1,75,000	రూ.450.00 కోట్లు
వరి	54,000	రూ.90.00 కోట్లు
పత్తి	75,000	రూ.300.00 కోట్లు
శనగ	55,000	రూ.125.00కోట్లు

శనగకు కలిసిరాని కాలం

రబీలో అధిక విస్తీర్ణంలో సాగు చేసే శనగ పంటకూ కూడా ప్రతికూలత ఎదురైంది. సాధారణంగా 1.20లక్షల ఎకరాలలో ఈ పంట సాగు చేస్తారు. అలాంటిది ఈ ఏడాది వాతావరణం అనుకూలించకపోవడంతో 55వేల ఎకరాలలో మాత్రమే సాగైంది. అందులోనూ సగానికి సగం దిగుబడులు తగ్గే పరిస్థితి కనిపిస్తోంది. సాధారణంగా ఎకరాకు 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది, క్వింటా రూ.6వేల ప్రకారం చూసినా రూ.45వేల నుంచి రూ.50వేల రాబడి ఉంటుంది. ఖర్చు రూ.20వేలు పోను రూ.25వేల వరకు మిగులుతాయి. అలాంటిది వాతావరణం సరిలేక సాగు జాప్యం కావడంతోపాటు ఎండల తీవ్రత పెరిగింది. ఫలితంగా సగం కూడా దిగుబడులు వచ్చే అవకాశం లేకుండాపోయింది. దాదాపు రూ.125కోట్ల మేర రైతులు నష్టపోయే పరిస్థితి కనిపిస్తోంది.

పత్తిపై పురుగు దాడి

జిల్లాలో సుమారు 75వేల ఎకరాలలో పత్తి పంట సాగైంది. వర్షాలకు కొంత దెబ్బతినింది. గులాబి రంగు పురుగు ధాటికి మిగిలిన విస్తీర్ణంలోనూ దిగుబడులు తగ్గిపోయాయి. ఎకరాకు సగటున రూ.50వేల వరకు ఖర్చవుతుంది. సగటున 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటా రూ10వేల ధర ఉంటే

మిగతా 6వ పేజీలో

ప్రజా సమస్యలపై చర్చ జరిగేనా?

- పంట దిగుబడులు, ధరలు దిగజారి అల్లాడుతున్న రైతులు
- ముంచుకొస్తున్న తాగునీటి ఎద్దడి
- నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం
- అంచనా బడ్జెట్ ఆమోదం



ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రజానీకం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ప్రధానంగా తాగునీటి ఎద్దడి ముంచుకొస్తోంది. ఏప్రిల్ నుంచి ఆ సమస్య మరింత తీవ్రంకానుంది. మరోవైపు పంట దిగుబడులతోపాటు ధరలు దిగజారి రైతులు అల్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం జడ్పీ సర్వసభ్య సమావేశం జరుగుతోంది. అనేక రకాల సమస్యలను ఆ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రస్తావించి వాటి పరిష్కారానికి ఉన్నతాధికారులను కోరతారు. ఆ అంశాలపై జిల్లా అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేసే అవకాశం కూడా ఉంటుంది. అటువంటి సమావేశం పూర్తిస్థాయిలో జరుగుతుందా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. సాధారణంగా జిల్లా పరిషత్ సమావేశం ఉదయం 10.30 గంటలకు మొదలై సాయంత్రం వరకు కొనసాగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే ఈసారి మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం కానుండటంతో పూర్తిస్థాయిలో ఆయా అంశాలపై చర్చ జరిగే పరిస్థితి కనిపించడం లేదు. మొత్తం 13 అంశాలను అజెండాలో ఉంచారు. విద్య, వైద్యశాఖ, ఏపీఎస్‌ఆర్టీసీ, పౌరసరఫరాలు, విద్యుత్, సాంఘిక సంక్షేమం, డీఆర్‌డీఏ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల తీర్మానాల ఆమోదం, 2025-26 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ ఆమోదం వంటి వాటిని మాత్రమే చేర్చారు.


ఒంగోలు విజయనగర్ కాలనీలో ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే జనార్దన్

ప్రజా దర్బార్

టీడీపీ అధిష్ఠానం తాజా నిర్ణయం

జనం మధ్యకు వెళ్లి ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు వినతుల స్వీకరణ

- పలు నియోజకవర్గాలలో నిర్వహణ
- ముఖ్య అధికారులు కూడా హాజరు
- కొన్ని సమస్యలకు తక్షణ చర్యలు
- ఇకపై వారానికి ఒకసారి కార్యక్రమం

ఒంగోలు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజల మధ్యకు నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి టీడీపీ ప్రజాప్రతినిధులు, కీలక నేతలు కదిలారు. అధిష్ఠానం ఆదేశాలతో శనివారం జిల్లాలోని పలు నియోజకవర్గాలలో ప్రజాదర్బార్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎంపిక చేసిన ప్రాంతంలో స్థానిక ప్రజానీకానికి ఆ విషయం తెలియజేసి అధికారులను తమ వెంట తీసుకెళ్లి మరీ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. సాధారణంగా ప్రజాప్రతినిధులు తమ కార్యాలయాలలో, అవసరమైతే నివాసాల్లో నిత్యం తమ వద్దకు వచ్చే ప్రజల వినతులను స్వీకరిస్తారు. వాటిని అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారు. అలాగే ప్రతి సోమవారం కలెక్టర్ స్థాయి నుంచి సచివాలయ సిబ్బంది వరకు తమ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వినతులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. అయితే ఈసారి కీలక ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులు కూడా అదేతరహాలో వారానికి ఒకసారి నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు విని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని టీడీపీ అధిష్ఠానం ఆదేశించింది. దీనికి ప్రజాదర్బార్ అని పేరు పెట్టి ప్రతి శనివారం ఒక ప్రాంతంలో నిర్వహించాలని సూచించింది. తదనుగుణంగా జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో ప్రజా దర్బార్‌లు జరిగాయి.

వినతులను స్వీకరించిన ఎమ్మెల్యేలు

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నగరంలోని 31వ డివిజన్‌లోని విజయనగర్ కాలనీలో ప్రజాదర్బార్ నిర్వహించారు. రెవెన్యూ, మునిసిపల్ అధికారులను వెంటబెట్టుకొని వెళ్లి అక్కడి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యల కోసం అధికారులను ఆదేశించారు. పలు గ్రామాల్లో ఉన్న కార్యక్రమాల ఒత్తిడి నేపథ్యంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ శనివారం ఉదయం ఒంగోలులోని తన

మిగతా 6వ పేజీలో


మార్కాపురంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజల సమస్యలను వింటున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి


ఒంగోలులోని తన కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్

జడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడిగా మాగుంట



ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి) : జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (జడ్‌ఆర్‌యూసీసీ) సభ్యుడిగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే మాగుంట కేంద్ర పట్టణ, గృహ వ్యవహారాల శాఖ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. తాగా జడ్‌ఆర్‌యూసీసీ మెంబర్‌గా నియమితులయ్యారు. మాగుంటను పలువురు టీడీపీ నాయకులు, అభిమానులు అభినందించారు.

పదికి ప్రిపరేషన్ ఇలా..

ముందుగా పరీక్షలపై అవగాహన

విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించడంపై ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ

7వ పేజీలో

రూ.3.20 కోట్ల ఆదాయం

- 17 మద్యం షాపులకు 160 దరఖాస్తులు
- గీత కార్మికులకు రేపు లాటరీ ద్వారా కేటాయింపు

ఒంగోలు క్రైం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): గీత కార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాలకు దరఖాస్తు గడువు శనివారం సాయంత్రంతో ముగిసింది. జిల్లాకు కేటాయించిన మొత్తం 17 షాపులకు 160 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. దరఖాస్తు ఫీజు రూ.2లక్షలు చొప్పున రూ.3.20కోట్లు ఆదాయం లభించింది. ఈనెల 10న స్థానిక అంబేడ్కర్ భవన్‌లో లాటరీ పద్ధతిన కలెక్టర్ మద్యం దుకాణాలను కేటాయించనున్నారు.

ఊరిని తాకట్టు పెట్టిన వైసీపీ నేతపై చర్యలు

అక్రమ ఆన్‌లైన్.. ఆపై బ్యాంకులో లోన్

- అరెస్టు చేసిన పోలీసులు
- రిమాండ్ విధించిన న్యాయాధికారి

పుల్లలచెరువు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామానికి చెందిన భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకొని ఆపై ఊరిని తాకట్టు పెట్టిన వైసీపీ నాయకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఆయన్ను కోర్టులో హాజరుపర్చగా న్యాయాధికారి 14 రోజుల రిమాండ్ విధించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పుల్లలచెరువు మండలం ఇసుక త్రిపురవరం గ్రామ రెవెన్యూలోని సర్వే నెం.296లో 8.36 ఎకరాల భూమి ఉంది. అదే సర్వే నంబరులో సిద్దెనపాలెం గ్రామం కూడా ఉంది. ఆ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గడ్డం సుబ్బయ్య ఈ భూమిలో 4.32 ఎకరాలు, అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి కొల్లి వీరబ్రహ్మయ్య 4.00 ఎకరాల భూమిని అక్రమంగా 2020లో ఆన్‌లైన్ చేయించుకున్నారు. గడ్డం సుబ్బయ్య వెంటనే ముటుకుల సొసైటీకి ఆ భూమిని తాకట్టు పెట్టారు. 2020లో రూ.3లక్షల రుణం పొందాడు. దీనిపై శుక్రవారం గ్రామానికి చెందిన మాగులూరి లక్ష్మమ్మతోపాటు మరికొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ నాయకుడు గడ్డం సుబ్బయ్య.. మాగులూరి లక్ష్మమ్మను బెదిరించి, దుర్భాషలాడారు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ ఎల్.సంపత్‌కుమార్ కేసు నమోదు చేశారు. వైసీపీ నాయకుడు సుబ్బయ్యను అరెస్టు చేసి మార్కాపురం కోర్టులో హాజరుపరిచారు. న్యాయాధికారి నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు. అయితే 2020లో 'ఆంధ్రజ్యోతి'లో 'ఊరినే ఆన్‌లైన్... ఆపై తాకట్టు' శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి విదితమే. అయితే అప్పటి మంత్రి రాజకీయ ఒత్తిడితో ఆ భూమిపై విచారణ చేయకుండా వదిలేశారు.



రిటైర్డ్ హెచ్ఎం రాంభూపాల్‌రెడ్డికి ఆల్బమ్ అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

సీఎం నుంచి ఆల్బమ్ అందుకున్న హెచ్ఎం

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో గుర్తించిన విశిష్ట వ్యక్తుల ఫొటో ఆల్బమ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయవాడలో రిటైర్డ్ హెచ్ఎం ఎం.రాంభూపాల్‌రెడ్డికి అందజేశారు. రాచర్ల మండలం యడవల్లి గ్రామానికి చెందిన రాంభూపాల్‌రెడ్డి తాను రిటైర్డ్ అయిన సందర్భంలో వచ్చిన రూ.26లక్షలను పోస్టాఫీసులో డిపాజిట్ చేసి దానిపై వచ్చే వడ్డీ పదేళ్లలోపు బాలబాలికల విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్న విషయం విది తమే. రాంభూపాల్‌రెడ్డి విషయాన్ని ప్రధానమంత్రి గుర్తించి ఢిల్లీకి పిలిపించి మన్‌కీ బాత్ కార్యక్రమంలో అభినందించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ముద్రించిన విశిష్ట వ్యక్తుల ఫొటో ఆల్బమ్ రాష్ట్రానికి రాగా ఈ ఆల్బమ్‌ను ముఖ్యమంత్రి రాంభూపాల్‌రెడ్డికి అందజేసి అభినందించారు.

సాగు సంక్షోభం

(5వ పేజీ తరువాయి)

లక్ష రాబడి వచ్చి సగం మిగులుతాయి. అలాంటిది ఈ ఏడాది ఆరు క్వింటాళ్లు మించి దిగుబడి లేకపోగా ధర కూడా క్వింటా రూ.6వేలు మించి లేదు. దీంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేకపోగా ఆ పంట ద్వారా రావాల్సిన సుమారు రూ.300 కోట్ల మేర రైతులు కోల్పోయారు.

మినుము, అలసంద సాగుదారులకు మిగిలేదేం లేదు

మినుము పంట ప్రధానంగా రబీలో వేస్తారు. అలా ఈ సీజన్‌లో 28వేల ఎకరాలలో సాగైంది. ఎకరాకు సగటున నాలుగు క్వింటాళ్లు దిగుబడి వస్తుంది. క్వింటా రూ.10వేల వరకు ఉంటుంది. అయితే ఈ ఏడాది డిసెంబరులో కురిసిన వర్షం పంటను దెబ్బతీసింది. ఇంచుమించు మొత్తం విస్తీర్ణంలో దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. సాధారణంగా ఎకరాకు రూ.40వేలు రాబడి ఉంటే ఖర్చులు రూ.15వేలు పోను రూ.25వేల వరకు మిగులు ఉంటుంది. అయితే పంట మొత్తం పోవడంతో 28వేల ఎకరాలకు రావాల్సిన రూ.110కోట్లకుపైగా రైతులు కోల్పోయారు. కనీసం పెట్టుబడులు కూడా వచ్చిన పరిస్థితి లేదు. ఇటీవల కాలంలో అలసంద సాగు కూడా పెరగ్గా ఆ పంట కూడా దెబ్బతింది. దాదాపు 17వేల ఎకరాలలో ఆ పంట సాగు కాగా అంతా వర్షాలకు దెబ్బతిని దాదాపు రూ.40కోట్ల మేర రైతులు కోల్పోయారు.

కంది పూర్తిగా పోయింది

రాష్ట్రంలోనే అత్యధికంగా మన జిల్లాలో కంది పంట సాగు చేస్తారు. పూర్తిగా ఖరీఫ్ పంట అయిన కంది సాధారణ విస్తీర్ణం సుమారు 2.50లక్షల ఎకరాలు కాగా ఈ ఏడాది లక్షా 75వేల ఎకరాల్లో సాగు చేశారు. బాగా ఎదిగే దశలో నవంబరులో అనావృష్టి, పూత, పిందె బాగా ఉండే డిసెంబరులో అతివృష్టితో పైరు తీవ్రంగా దెబ్బతినిపోయింది. సాధారణంగా ఎకరాకు ఐదు క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటా రూ.8వేలు ధర ఉన్నా రూ.40వేల రాబడి వస్తుంది. ఖర్చులు రూ.15వేలు పోయినా ఎకరాకు రూ.25వేల వరకు రాబడి ఉంటుంది. అయితే ఈ ఏడాది రెండు, మూడు క్వింటాళ్లు కూడా వచ్చే అవకాశం కనిపించడం లేదు. ధర కూడా క్వింటా రూ.6వేలు మించి లేదు. ఆ రకంగా జిల్లాలోని కంది రైతులు ఎకరాకు సగటున రూ.25వేలు వంతున సుమారు రూ.450 కోట్ల మేర రాబడిని కోల్పోయారు.

వరిపై ఆసక్తిచూపని రైతులు

జిల్లాలో వరి పంట కూడా ప్రధానమైనదే. ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ సాగు చేస్తారు. అలా ఈ ఏడాది సుమారు 54వేల ఎకరాలలో సాగు చేశారు. నిజానికి ఈ పంట దాదాపు లక్ష ఎకరాల్లో సాగుకావాలి. అయితే లాభసాటిగా లేకపోవడంతో రైతులు పెద్దగా ఆసక్తిచూపక విస్తీర్ణం తగ్గింది. సాధారణంగా ఎకరాకు సగటున 30 క్వింటాళ్లు దిగుబడి వస్తోంది. క్వింటా రూ.1,600 వరకు ధర ఉంటే రూ.50వేల వరకు వస్తాయి. కానీ చాలాచోట్ల దిగుబడితో 20 క్వింటాళ్లు మించి వచ్చే పరిస్థితి కనిపించకపోతుండగా ధరలు కూడా అంత ఆశాజనకంగా లేవు. అలా దిగుబడి తగ్గి, ధరలు లేక దాదాపు రూ.90కోట్లకుపైగా రైతులు కోల్పోయారు. మొక్కజొన్న పంటను కూడా కత్తెర పురుగు కాటేయగా ఇతర పలు రకాల పంటలపైనా పురుగులు, తెగుళ్ల దాడి విపరీతంగా పెరిగి నష్టపోయారు.

ప్రజా దర్బార్

(5వ పేజీ తరువాయి)

కార్యాలయంలోనే వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో ప్రజాదర్బార్ నిర్వహించారు. వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు మండల కేంద్రమైన దోర్నాలలో ప్రజాదర్బార్ ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో పింఛన్లు, నివేశన స్థలాలు, భూ సంబంధ అంశాలపై ఎక్కువగా వినతులు వచ్చాయి.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

» ఇద్దరికి తీవ్ర గాయాలు



దానియేల్

ఈపూరుపాలెం(చీరాలటౌన్), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : అరగంటలో వస్తానమ్మా అంటూ ఇంటి నుంచి స్నేహితుడిని స్టేషన్‌లో దింపేందుకు వెళ్లిన ఐటీసీ కార్మికుడు రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆ కుటుంబాలలో విషాదం అలుముకుంది. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల మండలం స్టూవర్టుపురం పెద్ద గ్యాంగుకు చెందిన దాసరి దానియేల్ ప్రసాద్(45) ఐటీసీ కార్మికుడు. ఇతనికి భార్య ఆశాజ్యోతి, ఇద్దరు కుమార్తెలు సంతానం. ఈ విధంగా ఎంతో ఆనందంగా జీవించే వీరి కుటుంబంలో రోడ్డు ప్రమాదంతో శోకసంద్రంలో మునిగింది. చెన్నైకు చెందిన కిరణ్‌ను చీరాల రైల్వే స్టేషన్‌లో దింపేందుకు చీరాలకు చెందిన విజయ్‌తో (ముగ్గురు స్నేహితులు) ఒకే బండిపై చీరాలకు వెళుతున్నారు. ఈనేపథ్యంలో ఈపూరుపాలెం బాయ్స్ హైస్కూల్ సమీపంలో ఆగి ఉన్న గడ్డి ట్రాక్టర్‌ను వేగంగా ఢీకొన్నారు. దీంతో దానియేల్ ప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందగా, మిగిలిన ఇద్దరికి తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉంది. దీంతో వారిని గుంటూరుకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

పాపాయిపాలెం రోడ్డులో..

వేటపాలెం(చీరాలటౌన్), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, డెలివరీ బాయ్‌కి గాయాలయ్యాయి. అందిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పాపరాజుతోటకు చెందిన లంకోతుల నరసింహారావు (60) వాడరేవులోని సముద్రతీరంలో కోస్టల్ ప్యారడైజ్ నడుపుతున్నారు. శనివారం రాత్రి డ్యూటీ నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి వెళ్లారు. అయితే పాపాయిపాలెం రోడ్డులోని ఫార్మసీ కళాశాల సమీపంలో బలమైన రక్త గాయాలతో మృతి చెంది పడి ఉన్నారు. అది గ్రహించని ఓ డెలివరీ బాయ్ ద్విచక్ర వాహనంపై వెళుతూ అక్కడ పడిఉన్న ద్విచక్ర వాహనానికి తగిలి స్వల్ప గాయాలబారిన పడ్డాడు. సమాచారం అందుకున్న ఈపూరుపాలెం పోలీసులు మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు పోస్ట్‌మార్టంకు తరలించారు.

విజయవంతంగా ముగిసిన వర్క్‌షాపు

చీరాలటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గత రెండు రోజులుగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు నిర్వహిస్తున్న వర్క్‌షాపు శనివారంతో ముగిసింది. ఈసందర్భంగా కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

అక్రమ లేఅవుట్‌లపై చర్యలు

ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు



లేఅవుట్‌లను పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ పార్వతి

వేటపాలెం(చీరాలటౌన్), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలు పాటించకుండా అనధికార లేఅవుట్‌లు నిర్మిస్తే చర్యలు తప్పవని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు అన్నారు. వేటపాలెం తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అక్కాయిపాలెంలో కన్వర్షన్ కోసం అర్జీలు చేసుకున్న లేఅవుట్‌లను పరిశీలించి విచారణ చేశారు. కొనుగోలు దారులకు, ప్రభుత్వానికి నష్టం వాటిల్లకుండా నియమాలు పాలించాలన్నారు. మండల పరిధిలోని నాయునిపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 75-3లోని రెండు ఎకరాలు సొన పోరంబోకు భూమి ఆక్రమణ పాలవుతున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందిని పురమాయించారు. భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అధికారులు వెంట డీటీ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వైభవంగా బాలాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ



ప్రత్యేక అలంకరణలో సీతారామస్వామి విగ్రహాలు

చినగంజాం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : భూ సమేత భావనారాయణస్వామి దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బాలాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. భావనారాయణస్వామి దేవస్థానం ప్రాంగణంలో శనివారం ఉదయం పురోహితులు అగ్నిహోత్రం వెంకటశేషాచార్యులు, ఆలయ అర్చకులు మోహనలక్ష్మీనరసింహాచార్యులు వలివేటి వెంకటరామానుజం, మోటుమర్రి రామసుబ్బారావు దంపతులచే అగ్నిప్రతిష్ఠాపన, మహాశాంతి హోమాలు, మూర్తి హోమం, ఉక్తహోమాలను నిర్వహించారు. తదనంతరం బాలాలయంలో సీతారామ లక్ష్మణ, హనుమ, రామానుజాచార్యుల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం స్వామివార్ల విగ్రహాలను విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పూజల తదనంతరం భక్తులు స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రాంగణం జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది. భక్తులకు తీర్థప్రసాదాలను వినిమోగం చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శిథిలావస్థలో ఉన్న సీతారామాస్వామి దేవస్థానాన్ని తొలగించే కార్యక్రమాలు శనివారం నుంచి ప్రారంభించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎరిక్షన్‌బాబు

14న వై.పాలెంలో మెగా జాబ్‌మేళా

- టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు
- సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగులకు పిలుపు
- పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం రూరల్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఈ నెల 14న ఎర్రగొండపాలెంలోని డా.బి.ఆర్ అంబేడ్కర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అందుకు సంబందించిన పోస్టర్ (గోడపత్రిక)ను శనివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడ్ ఆప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాకు 20 బహుళజాతి కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పదవ తరగతి నుండి పీజీ వరకు చదివి 18సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్య ఉన్న నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నెలకు రూ.12వేల నుండి రూ.20వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం వై.మహేష్ 6302220609, ఎన్ విజయ కుమారి 9553945387లను సంప్రదించాలన్నారు.

వంగ ధరలు పతనం

» గత నెలలో 10 కేజీల వంకాయలు రూ.400, నేడు రూ.50
» లబోదిబోమంటున్న రైతులు
» ముదిరిన కాయలను కోసి పారబోస్తున్న సాగుదారులు



వైదనలో సాగులో ఉన్న వంగ తోట



ధర లేక ముదిరిన వంకాయలను కోసి రోడ్డు పక్కన పడేసిన రైతులు

బల్లికురవ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : వంగ ధరలు ఒక్క సారిగా పతనమయ్యాయి. గత నెలలో పది కేజీలు రూ.400 పలికిన వంకాయలు ఇప్పుడు పది కేజీలు రూ.50 పలుకుతున్నాయి. దీంతో రైతులు అమ్మకాలకు తీసుకువెళితే కోత కూలి కూడా రావడం లేదని రైతులు లబోదిబో మంటున్నారు. కొందరు రైతులు ముందు ముందు ధర వస్తుందన్న ఆశతో ముదిరి పోయిన వంకాయలను కోసి రోడ్ల వెంబడి పారబోస్తున్నారు. నెలరోజుల వ్యత్యాసంలోనే ధరలు ఇలా తగ్గడంతో వంగ సాగు చేసిన రైతులు దిగాలుగా ఉన్నారు.

బల్లికురవ మండలంలోని వైదన, కొప్పెరపాడు, ఎస్ఎల్‌గుడిపాడు, కొణిదెన, అంబడిపూడి, కొత్తపాలెం, గుంటుపల్లి, గంగపాలెం, కొప్పెరపాలెం తదితర గ్రామాలలో రైతులు బోరు బావుల నీటి ద్వారా వంకాయలను సాగు చేశారు. మెదట్లో వంకాయల ధరలు అకాశాన ఉండడంతో గత ఏడాది మాదిరి ఈ ఏడాది కూడా ధర ఉంటుందని రైతులు ఎంతో ఆశ పడ్డారు. గత నెల మెదట్లో పది కేజీల వంకాయులు నాలుగు వందల నుంచి అయిదు వందల వరకు అమ్మకాలు జరిగాయి. ఈ నెల మెదటి నుంచే పది కేజీల వంకాయల ధర రూ.50 పలుకుతోంది. బహిరంగ మార్కెట్‌లో గత నెలలో కేజీ రూ.60 పలకగా ఇప్పుడు రూ.15కి అమ్మకాలు జరుగుతున్నాయి. రైతులకు కోత కూలి బాడుగ కూడా చేతికి రావడం లేదని రైతులు తెలిపారు. వైదన గ్రామంలో వంగ సాగు చేసిన రైతులు కొందరు ధర లేక కొద్దిరోజులకు ధర వస్తుందని ఎదురుచూసి చివరకు వంకాయలు ముదిరిపోవడంతో వాటిని కోసి అద్దంకి నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి పక్కన పారబోస్తున్నారు. కొందరు రైతులు హైదరాబాద్ మార్కెట్‌కు వంకాయలను తీసుకు వెళుతున్నారు. అక్కడ పది కేజీలు రూ.150 వరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు అంటున్నారు. అక్కడకు వెళ్లిన రైతులకు బాడుగ పోను చేతికి ఒక్క రుపాయి కూడా మిగలడం లేదని కొందరు అంటున్నారు. ఎప్పుడు కూరగాయల ధరలు భగ్గు మంటాయో ఎప్పుడు దిగజారుతాయో అర్థం కాని పరిస్థితిలో తాము ఉన్నామని రైతులు అంటున్నారు. నిలకడ లేని ధరలతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు తెలిపారు. గత పది రోజుల నుంచి అనిన రకాల కూరగాయల ధరలు తగ్గుముఖంలో ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

12న మండల సర్వసభ్య సమావేశం

యద్దనపూడి,(మార్టూరు)ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : యద్దనపూడి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం 12వతేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ శనివారం ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

నేడు మంత్రి రవికుమార్ పర్యటన వివరాలు

అద్దంకి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. ఉదయం 9-30 గంటలకు చీరాల, 11 గంటలకు యద్దనపూడి, మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులోని జిల్లా పరిషత్ సమావేశం హాల్‌లో జరిగే కార్యక్రమాలకు హాజరుకానున్నారు.

11న హుండీల లెక్కింపు

అద్దంకి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ లోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో హుండీల కానుకల లెక్కింపు ఈ నెల 11వ తేదీన జరుగుతుందని ఈవో కోటిరెడ్డి తెలిపారు. హుండీల కానుల లెక్కింపులో పాల్గొనేందుకు ఆసక్తిగల భక్తులు రావచ్చని తెలిపారు.

రూ.10 నాణెంపై విస్తృత ప్రచారం

- తీసుకోవడానికి నిరాకరిస్తే చర్యలు
- ఎస్‌బీఐ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన



గిద్దలూరు పట్టణంలోని హోటల్ వద్ద , స్టేట్‌బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్‌పోస్టర్

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): 'మీకు మార్కెట్‌లో ఎవరైనా 10 రూపాయల నాణెం ఇస్తుంటే తీసుకోవడానికి సందేహిస్తున్నారా ? మీరు ఎవరికైనా 10 రూపాయల నాణెం ఇవ్వబోతే వారు తీసుకోవడానికి నిరాకరిస్తున్నారా ? ఎవరికీ ఎటువంటి సందేహాలు అవసరం లేదు. 10 రూపాయల నాణెంను నిస్సందేహంగా తీసుకోవచ్చు అవిచలామనిలోనే ఉన్నాయి.' అంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అవగాహన కల్పిస్తోంది. కొంతకాలంగా 10 రూపాయల నాణెంపై విస్తృత చర్చ నడుస్తున్నది. బస్సులో కండక్టర్ల నుంచి వ్యాపారుల వరకు వీటిని తీసుకోవడానికి నిరాకరించేవారు. అవి చెల్లుబాటు కావనే ప్రచారం కావడమే ప్రధాన కారణం. చాలా మంది వద్ద ఉన్న నాణెలు ఏమి చేయాలో తోచక అలాగే ఉంచేశారు. ఈ నేపథ్యంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రంగంలోకి దిగింది. ఈ నాణేలు పూర్తిగా చెల్లుబాటు అవుతాయని, వాటి వినియోగంపై ఎలాంటి సందేహాలు వద్దని స్పష్టం చేసింది. ఆమేరకు సోషల్ మీడియా ద్వారా మెసేజ్‌లు ఇస్తోంది. రూ.10 నాణేలను ఎవరైనా తిరష్కరిస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నది. నాణెలపై గీతలు ఉన్నా చెల్లుబాటు అవుతాయని ఆర్‌బీఐ తెలిపింది. 10 నాణెలను తీసుకోవాలని వివిధ కార్పోరేషన్లు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాయి. నాణేలు చెల్లుబాటు అవుతాయని, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ బ్యాంక్‌ల శాఖలు తమ కార్యాలయాల వద్ద వివిధ ప్రాంతాలలో ప్రత్యేకంగా గోడప్రతికలను ఏర్పాటు చేస్తున్నాయి.

ఎందుకు ఇలా

కేంద్ర ప్రభుత్వం 2016 నవంబరులో 1000, 500 రూపాయల నోట్లను రద్దు చేసింది. వాటి స్థానంలోనే కొత్తగా 2000, 500 నోట్లు విడుదల చేసింది. దీంతో ఎక్కువ మొత్తంలో చిల్లర సమస్య ఏర్పడింది. ఈసమస్యను పరిష్కరించేందుకు 10 రూపాయల నాణెం చలామణిలోకి తెచ్చింది. మరో వైపు కొన్ని బ్యాంక్‌లలో అప్పట్లో వీటిని తిరస్కరించారు. దుకాణాలలోనూ చిల్లర బరువు ఎక్కువ అవుతుందనో, లేక రద్దు చేస్తారనే భయమో కానీ యజమానులు తీసుకోవడం మానుకున్నారు. ఫలితంగా రూ.10 నాణెం చెల్లదనే వదంతులు మొదలయ్యాయి. ఫలితంగా ఎవరూ వీటిని తీసుకోవడానికి ముందుకు రావడం మానివేశారు. ఈ క్రమంలోనే ప్రజలకు ఎస్‌బీఐ అవగాహన కల్పిస్తూ పోస్టర్లు అతికిస్తోంది.

సముద్ర తాబేళ్ల సంరక్షణకు సమన్వయంతో పనిచేయాలి

పీసీసీఎఫ్ ఏకే నాయక్

నెల్లూరు(వ్యవసాయం), ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): సముద్ర తాబేళ్ల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(పీసీసీఎఫ్) ఏకే నాయక్ పేర్కొన్నారు. అటవీశాఖ, ట్రీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు రూరల్ మండలం గొలగమూడి రోడ్డులోని వీపీఆర్ కన్వెన్షన్‌లో సముద్ర తాబేళ్ల సంరక్షణపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సముద్ర జలాలను శుభ్రపరచడంలో తాబేళ్ల పాత్ర ఎంతో కీలమని చెప్పారు. వందల సంవత్సరాలు జీవించే తాబేళ్లు మానవుడి తప్పిదాల కారణంగా మృత్యువాత పడుతున్నాయన్నారు. ముఖ్యంగా మరబోట్ల కారణంగా చనిపోతున్నాయని తెలిపారు. అదేవిధంగా చేపలు కోసం వినియోగించే కొన్ని వలల కారణంగా కూడా అధికంగా మృత్యువాత పడుతున్నాయన్నారు. సముద్రంలో 8 నాటికల్ మైళ్ల అవతల మరబోట్లతో చేపలవేట సాగించాలని చట్టాలు చెబుతున్నా, వాటిని కొంతమంది మత్స్యకారులు పాటించడం లేదని చెప్పారు. వీటిపై ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలియజేశారు. తాబేళ్ల గుడ్లను కూడా అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న హేచరీలలో 48రోజుల పాటు సంరక్షించి ఆతరువాత పిల్లలను సముద్ర జలాల్లో వదులుతున్నామని వివరించారు. మత్స్యశాఖ, కోస్ట్‌గార్డు, మెరైన్ పోలీసులతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా తాబేళ్ల సంరక్షణకు కృషి చేయాలని ఆయన తెలియజేశారు. తాబేళ్ల సంరక్షణకు అవసరమైన అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈసమావేశంలో గుంటూరు, తిరుపతి అటవీశాఖ కన్జర్వేటర్లు రాజు, సెల్వంలతోపాటు నెల్లూరు, సూళ్లూరుపేట, ప్రకాశం, బాపట్ల డీఎఫ్‌వోలు, నెల్లూరు రేంజ్ ఆఫీసర్ మత్స్యశాఖ, మెరైన్ పోలీసులు పాల్గొన్నారు.



మసోత్సవాల కరపత్రికను ఆవిష్కరిస్తున్న దేవరాజ్

ఘంటసాలను గౌరవించండి

చీరాలటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఘంటసాల ఘనతను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కామాక్షికేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరక్టర్ తాడివలస దేవరాజ్ అన్నారు. ఘంటసాల 51వ వర్ధంతి మాసోత్సవాల కరపత్రికలు ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక వ్యవస్థాపకుడు కోట వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఘంటసాల విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ చీరాల్లోని ఘంటసాల విగ్రహం సెంటర్‌ను రాష్ట్రస్థాయి సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ అందె నరసింహారావు, జయరామిరెడ్డి, రాజశేఖర్, సుధీర్, చిన్నబాబు, రాజు, రత్నరాజు, ప్రకాష్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు అవమానం

» మాజీ మంత్రి పాలేటి

చీరాలటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : చీరాల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు తీరని అవమానం జరుగుతుందని, దీనిని చూస్తూ ఊరుకునేది లేదని మాజీ మంత్రి డా.పాలేటి రామారావు అన్నారు. శనివారం ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు, ఈసందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు దైవంగా భావించే ఎన్టీఆర్ విగ్రహాన్ని చీరాల గడియార స్తంభం కూడలిలో ఏర్పాటు చేయాలని గతంలో మునిసిపల్ అధికారులను కోరినట్లు చెప్పారు. ఈక్రమంలో కొందరు ఉద్దేశపూర్వకంగా విగ్రహాన్ని వాడరేవు బస్‌లు ఆగే సమీపంలోని సులభ్ కాంప్లెక్సు వద్ద నిర్మించి ఎన్టీఆర్‌ను అవమాన పరిచేలా చూస్తున్నారు. దీనిపై నెలకొన్న వివాదంపై విచారణకు విచ్చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ సైతం కుట్రదారులకు మద్దతు తెలుపుతూ వైసీపీ కార్యకర్తలా వ్యవహరించారని ఆరోపించారు. విగ్రహాలకు అనుమతిచ్చే అధికారం తమకు లేదని ప్రత్యక్షంగా తెలిపిన జేసీ విచారణకు రావడం వెనుక రాజకీయం దాగుందని ఆరోపించారు. జేసీపై సీఎంకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌తో జత కట్టినట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, కానీ ఇకపై రెగ్యులర్‌గా ఎంపీతో టచ్‌లోకి వెళతానని మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు.


విద్యార్థుల నృత్య ప్రదర్శన


బాస్కెట్ బాల్ ఆడుతున్న విద్యార్థులు

ఉత్సాహంగా క్విస్ ఫెస్ట్

- రెండోరోజూ పాల్గొన్న పదివేలకు పైగా విద్యార్థులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి) : క్విస్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్విస్ ఫెస్ట్ -2025 ఉత్సాహంగా కొనసాగుతున్నది. రెండోరోజైన శనివారం రికార్డు స్థాయిలో సుమారు పదివేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. టెక్నికల్, కల్చరల్స్, స్పోర్ట్స్‌లో వందలాది మంది విద్యార్థుల పాల్గొన్నారని క్విస్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్‌చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ శ్రీ గాయత్రిలు తెలిపారు. ఏటా ప్రతిష్టాత్మకంగా జరిగే క్విస్ ఫెస్ట్ ఈ సారి మరింత ఉత్సాహంగా జరుగుతుందని తెలిపారు. దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి విద్యార్థులు వచ్చి ప్రదర్శనలు ఇచ్చారన్నారు. అనేక మంది ఆన్‌లైన్ ద్వారా కూడా పేపర్ ప్రజెంటేషన్‌లు చేసినట్లు యాజమాన్యం వెల్లడించింది. ఇక టెక్నికల్ ఎక్స్‌పోలో భాగంగా నిర్వహించిన పేపర్ ప్రజెంటేషన్, రిఫైన్, రీయూజ్, రీసైకిల్ థీమ్, ఎక్స్‌పో, టెక్ క్విజ్, టెక్ ఫన్, పోస్టర్ ప్రజెంటేషన్, గ్రూపు డిస్కషన్ తదితర అంశాలలో 40 కాలేజీల నుంచి 700 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. వారు ప్రదర్శించిన అన్ని అంశాలను పరిశీలించి బహుమతులు సాధించిన వారికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. స్పోర్ట్స్‌లో పలు కాలేజీల నుంచి సుమారు 1200 మంది అథ్లెట్లు పాల్గొనగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్ బాల్‌లో పోటీలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆదివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ఎన్ఐటీ రాయ్‌పూర్ డైరెక్టర్ ఎస్వీ రమణారావు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. క్విస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ హనుమంతరావు, ఫార్మశీ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్‌బాబు, క్విస్ కళాశాలలోని వివిధ విభాగాల డైరెక్టర్లు, డీన్‌లు, హెచ్‌వోడీలు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

పదోతరగతి పరీక్షలు మార్చి 17 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలు అంటే సహజంగానే ఒకింత విద్యార్థుల్లో ఆందోళన ఉంటుంది. ఈనేపథ్యంలో ఉపాధ్యాయులు వారిలో ఉన్న ఒత్తిడిని తొలగించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారు. ఎస్‌సీఈఆర్‌టీ బ్లూప్రింట్ ఆధారంగానే పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో వాటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి. (అన్ని పాఠాలు కవరయ్యేలా ప్రశ్నలు ఉండడంతో పాటు, ఆ ప్రశ్నల ద్వారా విద్యార్థి ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చేయడమే బ్లూప్రింట్ నియమం). ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎన్‌ఎస్, ఫిజిక్స్ సబ్జెక్టులకు వేర్వేరు ప్రశ్నపత్రాలు, జవాబులకు సంబంధించిన బుక్‌లెట్‌లను ఇస్తున్నారు.


పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

'పది'కి ప్రిపరేషన్ ఇలా..

- ముందుగా పరీక్షలపై అవగాహన
- విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించడంపై ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ
- ఈసారి రోజు మార్చి రోజు నిర్వహణ
- ఆందోళన తగ్గించి మంచి మార్కులు సాధించేలా కృషి

చీరాలటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : పరీక్షలను ప్రశాంతంగా రాసేందుకు పలు పదునైనా సూత్రాలపై అవగాహన అవసరమని ఉపాధ్యాయులు చెప్తున్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఈసారి రోజుమార్చి రోజు పరీక్షలు జరుగుతుండడంతో విద్యార్థులపై ఒత్తిడి తగ్గి మంచి మార్కులు సాధించేందుకు అవకాశం ఉంటుందని అందరూ భావిస్తున్నారు. పరీక్షలు మార్చి 17 నుంచి 31వ తేదీతో ముగియనున్నాయి. ఒకవేళ 31వ తేదీన చంద్రదర్శనం కనుక ఉంటే ఆ రోజు రంజాన్ సెలవుగా భావించి మరుసటి రోజు పరీక్ష ఉంటుంది. 31 చంద్రదర్శనం లేకపోతే అదేరోజు పరీక్ష నిర్వహించే విధంగా ఇప్పటికే అధికారులు కండిషన్ ఉత్తర్వులు వెలువరించారు.

పరీక్షకు హాజరు ఇలా..

ముందుగా విద్యార్థులకు హాల్ టికెట్‌లు పంపిణీ చేయగానే ఆయా కేంద్రానికి సంబంధించిన రాకపోకలపై అవగాహన కలిగి ఉండాలి. దాదాపుగా కనీసం గంట ముందే కేంద్రానికి చేరుకుని పరీక్షకు సంబంధించిన పరికరాలను సమకూర్చుకోవాలి. స్వల్ప దూరంలోని ప్రశాంత వాతావరణంలో కూర్చుని కొద్దిపాటి రివిజన్ చేసుకోవాలి.

పక్కకు చూడడం వలన సమయం వృథా

పరీక్షకు కూర్చున్న తర్వాత పక్క చూపులు చూడడం చాలా వరకు మానుకోవాలి. ప్రశ్నపత్రం అందుకున్నాక సుమారు 5 నిమిషాలు చదువుకోవాలి. అందులో తెలిసిన ప్రశ్నలపై మార్కింగ్ చేసుకుని కొట్టివేతలు లేకుండా జవాబులు రాయాలి. చివరి అరగంటలో అరకొర తెలిసిన వాటిని అవకాశం ఉన్న మేరకు రాసే ప్రయత్నం చేయాలి.

ఓఎంఆర్ పత్రం, 24 పేజీల బుక్‌లెట్

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఓఎంఆర్ పత్రంపై కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలి. ముందుగా ఓఎంఆర్ పత్రాన్ని నిశితంగా పరిశీలించి అందులోని అభ్యర్థి పేరు, రోల్ నెంబర్, కేంద్రం కోడ్, పరీక్ష కేంద్రం వివరాలను స్పష్టంగా గమనించాలి. పొరపాట్లు ఉంటే వెంటనే ఎటువంటి పెన్ను గీతలు లేకుండా ఇన్విజిలేటర్‌కు అప్పగించాలి. అలాగే పరీక్ష మొదలయ్యాక ముందుగా 24 పేజీల బుక్‌లెట్ ఇస్తారు. పూర్తయ్యాక అదనంగా కావాలంటే మరో 12 పేజీల బుక్‌లెట్ ఇస్తారు. అది పూర్తయ్యాక చించివేత లేకుండా అప్పగించాలి.

ఆహార నియమాలు పాటించాలి

పరీక్షల సమయాల్లో కచ్చితంగా ఆహార నియమాలు పాటించడం చాలా అవసరం. తద్వారా పూర్తి ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటారు. సులభంగా జీర్ణమయ్యే ఆహారం, గ్లూకోజ్, మంచినీరు, వివిధ రకాల ద్రవ పదార్థాలు ఉపయోగకరం. మినరల్స్ ఉన్న పదార్థాలు ఆరోగ్యకరం. రాత్రి సమయంలో కచ్చితంగా పాలు తాగాలి.


కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

కమనీయం కల్యాణం

- వైభవంగా లక్ష్మీనరసింహుడి ఆలయ జీర్ణోద్ధరణ
- రూ.40 లక్షలతో ధ్వజస్తంభం ఏర్పాటు
- కొండపై మెట్ల మార్గం ఏర్పాటు
- అధిక సంఖ్యలో హాజరైన భక్తులు


తేళ్లకొండపై గర్భగుడిలో శ్రీకృష్ణదేవరాయులు కాలంలో ఏర్పాటు చేసిన నరసింహస్వామి మూల విరాట్


లక్ష్మీనరసింహుడి ఆలయానికి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన మెట్ల మార్గం

కొమరోలు, ఫిబ్రవరి8(ఆంధ్రజ్యోతి) : కొమరోలు మండలంలోని తాటిచర్ల మోటులోని తేళ్లకొండపై వెలసిన ప్రాచీన ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి దేవాలయ జీర్ణోద్ధరణ, సంప్రోక్షణ మహోత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు శనివారంతో విజయవతంగా ముగిశాయి. విజయనగరం సామ్రాజ్యధినేత శ్రీకృష్ణదేవరాయులు పోషించిన శాకల్య వంశీయులు, ధూపనైవేద్యములు నిర్వహిస్తున్న ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అప్పట్లో మంచి ప్రాచూర్యం పొందింది. ఎంతో మహిమగల దేవాలయంగా భక్తులు విశ్వసించే వారు. పూర్వం శాకల్య వంశీయుల వారసులు తాటిచర్ల వెంకటశేషయ్య కుమారులు విశ్వపతి కవీంద్రులు పొలం దున్నుతుండగా భూమిలోనుంచి ఉగ్ర లక్ష్మీనరశింహస్వామి విగ్రహం లభించింది. ఆ విగ్రహాన్ని తాటిచర్ల మోటులోని తేళ్లకొండపై ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు. కాలక్రమేనా, దేవాలయం పూర్తిగా జీర్ణావస్థకు చేరుకొంది. ప్రస్తుతం భక్తుల సహకారంతో ఆలయంలో సుమారు కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

ఎంతో శక్తివంతమైన శ్రీ ఉగ్రనరసింహస్వామి దేవాలయంలో యంత్రప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట, కలశ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం, కడప జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు.. వేదపండితులు తాటిచర్ల కుమారస్వామి, వారణాసి వెంకటరమణయ్యల ఆధ్వర్యంలో అన్నదానం శివబాలకుమారశర్మలు ప్రత్యేక హోమాలు, కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు. దంపతులతో కంకణాలు కట్టించి భక్తిశ్రద్ధలతో మూడు రోజులపాటు ఆ దంపతులతో హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో చెంచులక్ష్మి సమేత ఉగ్ర లక్ష్మీనరశింహస్వామి కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠకు భారీగా భక్తులు

తేళ్ల కొండపై వెలసిన ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి ధ్వజస్తంభం నిలిపేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. రెండు భారీ ఎక్స్‌కవేటర్ల సహాయంతో సుమారు మూడు గంటలపాటు శ్రమించి ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కొమరోలు పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠకు టీడీపీ మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మాజీ ముత్తముల సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు బిజ్జం వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

దాతల సహకారంతో దేవాలయ అభివృద్ధి పనులు

ఇందులో దద్దవాడ గ్రామ పంచాయతీ గోవిందపల్లి గ్రామానికి చెందిన లోకిరెడ్డి పాండురంగారెడ్డి, శశికళ దంపతులతో సూమారు రూ.30లక్షలతో కడప- కంభం రాష్ట్రీయ రహదారి నుంచి కొండపైకి నాపరాయితో మెట్లను ఏర్పాటు చేశారు. దేవస్థానం ముందు భారీ రాతి ధ్వజస్తంభం ఏర్పాటు, దేవాలయంలో విగ్రహాలను ఏర్పాటుచేశారు. ఇక పాండురంగారెడ్డి దంపతులతో పాటు తాటాచర్ల గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య రూ.2లక్షలు, నంద్యాలకు చెందిన సుబ్రమణ్యం రూ. 2లక్షలు, కడప జిల్లా కలసపాడు గ్రామానికి చెందిన ఉప్పల సత్యనారాయణ రూ.లక్షా పది వేలు, ఎద్దుల శశిధర్, ఇల్లురి నరసింహులు, పులి నారాయణరెడ్డి, గోగులపల్లి బ్రహ్మానందరెడ్డి, తాటి గోపాల్, మండ్ల రమణలులు రూ.50వేలు చొప్పున ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించారు. మూడు రోజుల పాటు మధ్యాహ్నం వేళలో మనోజ్ ట్రస్టు అధ్యక్షులు కామూరి రమణారెడ్డి, ఎంపీపీ అమూల్యలు ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరెడ్డిలు ఏర్పాటుచేశారు. పలువురు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్టు

ఒంగోలు క్రైం, ఫిబ్రవరి8(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నరహరి తెలిపారు. శనివారం ఒంగోలు నగరం కొప్పోలురోడ్డులోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద అనుమానాస్పదంగా ఉన్న నలుగురిని అదుపులోకి తీ సుకొని తనిఖీలు చేసినట్లు చెప్పారు. స్థానిక బాలినేని భరత్ కాలనీకి చెందిన ఎస్‌కే.అజరుద్దీన్, పొదిలి మండలం మాదాలవారిపాలెంనకు చెందిన జానా చంద్రశేఖర్, స్థానిక కబడీపాలెంనకు చెందిన పేర్లి వి జయవర్ధన్‌రాజు, అన్నవరపు విఘ్నేశ్‌లను అదుపులోకి తీసుకొని ఒంగోలు ఎక్సైజ్ సీఐకి అప్పగించగా వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద రెండు మోటార్‌సైకిళ్ళు, 4సెల్‌ఫోన్లు, 44 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

వైసీపీ హయాంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

- ఎమ్మెల్సీ అశోక్‌బాబు

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసిందని శాసనమండలి సభ్యుడు పి.అశోక్‌బాబు ఆరోపించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్‌టీఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు నడిపినేని వెంకటరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అశోక్‌బాబు మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు అసోసియేషన్ కృషిచేయాలన్నారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకువచ్చిన అసంబద్ధ నిర్ణయాల వల్ల ఆ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో తీసుకువస్తున్న మార్పులు విద్యార్థుల సామర్థ్యాలను పెంచే విధంగా ఉన్నాయన్నారు.ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్‌టీఏ తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా ఉన్న సంస్థ అని అన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు వారధిగా ఉండాలన్నారు.

అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో శాశ్వత బదిలీల చట్టం జీవోల కంటే బలమైందన్నారు. అందువల్ల ఆ చట్టం చేసినప్పుడే ఉపాధ్యాయ సంఘాలకు, అన్ని రకాల ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. 2003లో నియమితులైన ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలుచేయాలని, 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రెడ్డి రమేష్, వి. శారద, బెజవాడ నాగేశ్వరరావు, శ్రీనివాసరాజు, శ్రీదేవి, భానుమూర్తి, జే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పి. రఘువర్మ, పి, రాజశేఖర్‌లకు మద్దతు ఇవ్వాలని కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.



ఎన్‌టీఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అశోక్‌బాబు

కొత్త మార్కెట్ రోడ్డుకు మోక్షం!

● ఆక్రమణలను తొలగించి పనులను ప్రారంభించిన యంత్రాంగం



రోడ్డు నిర్మాణానికి ఆక్రమణలను తొలగిస్తున్న కార్పొరేషన్ ఉద్యోగులు

ఒంగోలు కార్పొరేషన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కొత్త కూరగాయల మార్కెట్ సమీపంలో గత కొన్నేళ్ళుగా పరిష్కారానికి నోచుకోని రోడ్డు నిర్మాణం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చొరవతో పనులు మొదలయ్యాయి. ఈ మేరకు శనివారం కమిషనరు వెంకటేశ్వరరావు ఆదేశాలతో పనులు ప్రారంభించారు. అయితే ఈ ప్రాంతంలో ఆక్రమణలు జరిగి కనీసం కాలి నడక కూడా ఇబ్బందిగా మారింది. పలువురు ఆ వైపు రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో స్పందించిన దామచర్ల మునిసిపల్ మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆ రోడ్డును బాగు చేసి, ప్రజలకు రాకపోకలకు వీలుగా నిర్మించాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు పనులు చేపట్టారు.

ఏపీఏఈఈ సంఘం నూతన కార్యవర్గం



పూర్ణచందును అభినందిస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సంఘం(ఏపీఏఈఈఏ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక కన్‌స్ట్రక్షన్ సర్కిల్ ఆఫీసులో ఆదివారం జరిగిన నూతన కమిటీ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా బి.పూర్ణచందు, కన్వీనర్‌గా చందులూరి తేజకుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులుగా బి.రమేష్, అసోసియేట్ అధ్యక్షులుగా చందలూరి తేజ్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా జె.శ్రీనివాసరావు, కోశాధికారిగా వి.నిఖేష్, ఉపాధ్యక్షులుగా వి.వెంకటేశ్వరరెడ్డి, సీహెచ్.నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా ఎ.దేవేంద్ర, ఆర్‌పీ.మంత్రునాయక్, సంతోష్‌రెడ్డి, రఘునాయక్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు పూర్ణచందును సత్కరించారు. కాగా నూతన కమిటీని సంఘం ప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలతో మింగించాలి : డీఎంహెచ్‌వో

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 10వతేదీన జిల్లాలో 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను మింగించేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వైద్యశాఖ కార్యాలయంలో శనివారం వైద్యాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది నుంచి రెండేళ్లలోపు పిల్లలకు అర మాత్ర నీళ్లలో కరిగించి మింగించాలన్నారు. ఒక రోజు ముందుగానే ఎంపీడీవోల ఆధ్వర్యంలో స్కూలు టీచర్లకు ఈ మాత్రలను పంపిణీ చేసేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. నులిపురుగులు పిల్లల్లో శారీక, మానసిక ఎదుగుదలకు హాని కలిగిస్తాయన్నారు. అందువల్ల వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా నులిపురుగులను నివారించవచ్చని తెలిపారు. సకాలంలో నులిపురుగుల నివారణకు డీవార్మింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భగిరధి పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత



శిక్షణ ఇస్తున్న సీఐ, ఎస్సైలు, యోగా చేస్తున్న పోలీసు సిబ్బంది

కొండపి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : యోగ, వ్యాయామం చేయడం ద్వారా పోలీసులు వృత్తిపరమైన ఒత్తిడిని అధిగమించి ప్రశాంతంగా ఉండవచ్చని సీఐ జి.సోమశేఖర్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో ఆయన కొండపి, మర్రిపూడి, పొన్నలూరు మండలాల పోలీసు సిబ్బందితో యోగ, వ్యాయామం చేయించారు. కార్యక్రమంలో ఎస్సైలు ప్రేమ్‌కుమార్, అనూక్ పాల్గొన్నారు.

నాటుమందు, మద్యం కలిపి తాగడంతో యువకుడి మృతి

కంభం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కంభం పట్టణంలోని ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పనిచేస్తున్న యువకుడు మద్యం, నాటు మందు కలిపి తాగడంతో మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకొంది. ఎస్సై నరసింహారావు కథనం ప్రకారం, రాచర్ల మండలం అనుమలవీడు గ్రామానికి చెందిన సునీల్ (27) కంభంలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన సునీల్ మద్యం మానుకోవాలని నిర్ణయించుకుని ఓ నాటువైద్యుడిని కలిశాడు. ఈ నాటుమందు వాడితే మద్యం జోలికి వెళ్లకూడదని ఆయన చెప్పారు. అయితే సునీల్ నాటుమందును మద్యంలో కలుపుకుని తాగి కిందపడిపోయాడు. దీంతో అతడిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే సునీల్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

విజయనగర్‌కాలనీలో..
స్థలాల సమస్య పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే దామచర్ల
● ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ



వివాదాస్పద స్థల మ్యాపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు కార్పొరేషన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని విజయనగర్‌కాలనీలో దీర్ఘ కాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించి, అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు శనివారం ఒంగోలు నగరం 31వ డివిజన్‌లోని సమస్యలపై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సమీపంలోని కొండను ఆనుకున్న ఉన్న భూసమస్యపై ఎమ్మెల్యేకు వివరించారు. సుమారు 3 ఎకరాలు పైన కలిగిన స్థలంలో ఎన్జీవోలకు పట్టాలు ఇవ్వగా, ఆ సమీపంలోనే స్థానికంగా ఉండే వారికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. అయితే ఎన్జీవోలు తమ స్థలాలను ఆక్రమించారని, దీనిపై తాము కోర్టుకు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. కిందస్థాయి కోర్టు, అలాగే జిల్లా కోర్టులో కేసు వాదోపవాదనలు జర్గా, తాము హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. దీంతో తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ భూ సమస్యకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆ స్థలాల్లో ఉన్న పిచ్చిమొక్కలు తొలగించాలని ఆదేశించారు. అవసరం అయితే స్థలాన్ని చదును చేసి, మట్టితోలించాలని తెలిపారు. ఆ తర్వాత సర్వే చేసి, స్థలాలు, పట్టాలు పరిశీలన చేయాలని చెప్పారు. ఆ తర్వాత అర్హులు, ఎవరు ఆక్రమించారో తేల్చాలని ఆదేశించారు. అదేవిధంగా స్థానికులతో మాట్లాడుతూ అందరికీ న్యాయం చేస్తానని, భూసమస్యను పరిష్కరించడానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే డివిజన్‌లోని డ్రైన్‌లు, ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ వాసు, ఎంఈ చెంచయ్య, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జెడ్.సుధాకర్, సర్వేయర్లు ఆవుల శ్రీనివాసరావు, నాళం వెంకటేశ్వర్లు డివిజన్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

● మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



స్కాలర్‌షిప్ టెస్ట్‌లో విజేతకు నగదు బహుమతిని అందజేస్తున్న చైర్మన్ సత్య

సింగరాయకొండ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సూచించారు. స్థానిక గీతం స్కూల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన యాక్షన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో అధిక భాగం టెక్నాలజీపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈనేపథ్యంలో విద్యార్థులు సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీఐ హజరత్తయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

స్థానిక స్మార్ట్‌జెన్ ఐఐటీ, నీట్ అకాడమీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించారు. విజేతలకు దామచర్ల సత్య శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా విద్యను అభ్యసించాలని సూచించారు. త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో కష్టపడి మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ హజరత్తయ్య, స్మార్ట్ జెన్ ఐఐటీ, నీట్ అకాడమీ చైర్మన్ పి.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు, మిర్చి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

● రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్రావు



మాట్లాడుతున్న వెంకట్రావు

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో విస్తారంగా సాగు చేసిన పొగాకు, మిర్చి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది ధరలు బాగుండటంతో చిన్న, సన్నకారు రైతులు విస్తారంగా బర్లీ పొగాకును సాగు చేశారన్నారు. ప్రస్తుతం బర్లీ పొగాకును సక్రమంగా కొనుగోలు చేయడం లేదని, దీంతో రైతులు అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని బోర్డు ద్వారా క్వింటా రూ.15వేలకు తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని చెప్పారు. ప్రస్తుతం మిర్చి పంట తెగుళ్లతో దిగుబడి తగ్గిందని, మరో వైపు ధరలు కూడా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఏడాది రూ.25వేలు పలకగా, నిల్వ ఉంచిన మిర్చిని ప్రస్తుతం రూ.10వేలకు అడుగుతున్నారని, అందువల్ల పాత ధరలకే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జె.జయంతిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెంట్యాల హనుమంతరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, తిరుపతిరెడ్డి, తిప్పారెడ్డి, కొల్లూరు వెంకటేశ్వర్లు, సుబ్బారావు, ఎం.బ్రహ్మయ్య, ఎన్.వెంకన్న, నరసింహం పాల్గొన్నారు.

బీజేపీ విజయంపై శ్రేణుల సంబరాలు



చర్చిసెంటర్‌లో విజయోత్సవాలను నిర్వహిస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు ఒంగోలులో విజయోత్సవాలు నిర్వహించారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జీ వైసీ.యోగయ్యాయాదవ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక చర్చిసెంటర్‌లో టపాసులు పేల్చి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ ఘన విజయం సాధించిందన్నారు. కేజ్రీవాల్ కోట్లాది రూపాయాల అవినీతికి పాల్పడటంతో అక్కడి ప్రజానీకం ఆయనకు గుణపాఠం చెప్పారన్నారు. కార్యక్రమంలో నాయకులు మాకినేని అమరసింహ, రాయపాటి అజయ్‌కుమార్, డి.శివాజీ, విజయరావు, మోజే, సీతారామయ్య, కాటా రాధాకృష్ణమూర్తి, బొద్దులూరి ఆంజనేయులు, నాగేంద్ర యాదవ్, దామోదర్, డాక్టర్ కొమ్మి నర్సింగరావు, గుర్రం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాయకుల హర్షం

ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శిరసనగండ్ల శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బీజేపీకి గొప్ప విజయాన్ని అందించారన్నారు. ఢిల్లీ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంపై భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖలీఫాతుల్లా బాషా ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

మొక్కలను సంరక్షించిన వారు అమృతమూర్తులతో సమానం

వృక్షమిత్ర రాష్ట్ర ఫౌండర్ నాగేంద్రరావు

25 ఏళ్ల క్రితం చీమకుర్తి బస్టాండ్‌లో నాటిన మొక్కలను పెంచిన వారికి సత్కారం



చెట్ల సంరక్షకులను సత్కరిస్తున్న ఆర్టీసీ ఉన్నతాధికారులు



పచ్చదనంతో నిండిపోయిన బస్టాండు

చీమకుర్తి, ఫిబ్రవరి8(ఆంధ్రజ్యోతి): మొక్కలు సంరక్షించి వాటిని వృక్షాలుగా మలిచినవారు అమృతమూర్తులతో సమానమని రిటైర్డ్ ఆర్టీసీ ఈడీ, వృక్షమిత్ర రాష్ట్ర ఫౌండర్ ఎంవీ.నాగేంద్రరావు పేర్కొన్నారు. నాగేంద్రరావు 25ఏళ్ల క్రితం ఆర్ఎంగా ఉన్న సమయంలో చీమకుర్తి బస్టాండ్ ప్రారంభ సమయంలో మొక్కలు నాటించారు. వాటి సంరక్షణ బాధ్యతను చింతగింజల బాబురావు, ఎనిమిరెడ్డి ఎరుకలరెడ్డి, మిలట్రీ బాబులకు అప్పజెప్పారు. వారు కంటికిరెప్పలా మొక్కలను సంరక్షించటంతో అవి నేడు పెరిగి వృక్షాలుగా మారి బస్టాండ్‌కు శోభను ఇవ్వటంతోపాటు ప్రయాణికులకు సేదను తీరుస్తున్నాయి. 25ఏళ్లపాటు వారు పడిన శ్రమ నేడు 36 వృక్షాలుగా మారి అనునిత్యం వందలాదిమంది ప్రయాణికులకు ఉపయోగకరంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న నాగేంద్రరావు శనివారం చీమకుర్తికి విచ్చేసి వారిని ఘనంగా సత్కరించారు. వారి కృషిని కొనియాడుతూ పలువురికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకుంటే ఆరోగ్యానికి ఢోకా ఉండదన్నారు. దుమ్ము, ధూళితో కాలుష్యమయమవుతున్న చీమకుర్తిలో మొక్కల పెంపకం విరివిగా చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మరికొన్ని మొక్కలను ఆవరణలో నాటారు. వాటి సంరక్షణ బాధ్యతను ప్రస్తుత ఉద్యోగులకు అప్పజెప్పారు. చీమకుర్తి బస్టాండ్ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సుధాకర్, డాక్టర్ బి.జవహర్, ఒంగోలు, కనిగిరి డిపో మేనేజర్లు శ్రీనివాసరావు, షయానాబేగం, అసిస్టెంట్ మేనేజర్లు ధనలక్ష్మి, చిన్నయసూరి, కె.సుబ్బారెడ్డి, కంట్రోలర్ పరాంకుశం శ్రీనివాసమూర్తి, ముఖర్జి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకై నలుగురికి గాయాలు

గిద్దలూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రాచర్ల మండలం పలుగుంటిపల్లి గ్రామంలో ఓ ఇంట్లో గ్యాస్ లీకై మంటల రేగి నలుగురు గాయపడ్డారు. శనివారం ఉదయం టీ పెట్టేందుకు రాము భార్య చెన్నమ్మ వంటింట్లోకి వెళ్లి గ్యాస్‌స్టౌవ్ వెలిగించింది. అయితే గ్యాస్ లీక్ ఉండటంతో ఒక్కసారిగా మంటలు ఆమెకు అంటుకుకోగా పెద్దగా కేకలు వేయడంతో రక్షించేందుకు వెళ్లిన భర్త రాముకు, కుమారుడు రంగనాయకులు, కూతురు రంగలక్ష్మికి సైతం మంటలు అంటుకున్నాయి. దీంతో ఇరుగుపొరుగు వారు వచ్చి మంటలను ఆర్పి చికిత్స కోసం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చెన్నమ్మ పరిస్థితి విషమయంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో ఇంట్లోని వస్తువులు కాలిపోగా గిద్దలూరు ఫైర్‌ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

పేస్‌లో ముగిసిన శిక్షణ

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 3వ తేదీ నుంచి శనివారం వరకు ఆన్‌లైన్‌లో జరిగిన ఏఐసీటీఈ అటల్ ఎఫ్‌డీపీ శిక్షణ కార్యక్రమం ముగిసింది. టక్నికల్ సప్లయ్ ఇంటర్నేషనల్(మస్కట్)కు చెందిన టి.రాజేష్, ప్రొడక్ట్ ఇంజనీర్ సుభాష్ బైరెడ్డి, డాక్టర్ శర్మ, డాక్టర్ దిగ్విజైస్, సీనియర్ ఇంజనీరింగ్ మేనేజర్ డి.ఆనంద్‌రాంపాల్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారని కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. డాక్టర్ గోపు గణేష్‌నాయుడు, డాక్టర్ ఎల్.రాంప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, మేనేజ్‌మెంట్ మద్దిశెట్టి కల్యాణ్, డీన్‌లు సుబ్బారావు, వీరాంజనేయులు, కె.రూపఅక్కేష్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ గోపు గణేష్‌నాయుడు పాల్గొన్నారు.

కార్మికులను ఈ-శ్రమ్ పథకంలో చేర్చాలి



మాట్లాడుతున్న వెంకటసుబ్బయ్య

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అసంఘటిత రంగ కార్మికులందరినీ ఈ-శ్రమ్ పథకంలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీఈ రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి కె.వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. స్థానిక మల్లయ్యలింగంభవన్‌లో శనివారం ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశానికి సయ్యద్‌యాసిన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. విశాఖ ఉక్కు కర్మాగారం మనుగడకు సొంత గనులు కేటాయించి సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికుల హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, ఆర్.వెంకటారవు, కె.సుభాన్‌నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వేడుకల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఉత్సాహంగా జరిగింది. క్విస్ కాలేజీ ప్రారంభమైనాటి నుంచి ఇప్పటి వరకు పాస్‌ఔట్ అయిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ స్నేహితులతో సరదాగా గడిపారు. విద్యా సంస్థల అధినేత డాక్టర్ సూర్యకళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులు మాదాల శ్రీనివాస్, ఆర్.కోటేశ్వరరావు, శిరీష తదితరులు కాలేజీ యాజమాన్యానికి గుర్తుగా జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వైవీ.హనుమంతరావు, హెచ్‌వోడీ హిమబిందు, డీన్ చల్లా రామ్, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడి మృతి

సింగరాయకొండ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన జాతీయ రహదారిలోని రన్‌వేపై శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. జరుగుమల్లి మండలం వావిలేటిపాడు ఎస్సీ కాలనీకి చెందిన మిడసల మాల్యాద్రి (45) స్వగ్రామం నుంచి ఉదయం తన సోదరుడితో కలిసి సింగరాయకొండ జాతీయ రహదారి పక్కనే ఉన్న పశువుల సంతకు వచ్చాడు. కాసేపటి తరువాత జాతీయ రహదారి వద్దకు వచ్చి హోటల్‌లో టిఫిన్ చేసి తిరిగి సంత వద్దకు బైక్‌పై బయల్దేరాడు. కందుకూరు ఫ్లైవోవర్ సమీపంలో వెనుకవైపు నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై నుంచి మాల్యాద్రి కింద పడిపోయాడు. తలకు తీవ్రగాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకొన్న ఎస్సై బి.మహేంద్ర, టంగుటూరు హైవే మొబైల్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు : సీఐ

టంగుటూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తప్పవని సింగరాయకొండ సీఐ హజరత్తయ్య హెచ్చరించారు. కూలీలతో వెళ్తున్న ఆటోలను శనివారం స్థానిక టోల్‌ప్లాజా వద్ద ఆపి డ్రైవర్లు, కూలీలకు సీఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆటోకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై నాగమల్లీశ్వరరావు ఉన్నారు.

బాలోత్సవంలో భాగస్వామ్యం కావాలి



మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ రామరాజు

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పీవీఆర్ స్కూలులో ఈనెల 15, 16వ తేదీల్లో జరిగే బాలోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర కన్వీనర్ రామరాజు పిలుపునిచ్చారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం బాలోత్సవం వర్క్‌షాపునకు జిల్లా ప్రధానకార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లల కోసం మేధావులు, విద్యావేత్తలు, పెద్దలు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు ఈనెల 12వతేదీ వరకు బాలోత్సవంలో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డి.వీరాంజనేయులు, ఎస్.రవి, కె.శ్రీనివాసులు, అబ్దుల్లాహై, బాలకోటయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

పొదిలి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. శనివారం మునగపాడుకు చెందిన పాశం గురవారెడ్డి, గురుగుబాడు గ్రామానికి చెందిన కూడలి నరసింహారావులు బైక్‌లపై ప్రయాణిస్తూ బట్టువారిపల్లి సమీపంలో ఢీకొన్నారు. దీంతో ఇరువురికి తీవ్రగాయాలు కాగా 108వాహనంలో పొదిలి వైద్యశాలకు తరలించారు. గురవారెడ్డిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తీసుకెళ్లారు.

కారును ఢీకొట్టిన అంబులెన్స్

ముండ్లమూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శంకరాపురం వద్ద ఆగి ఉన్న కారును ప్రైవేట్ అంబులెన్స్ వాహనం ఢీకొట్టింది. దీంతో కారు ముందుభాగం నుజ్జునుజ్జయిన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. శంకరాపురం గ్రామ వైసీపీ నాయకురాలు మేడికొండ జయంతి తన ఇంటి ముందు కారులో కూర్చొని ఉండగా, దర్శి వైపు నుంచి గుంటూరు వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ వేగంగా వచ్చి కారును ఢీకొంది. ఆ సమయంలో జయంతి, కారు డ్రైవర్ మాత్రమే ఉన్నారు. వీరిఇద్దరు ఎటువంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు.

క్రైం సమాచారం

అతిగా మద్యం సేవించిన యువకుడి మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

కంభం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కంభం పట్టణంలోని ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పనిచేస్తున్న యువకుడు మద్యం అతిగా సేవించి మృతిచెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకొంది. కంభం ఎస్సై నరసింహారావు కథనం ప్రకారం రాచర్ల మండలం అనుమలవీడు గ్రామానికి చెందిన సునీల్ (27) కంభంలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన సునీల్ మద్యం మానుకోవాలని నిర్ణయించుకుని ఓ నాటువైద్యుడిని కలిసి నాటు మందు తీసుకున్నాడు. ఈ నాటు మందు వాడితే మద్యం జోలికి వెళ్లకూడదన్నారు. శుక్రవారం రాత్రి సునీల్ నాటు మందును మద్యంలో కలుపుకుని సేవించాడు. కిందపడిపోవడంతో అతడిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గ్యాస్ లీకై నలుగురికి గాయాలు

గిద్దలూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రాచర్ల మండలం పలుగుంటిపల్లి గ్రామంలో ఎస్.రాము ఇంట్లో గ్యాస్ లీకై మంటల వ్యాపించాయి. ఈ ఘటనలో నలుగురు గాయపడ్డారు. శనివారం ఉదయం టీ పెట్టేందుకు రాము భార్య చెన్నమ్మ వంటింట్లోకి వెళ్లి గ్యాస్ స్టౌవ్ వెలిగించింది. వాచర్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు ఆమెకు అంటుకున్నాయి. ఆమె వేసిన కేకలతో రక్షించేందుకు వెళ్లిన భర్త రాముకు, కుమారుడు రంగనాయకులుకు, కూతురు రంగలక్ష్మికి సైతం మంటలు అంటుకున్నాయి. వారు వేసిన కేకలకు ఇరుగుపొరుగు వారు వచ్చి నలుగురిని అంటుకున్న మంటలను ఆర్పి చికిత్స కోసం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాము భార్య చెన్నమ్మకు అధికంగా మంటలు అంటుకోవడంతో సీరియస్‌గా ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గ్యాస్ లీకేజ్ వలన వచ్చిన మంటలతో ఇంట్లోని కొన్ని వస్తువులు కాలిపోగా గిద్దలూరు నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

రెండు మోటార్‌బైకులు ఎదురెదురుగా ఢీ

● ఇద్దరికి తీవ్రగాయాలు


గాయపడ్డ గురవారెడ్డి

పొదిలి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రెండు మోటార్‌బైకులు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మునగపాడు గ్రామానికి చెందిన పాశం గురవారెడ్డి పొదిలి నుండి స్వగ్రామం వెళుతున్నాడు. గురుగుబాడు గ్రామానికి చెందిన కూడలి నరసింహారావు కొనకనమిట్ల గ్రామం నుంచి స్వగ్రామం గురుగుబాడు వస్తున్నాడు. ఈ క్రమంలో బట్టువారిపల్లి గ్రామం సమీపంలో రెండు మోటార్‌బైకులు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పాశం గురువారెడ్డి, నరసింహారావుల తలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమచికిత్స చేశారు. పాశం గురువారెడ్డి తలకు తీవ్రగాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.

రోగాలను అశ్రద్ధ చేయరాదు

● నల్లమల అటవీప్రాంతంలో వైద్యశిబిరం
● 100 మందికి వైద్య పరీక్షలు, మందులు పంపిణీ


మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

ఎర్రగొండపాలెం రూరల్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రోగాలను అశ్రద్ధ చేయరాదని వైద్యులు కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలోని ఇష్టకామేశ్వరి దేవాలయ సమీపంలోని గూడేలలో నివాసం ఉంటున్న గిరిజనులకు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే పరీక్షలు నిర్వహించిన వారికి ఐరన్, కాల్షియం, షుగరు, బీపీ, జ్వరాలకు మందులు పంపణీ చేశారు. అటవీ ప్రాంతంలో ఉంటున్న వైద్యసేవలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని వైద్యులు తెలిపారు. ఆరోగ్య విషయాలపై అశ్రద్ధ చేయకూడదన్నారు. రోగాలపై తీసుకోవాల్సిన జాగత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు శివానంద్, అనిల్‌కుమార్, ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మాసిస్టు తదితరులు ఉన్నారు.

నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి

● టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి దూదేకుల మస్తానయ్య


మాట్లాడుతున్న మస్తానయ్య

మార్కాపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దూదేకుల నూర్‌బాషా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి దూదేకుల మస్తానయ్య కోరారు. స్థానిక ఏటీఎం కాంపౌండ్‌లోని కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిం మైనార్టీలలో అంతర్భాగమైన తమకు సమానంగా అన్ని అవకాశాలు కల్పించాలన్నారు. దూదేకుల నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. దశాబ్దాలుగా నూర్‌బాషాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నారన్నారు. ఇప్పటివరకు ముస్లిం మైనార్టీల్లో అంతర్భాగమైనా వక్ఫ్‌బోర్డు, హజ్ కమిటీ, మైనార్టీ కమిషన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రాధాన్యత కలిగిన కమిటీల్లో నూర్‌బాషాలకు చోటు ఇవ్వలేదన్నారు. ఎన్నికల హామీని అమలు చేసి దూదేకుల నూర్‌బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో నూర్‌బాషా సంఘం నాయకులు వలి, ఖాదరయ్య, హుసేన్ పాల్గొన్నారు.

పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

● ప్రిన్సిపాల్ శంకర్ సింగ్


సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

పెద్దదోర్నాల, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని అందుకు తగిన శ్రద్ధ వహించాలని ప్రిన్సిపాల్ శంకర్‌సింగ్ అన్నారు. స్థానిక ఏకలవ్య గురుకుల ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ప్రిన్సిపాల్ శంకర్ సింగ్ మాట్లాడుతూ తల్లి దండ్రులు ఎంతో నమ్మకంతో పాఠశాలలో చేర్పించారని వారి ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదవాలన్నారు. ఉన్నత విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపయోగంగా జగనన్న కాలనీ

● గత ప్రభుత్వంలో ఆర్భాటంగా శంకుస్థాపనలు ● నివాసయోగ్యం కాకపోవటంతో ఆసక్తి చూపని లబ్ధిదారులు


బోడపాడు వద్ద నిరుపయోగంగా ఉన్న కాలనీ

మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి), గత వైసీపీ ప్రభుత్వంలో నాయకులు ఇళ్లు కాదు ఊళ్లు కట్టిస్తున్నామని గొప్పలు చెప్పుకున్నారు. అయితే కాలనీలలో కనీసం ఒక్క ఇళ్ల కూడా పూర్తి చేసిన పరిస్థితి కనిపించడం లేదు. అప్పట్లో ఆర్భాటంగా ఎమ్మెల్యేలతో కొబ్బరికాయలు కొట్టించి ఇంటి నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయించడం మినహా కాలనీలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాలేదు.

మండలంలోని బోడపాడు పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వం జగనన్న కాలనీని గ్రామ పరిధిలోని పెద్ద యాచవరం వెళ్లే రోడ్డులో ఏర్పాటుచేసింది. గ్రామంలోని ఇళ్లు లేని వారిని 48 మందిని గుర్తించి ఇంటిపట్టాలను మంజూరుచేసి వారికి ఇచ్చారు. మొదట గత వైసీపీ ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు కూడా మేమే నిర్మించి ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించింది. కానీ ఆచరణలో ప్రభుత్వం ఇంటి నిర్మాణం చేయడం సాధ్యంకాదని నాటి ప్రభుత్వం చేతులెత్తేసింది. దీంతో లబ్ధిదారులు నిర్మాణాలు చేసుకునేందుకు ఆసక్తి చూపలేదు. ఇద్దరు లబ్ధిదారులు బేస్‌మెంట్ వరకు మాత్రమే ఇంటినిర్మాణం పూర్తి చేశారు. మరో ఇద్దరు ఇళ్లను శ్లాబ్‌లెవల్ వరకు పూర్తి చేసినా అక్కడ నివాసం ఉండటంలేదు. అంతేకాకుండా గ్రామానికి దూరంగా ఉండడంతో ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్దిదారులు ఆసక్తి చూపలేదు.



బేస్‌మెంట్ స్థాయిలో నిలిచిపోయిన ఇంటి నిర్మాణం, సచివాలయం పునాది కోసం తీసిన గొయ్యి

మౌలిక వసతుల కోసం చేసిన ఖర్చు వృథా

గత ప్రభుత్వం మాత్రం కాలనీ నిర్మాణంకోసం మౌలిక వసతులు రోడ్లు, విద్యుత్ స్తంబాలు, లైట్లు, నీటివసతి కోసం బోరు వేసి లక్షల రూపాయలు ఖర్చు చేసింది. లబ్ధిదారులు ఆ కాలనీలో ఇంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో ప్రభుత్వం మౌలిక వసతుల కోసం చేసిన ఖర్చు వృథా అయ్యింది. పైగా అక్కడే సచివాలయ నిర్మాణం, రైతుసేవా కేంద్రాల నిర్మాణం అంటూ పెద్దపెద్ద గుంతలు తీసి వదిలేశారు. మొత్తానికి గత వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీ కోసం చేసిన శంకుస్థాపనలు మౌలిక వసతుల ఖర్చు ఆర్భాటం వృథా అయ్యాయి.

వైభవంగా చెన్నకేశవుని కల్యాణం

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం పట్టణంలోని వెలిసిన శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం శాంతికల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీపతి అప్పనాచార్యుల ఆధ్వర్యంలో చెన్నకేశవస్వామి మూల విరాట్, రాజ్యలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకరణ అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయ మధ్యరంగ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి కల్యాణ ఘట్టాలు నిర్వహించారు. రాయలసీమ నుంచి వచ్చిన భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. చెన్నకేశవస్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈవో గొలమారి శ్రీనివాసులరెడ్డి కార్యక్రమాలు నిర్వహించారు.


చెన్నకేశవస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

ఉత్సాహంగా రథోత్సవం

మార్కాపురం వన్‌టౌన్ : స్థానిక గుండ్లకమ్మ నదీతీరాన వెలసిన శ్రీలక్ష్మీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం దేవదేవునికి విశ్వక్‌సేనపూజ, అష్టోత్తర శతకలశ స్నపన నిర్వహించారు. తిరుమంజనం కార్యక్రమం దర్శించుకుని భక్తులు పులకరించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై లక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వరుని ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాలు, విచిత్ర వేషధారణలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చెక్కా మాల కొండ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఊటుకూరి రామకృష్ణారావు, కోశాధికారి పాదర్తి శ్రీనివాసులు, కమిటీ నాయకులు, సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు పర్యవేక్షించారు.




వేంకటేశ్వరస్వామికి స్నాపన తిరుమానుజం, హారతిని కళ్లకు అద్దుకుంటున్న భక్తులు, చెన్నకేశవస్వామి మూలవిరాట్

టోర్నమెంటుకు ఎంపిక

గిద్దలూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం నుంచి జరుగనున్న రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనేందుకు స్థానిక స్ప్రింగ్‌బోర్డు పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన నేహా రాహుల్‌తేజ్, జహియాఅంజుమ్‌లు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు జిల్లాస్థాయి పోటీల నుంచి అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ జేవీ.నారాయణ, డైరెక్టర్ చైతన్య, ప్రిన్సిపాల్ శ్వేత, కరాటే మాస్టర్ సయ్యద్ షాషావలి తెలిపారు.

దరఖాస్తు గడువు పెంపు

గిద్దలూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): వివిధ కార్పొరేషన్ల ద్వారా బ్యాంకుల నుంచి రాయితీ రుణాలు పొందేందుకు దరఖాస్తు గడువును 12వ తేదీ వరకు పెంచినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటదాస్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో చెన్నారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేదీ వరకే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా నిరుద్యోగుల విజ్ఞప్తి మేరకు ఈ గడువును ప్రభుత్వం 12వ తేదీ వరకు పెంచిందని, ఈ అవకాశాన్ని ఔత్సాహిక వ్యాపారులు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.

12న అవగాహన సదస్సు

గిద్దలూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మిలటరీ ఆసుపత్రిలో ఈ నెల 12న వివిధ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈసీహెచ్‌ఎస్ వైద్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలుకు చెందిన రమేష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎముకలు, ఊపిరితిత్తులు, స్త్రీలు, ఇతర వ్యాధుల వైద్య నిపుణులు హాజరై వ్యాధులపట్ల తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పిస్తారన్నారు. ఈసీహెచ్‌ఎస్ కార్డులు ఉన్న మాజీసైనికులు, సైనికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేబుల్ అందజేత

గిద్దలూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రాచర్ల పోలీసుస్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్న పోలీసుశాఖకు బీజేపీ నాయకులు బాసటగా నిలిచారు. కేబుల్ తీగలు, జంక్షన్ బాక్స్‌లు, ప్లగ్‌బాక్స్‌లు తదితర సామగ్రిని రాచర్ల ఎస్సై కోటేశ్వరరావుకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ గిద్దలూరు పట్టణశాఖ అధ్యక్షులు ఎ.ఉదయ్‌శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టిమల్ల పుల్లయ్య, రాచర్ల మండలశాఖ అధ్యక్షులు రాజగోపాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణే మన ధ్యేయం


సమావేశంలో మాట్లాడుతున్న ఎపిడి చంద్రశేఖర్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నీటి సంరక్షణే మన ధ్యేయమని వాటర్‌షెడ్ ఏపీడీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గడికోట గ్రామంలో వాటర్‌షెడ్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. నేల, నీటి సంరక్షణ, చెట్లపెంపకం లక్ష్యంగా పనిచేయాలని ఏపీడీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గడికోట, కొమ్మునూరు, కొత్తకోట వాటర్‌షెడ్ చైర్మన్లు, సర్పంచులు పాల్గొని ఆయా వాటర్‌షెడ్ల పరిధిలో చేయనున్న కార్యక్రమాల గురించి ఏపీడీ సూచించారు. కార్యక్రమంలో పీవో నజీర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కనీస వసతులు ఏర్పాటు చేయాలి

గిద్దలూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): గిద్దలూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కనీస వసతులు ఏర్పాటు చేయాలని బీజేపీ కోకన్వీనర్ జి.రాములు, రూరల్ మండల అధ్యక్షులు కె.తిరుపాల్‌రెడ్డి రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆస్తుల కొనుగోలుకు, అమ్మకానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం ముఖ్యంగా మహిళలు, వృద్ధుల సౌకర్యార్థం తగినన్ని కుర్చీలు ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. మోటార్ సైకిళ్లు, ఇతర వాహనాలు నిలుపుకునేందుకు వీలుగా షెడ్ ఏర్పాటు చేయాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఉపకరణాల అందజేత

కంభం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని కంభం మండల ఎన్‌ఆర్‌ఐ టీడీపీ నాయకులు సయ్యద్ రఫి అన్నారు. కంభం అర్బన్‌కాలనీలోని అంగన్‌వాడీ 173వ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారుల కోసం ఉపకరణాలను అంగన్‌వాడి కార్యకర్త శ్రీదేవికి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు గోన చెన్నకేశవులు, టీడీపీ బూత్ కన్వీనర్లు బాబూ, రాజు, మైనారిటీ నాయకులు మున్నా, పిచ్చయ్య, బీఎస్‌ఎన్‌ఎల్ రిటైర్డ్ ఉద్యోగి బేగ్, మున్నా, జేడీబాబు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ఎన్నికల్లో విజయంపై బీజేపీ సంబరాలు


గిద్దలూరులో బీజేపీ నాయకుల విజయోత్సాహం

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ విజయదుందుబీ మోగించడంతో శనివారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివారెడ్డి, ఎస్.శ్రీనివాసరావు, పీవీ కృష్ణారావు, వాసవీప్రియ, పాదర్తి ఆంజనేయులు, బొంతల కృష్ణ, ఎం.లక్ష్మీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరుటౌన్ : ఢిల్లీలో 27 ఏళ్ల తరువాత బీజేపీ ప్రభుత్వం రాగా ఆ సంబరాన్ని స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకు న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా గిద్దలూరుకు విచ్చే సిన ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీనివాసులు, మాజీ అధ్య క్షులు శివారెడ్డితో, స్థానిక పట్టణ శాఖ అధ్యక్షులు ఎ.ఉదయ్ శంకర్, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ నారాయణ, ముఖ్య నాయకులు రామాంజనేయులు, రమేష్‌రెడ్డి, పుల్లయ్య తదితరులతో ఆనందం పంచుకు న్నారు. పట్టణంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు.

శ్మశాన స్థలం ఆక్రమణపై రోడ్డెక్కిన ప్రజలు

ఆందోళనకారులతో మాట్లాడి సర్దిచెప్పిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి


అర్ధరాత్రి ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

మార్కాపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): శ్మశానికి ఉపయోగించుకుంటున్న స్థలాన్ని భూకబ్జాదారులు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ స్థానిక సుందరయ్య కాలనీవాసులు శనివారం రాత్రి 565 జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. దీంతో రహదారి వెంబడి ట్రాఫిక్ స్తంభించింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అక్కడకు వెళ్లి వారితో మాట్లాడి సమన్వయ పరచడంతో శాంతించారు. కాలనీవాసుల కథనం మేరకు 2023వ సంవత్సరంలో రెవెన్యూ అధికారులు సుందరయ్య కాలనీ సమీపంలో ఉన్న 2 ఎకరాల వాగు పోరంబోకు భూమికి కొలతలు వేసి స్మశానానికి కేటాయించారు. అప్పటి నుంచి కాలనీవాసులు మృత దేహాలను అక్కడే ఖననం చేసుకుంటున్నారు. కానీ కొన్ని రోజుల క్రితం శ్మశాన స్థలానికి సమీపంలో భూమికలిగివున్న ఓ స్థిరాస్తి వ్యాపారి ఆ స్థలం తనకు సంబంధించినదని, అక్కడ ఖనన కార్యక్రమాలు చేయవద్దని కాలనీవాసులకు తెలిపాడు. తమకు రెవెన్యూ అధికారులు అప్పజెప్పినందున ఇక్కడే ఖనన కార్యక్రమాలు చేసుకుంటామని తెగేసి చెప్పారు. ఈ విషయాన్ని శనివారం జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారా యణరెడ్డి దృష్టికి సుందరయ్య కాలనీ వాసులు తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న స్థిరాస్తి వ్యాపారి శనివారం రాత్రి 6.00 గంటల నుంచి స్మశాన స్థలాన్ని చదును చేయడం ప్రారంభించాడు. కాలనీవాసులు అక్కడకు వెళ్లి పనులను అడ్డుకున్నారు. అనంతరం సమీపం లోని 565 జాతీయ రహదారిపైకి చేరుకుని రాస్తారోకో నిర్వహించారు. కాలనీవాసుల ఆందోళనతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సుందరయ్య కాలనీ వద్దకు వెళ్లారు. అక్కడ ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. తాను రెవెన్యూ అధికారులతో మళ్లీ కొలతలు వేయించి స్మశానస్థలం కాపాడేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చాడు దీంతో ఆయన ఇచ్చిన హామీతో కాలనీవాసులు శాంతించి ఆందోళనను విరమించారు.

సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహి స్తున్నట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నా రు. ప్రజాదర్బార్‌లో ప్రజలు తెలియజేసే ప్రతి సమస్య కు పరిష్కారం చూపడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని టీడీపీ కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, నాలుగు మండలాలకు చెందిన అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం 140 అర్జీలు అందాయి. వాటిల్లో అప్పటికప్పుడు 50 వరకు అర్జీలను పరిష్కరించారు. మిగిలిన వాటిని కూడా నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కందుల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో మంది చిన్న పాటి సమస్యలకు కూడా మంగళగిరికి వెళ్లి సమస్యలను తెలియజేస్తున్నార న్నారు. ప్రజలకు అలాంటి ఇబ్బందులు తొలగించేందుకు ప్రతి శనివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తామన్నారు. వ్యక్తిగత, సామాజిక సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేయడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో మార్కాపురం, పొదిలి మున్సిపల్ అధికారులు, మార్కాపురం, పొదిలి, తర్లుపాడు, కొనకనమిట్ల మండలాలకు చెందిన రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న ఎరిక్షన్‌బాబు

అర్జీలపై కదిలిన యంత్రాంగం

ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన ముఖ్యమైన సమస్యలపై అధికారులు వెంటనే ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రధానంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి పూలసుబ్బయ్య కాలనీ వరకు ఉన్న 10 వార్డు లకు చెందిన దళితులకు శ్మశానస్థలం లేకపోవడంతో పడుతున్న ఇబ్బందులును పలువురు ఎమ్మెల్యే నారాయణరెడ్డి దృష్టికి అర్జీ రూపంలో తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఈ సమస్యను పరిష్కరించాలని తహసిల్దార్ చిరంజీవిని ఆదేశించారు. కార్యక్రమం ముగిసిన వెంటనే తహసీల్దార్ చిరంజీవి సిబ్బందితో కలిసి అర్జీ దారులు కోరిన 380 సర్వేనంబరును పరిశీలించారు. అన్నివార్డుల ప్రజలకు అనుకూలమైనదిగా గుర్తించారు. ఆ పొలంలోకి వెళ్లేందుకు ఉన్న రహదారులు, పూర్తిస్థాయిలో స్కెచ్ వెంటనే తయారు చేయాలని సర్వేయర్ సంజీవయ్యను ఆదేశించారు. పది రోజుల్లోనే శ్మశానస్థలం కేటాయింపునకు సంబంధించిన అన్ని ప్రక్రియలు పూర్తిచేస్తామని ఆయన అర్జీదారులకు హామీ ఇచ్చారు.


ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆదేశాలతో శ్మశాన స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ చిరంజీవి

పెద్దదోర్నాల : సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఆడిటోరియంలో ప్రజాదర్బార్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వందల సంఖ్యల్లో ప్రజలు హాజరయ్యారు. ప్రధానంగా భూసమస్యల కోసం 24, రేషన్‌కార్డులు కోసం 27, పక్కాగృహాలు, నివేశన స్థలాల మంజూరుకు 154, పింఛను మంజూరు కోసం 56 మంది. మొత్తం 285 మంది లబ్ధిదారులు దరఖాస్తులు అందజేశారు. సమస్యలను పరిష్కరించాలని గూడూరిని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు అవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్‌రెడ్డి, తహసీల్దారు కిన్నెరశాంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరల కల్పనలో ప్రభుత్వాలు వైఫల్యం

ముండ్లమూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలసి ఉమామహేశ్వర అగ్రహారం గ్రామంలో మిర్చి తోటలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన మిరప, వరి, ఇతర పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించకపోవడంతో నష్టాల పాలవుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ టి.రత్నరాజు, బంకా నాగిరెడ్డి, సూదిదేవర అంజయ్య, సర్పంచ్ వేముల శ్రీనివాసులు, గొంది వెంకట అప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

పామూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీడీపీ పట్టణ ఫోర్‌మెన్ కమిటీ సభ్యుడు పందిటి హరీష్ ప్రోత్సహకాలు ప్రకటించారు. పదో తరగతి పరీక్షల్లో 550 మార్కులకు పైగా సాధించే విద్యార్థులకు రూ.5516 నగదు బహుమతి చొప్పున అందజేస్తానని తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జాతీయస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆర్థిక సహకారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.రామస్వామి, పీఈటీ మస్తాని, అధ్యాపకుడు గుత్తి రమణయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ గుత్తి కొండలరావు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్‌ఫ్రిజ్ బహూకరణ

పామూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదినం సందర్భంగా స్థానిక అంకాలమ్మ వీధిలోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ వాటర్ ఫ్రిజ్‌ను శనివారం బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

పామూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇనిమెర్ల గ్రామ ఊరకొండ సమీపంలో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైంది. మూడు రోజుల క్రితం మరణించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. శవపంచానామా అనంతరం కనిగిరి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి మృతదేహాన్ని తరలించినట్లు ఎస్‌ఐ టి.అశోక్‌బాబు తెలిపారు.

కారును ఢీకొట్టిన అంబులెన్స్

ముండ్లమూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శంకరాపురం వద్ద ఆగి ఉన్న కారును ప్రైవేట్ అంబులెన్స్ వాహనం ఢీకొట్టింది. దీంతో కారు ముందుభాగం నుజ్జునుజ్జయిన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. శంకరాపురం గ్రామ వైసీపీ నాయకురాలు మేడికొండ జయంతి తన ఇంటి ముందు కారులో కూర్చొని ఉండగా, దర్శి వైపు నుంచి గుంటూరు వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ వేగంగా వచ్చి కారును ఢీకొంది. ఆ సమయంలో జయంతి, కారు డ్రైవర్ మాత్రమే ఉన్నారు. వీరిద్దరు ఎటువంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు.

మూడురోజులకొకసారి తాగునీటి సరఫరా

» ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ముండ్లమూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుగ్రామాల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్‌ఏపీ నీరు మూడురోజులకొకసారి సరఫరా చేస్తున్నారు. దీంతో కిలో మీటర్ల దూరం వెళ్లి నీటిని తెచ్చుకొని గొంతు తడుపుకుంటున్నారు. ఇంకా వేసవి పూర్తిగా రాక ముందే తాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. ముండ్లమూరుతోపాటు తమ్మలూరు నాయుడుపాలెం, ఉమామహేశ్వర అగ్రహారం, పూరిమెట్ల, భీమవరం, ఈదర గ్రామాలకు మూడు రోజులకు ఒకసారి ఎన్‌ఏపీ తాగునీరు సరఫరా అవుతుంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు కుళాయిల వద్ద బిందెలు, డ్రమ్ములు, బబుల్ క్యాన్‌లు పెట్టి నీటికోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్థికంగా స్థోమత ఉన్న వారు మినరల్ వాటర్‌ను కొనుగోలు చేసి దాహార్తిని తీర్చుకుంటున్నారు. స్థోమత లేనివారు మాత్రం చేసేదేమి లేక గ్రామాల్లో ఉన్న చేతిపంపుల్లో వచ్చే నీటితో గొంతు తడుపుకుంటున్నారు. మరికొందరు పసుపుగల్లు, చింతలపూడి, తదితర ప్రాంతాలకు ద్విచక్ర వాహనాలపై వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. నాయుడుపాలెం పంచాయతీ పరిధిలోని తమ్మలూరు గ్రామాలకు చెందినవారు పసుపుగల్లుకు ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లలో వెళ్లి మంచినీటిని తెచ్చుకుంటున్నారు. తమ్మలూరు నుంచి పసుపుగల్లు ఆరు కిలో మీటర్లు ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


ముండ్లమూరులో నీరురాని ఎన్‌ఏపీ కుళాయి


ఆరు కిలో మీటర్ల నుంచి ఎన్‌ఏపీ నీరును ద్విచక్ర వాహనంపై తీసుకెళుతున్న తమ్మలూరు గ్రామస్థులు

ఢిల్లీలో బీజేపీ గెలుపుపై శ్రేణుల సంబరాలు

దర్శి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించటంతో శనివారం ఆ పార్టీ నాయకులు దర్శిలో సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో బాణసంచా కాల్చారు. అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివారెడ్డి, నారాయణరెడ్డి, ఎం.శేషయ్య, మునెయ్య, కె.నాగేశ్వరరావు, కె.నాగసాయి ఆంజనేయులు, అచ్యుత గురువార్జునరావు, చెరుకూరి అనీల్, బత్తుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


దర్శిలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న బిజేపీ నాయకులు

ప్రధాని మోదీపై విశ్వాసం మరోసారి రుజువైంది

దొనకొండ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయంతో ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజల్లో విశ్వాసం మరోసారి రుజువైందని ఆపార్టీ మండల మాజీ అధ్యక్షుడు రొడ్డా వెంకటరామయ్య పేర్కొన్నారు. అవినీతి, కుంభకోణాల పార్టీలకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పానికి ఢిల్లీ ప్రజలు మద్దతు తెలిపారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పాలనలో భారతదేశం అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

దొనకొండలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎం.చిన్నమునెయ్య, మాజీ అధ్యక్షుడు రొడ్డా వెంకటరామయ్య, పి.వెంకటరామయ్య ఆధ్వర్యంలో శనివారం రాత్రి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం సెంటర్‌లో బాణసంచా కాల్చిస్వీట్లు పంపిణీ చేశారు.

పామూరులో విజయోత్సవ ర్యాలీ

పామూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల దేశ ప్రజలు ఆకర్షితులవుతున్నారని, ఇందుకు ఢిల్లీ ఫలితాలే నిదర్శమని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కేవీ రమణయ్య అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీని మట్టి కరిపించి బీజేపీ అధికారంలోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం పామూరులో కూటమి నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మమ్మీడాడీ సెంటర్‌లో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.

ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్‌కే ఢిల్లీ ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ ఖాజారహంతుల్లా, ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమీర్‌బాబు, ఇర్రి కోటిరెడ్డి, ఎన్.సాంబయ్య, పాలపర్తి రమణయ్య, పిడుగు శ్రీను, జనసేన నాయకులు దరిశి ఏడుకొండలు, రావిశెట్టి సునీల్, జి.సునీల్, బీజేపీ నాయకులు కె.సుబ్బారావు, విజయ కుమారాచారి, జె.చినసుబ్బయ్య, హజరత్, అరవింద, పందిటి శ్రీను, మీనిగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


పామూరు: విజయోత్సవ నినాదాలు చేస్తున్న కూటమి సభ్యులు

నిరుపయోగంగా 'ఎత్తిపోతల'

» విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దొంగలపాలు
» పట్టించుకోని ఐడీసీ అధికారులు
» రైతులకు తప్పని అవస్థలు

ముండ్లమూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలో పలుగ్రామాల్లో ఏర్పాటుచేసిన ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా మారాయి. వీటికింద భూములు ఉన్న రైతులు ఏమి చేయాలో అర్థంకాక ఆందోళన చెందుతున్నారు. ఈక్రమంలో ఎత్తిపథకాలకు ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లు దొంగల పాలయ్యాయి. పట్టించుకోవాల్సిన ఐడీసీ, ట్రాన్స్‌కో అధికారులు తమకేమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వీటి గురించి పట్టించుకున్న నాథుడే లేడు. ఈక్రమంలో నెలల వ్యవధిలోనే నాలుగు ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌ల సామగ్రిని చోరీ చేశారు. చోరీలకు పాల్పడి దొంగలు రెండు సంవత్సరాలైనా కూడా సంబంధిత అధికారులు ఒకరిమీద ఒకరు చెప్పుకుంటూ కాలం వెళ్ళబుచ్చుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది రైతులు ఎత్తిపోతల పథకాల కింద ఆరు తడి పంటలైన కంది, పత్తి, వైట్‌బర్లీ సాగు చేస్తున్నారు.

మండలంలోని మారెళ్ళలో గుండ్లకమ్మ నదిపై గంగన్నపాలెం- 1 ఎత్తిపోతల పథకం రూ.23 కోట్లతో నిర్మించారు. దీనికింద 4,500 ఎకరాలు ఆయకట్టు ఉంది. మారెళ్ళ - 3 కింద రూ.5.50 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం కింద దాదాపు ఏడు వందల ఎకరాలు భూములు ఉన్నాయి. మారెళ్ళ ఎత్తిపోతల పథకం రూ.17 కోట్లతో నిర్మించారు. అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ దొంగల పాలు కావటంతో 1700 ఎకరాలు నిరుపయోగంగా మిగిలి పోయింది. మక్కెనవారిపాలెం ఎత్తిపోతల పథకాన్ని రూ.16.50 కోట్లతో నిర్మించారు. దీన్ని ట్రాన్స్‌ఫార్మర్ కూడా 2023లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఎత్తిపోతల కింద 1500 ఎకరాలు సాగులో ఉంది. ప్రస్తుతం ఎత్తిపోతల పథకాల కింద ఆరుతడి పంటలు సాగుచేస్తున్నారు. దాదాపు వంద కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన ట్రాన్స్‌ఫారాలు చోరీకి గురి కావటంతో దాదాపు ఐదు వేల ఎకరాల భూములు మాగాణికి నోచు కోకుండా పోయాయి.

2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం నాబార్డు, ఐడీసీ సహకారంతో కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి ఎత్తిపోతల పథకాలను నిర్మించింది. సమృద్ధిగా గుండ్లకమ్మ నీరు రావటంతో పంటలు బాగా పండాయి. 2019లో వైసీపీ అధికారంలోకి రావటంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఎత్తి పోతల పథకాలకు సంబంధించిన ట్రాన్స్‌ఫారాలు చోరీకి గురికావటంతో నిరుపయోగంగా మారాయి.

ఒకప్పుడు గుండ్లకమ్మ, చిలకలేరు వాగులో వర్షాలు కురవక ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా ఉండేవి. నేడు రెండు నదుల్లో నీరు సమృద్ధిగా ఉన్నా కూడా రైతులకు శాపంగా మారింది. ట్రాన్స్‌ఫారాలు దొంగల పాలు కావటంతో ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా ఉన్నాయి.


నిరుపయోగంగా మారెళ్ళ 4 ఎత్తి పోతల పథకం


నిరుపయోగంగా మారెళ్ళ 3 ఎత్తి పోతల పథకం

బీళ్లుగా భూములు

జంపాని శ్రీనివాసరావు, రైతు, మక్కెనవారిపాలెం

గత టీడీపీ ప్రభుత్వ ఎత్తిపోతల పథకాల నిర్మాణాలతో ఎత్తిపోతల పథకాల నిర్మాణాలతో పంటలు సంవృద్ధిగా పండాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ట్రాన్స్‌ఫార్మర్‌లు చోరీకి గురికావడంతో నిరుపయోగంగా మారటంతో మాగాణి భూములన్నీ బీళ్లుగా మారాయి. దీంతో ఏంచేయాలో అర్థంకాక అయోమయంలో ఉన్నాం.


తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

క్రైస్తవ మిషనరీ ఆస్తులను కాపాడాలి

దర్శి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): దర్శి మిషనరీ ఆస్తులను, స్థలాలను కాపాడాలని తహసీల్దార్ ఎం. శ్రావణ్‌కుమార్‌కు అడల్ట్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు మల్లెల జాన్‌ప్రసాద్, మల్లెల ప్రభాకర్, మాట్లాడుతూ దర్శి రెవెన్యూలోని 791/1, 792/2 సర్వేనెంబర్లల్లో ఉన్న మిషనరీ స్థలాల్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరారు. మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎం.దీవెనరాజు, టి. చిన్న నాగేశ్వరరావు, గోర్లపాటి మార్క్, కె.సన్నీబాబు తదితరులు పాల్గొన్నారు.

దర్శి వైద్యశాల అభివృద్ధికి కృషి


దర్శి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి

దర్శి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): దర్శి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రోగులకు మెరుగైన సేవలందించాలని వైద్యులకు సూచించారు. మార్చురీ గది త్వరగా నిర్మించాలని, ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన మెటీరియల్ కొనుగోలు చేయాలని సూచించారు. పరిసరాల్లో పెరిగిన పిచ్చిచెట్లను తొలగించి ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్, వైద్యాధికారిణి డాక్టర్ గీతాపద్మ, కమిటీ సభ్యులు డాక్టర్ సోనార్‌బాబు, జీవీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

పొదుపు మహిళల సమాచారాన్ని నమోదు చేయాలి


మాట్లాడుతున్న డీపీఎం నరసింహారావు

తాళ్లూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ గ్రామీణ కమ్యూనిటీ ఆధారిత సంస్థల కోసం ఏర్పాటుచేసిన లోకోస్‌లో పొదుపు మహిళల ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఐబీ డీపీఎం సీహెచ్ నరసింహారావు అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో లోకోస్ యాప్ నిర్వహణపై తాళ్లూరు, ముండ్లమూరు మండలాల వెలుగు వీవోఏలకు జరిగిన ఒకరోజు శిక్షణలో ఆయన మాట్లాడారు. లోకోస్ యాప్‌లో పొదుపు మహిళల వ్యక్తిగత వివరాలు, జీవనోపాధి, పొదుపు, ఆర్థిక మధ్యవర్తిత్వం వంటి వివరాలను నమోదు చేయాలన్నారు. రానున్న కాలంలో జాతీయ గ్రామీణ జవనోపాధి మిషన్ కింద సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. వీవోఏలు గ్రామాల్లో సేకరించిన సమాచారాన్ని తప్పనిసరిగా లోకోస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. లోకోస్ యాప్ వినియోగించే విధానంపై సీఆర్పీలు సుజాత, మెబీనా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో దర్శి ఏరియా కోఆర్డినేటర్ వసుంధరాదేవి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఎం.సుజాత, ఏపీఎం దేవరాజ్, సీసీలు మోహన్‌రావు, సుచింద్ర, కోటేశ్వరరావు, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

రేపు జాతీయ నులిపురుగు నివారణ దినం

దొనకొండ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సోమవారం నిర్వహిస్తున్నట్టు స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సునీత తెలిపారు. ఈసందర్భంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో, 19 సంవత్సరాలు నిండిన బాలబాలికలకు పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. బడిబయట పిల్లలకు ఆశావర్కర్లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. నులిపురుగుల నిర్మూలనతో పిల్లలు ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సునీత కోరారు.

ఈవోఆర్డీ లేక ప్రజల ఇక్కట్లు

తాళ్లూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): తాళ్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ఈవోఆర్డీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈవోఆర్‌డీ, ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా పనిచేస్తున్న కె.సుందరామయ్య 17 రోజులక్రితం సెలవుపై వెళ్లారు. ఆయన స్థానంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవోను నియమించారు. ఇన్‌చార్జ్ ఈవోఆర్డీని నియమించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇటీవల సీఎస్‌పురంలో ఈవోఆర్‌డీగా పనిచేస్తున్న సుందరరామయ్యను తాళ్లూరు మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఇక్కడ రెగ్యులర్ ఎంపీడీవో లేకపోవటంతో ఇన్‌చార్జ్‌గా ఆయన వ్యవహరిస్తున్నారు. అయితే, సర్వీస్ కమిషన్ పరీక్షలు వ్రాసేందుకుగాను సుందరరామయ్య సెలవుపై వెళ్లారు. దీంతో హనుమంతునిపాడు ఈవోఆర్‌డీ దారా హనుమంతరావును తాళ్లూరు ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా నియమించారు. గతనెల 23న ఈవోఆర్డీ హనుమంతరావు ఇన్‌చార్జ్ ఎంపీడీగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఈవోఆర్‌డీని నియమించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈవోఆర్‌డీని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పొగాకు, మిర్చి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో విస్తారంగా సాగు చేసిన పొగాకు, మార్చి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మిర్చి తెగుళ్లతో దిగుబడి తగ్గిందని, మరోవైపు ధరలు కూడా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. జె.జయంతిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెంట్యాల హనుమంతరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, తిరుపతిరెడ్డి, తిప్పారెడ్డి, కొల్లూరు వెంకటేశ్వర్లు, సుబ్బారావు, ఎం.బ్రహ్మయ్య, ఎస్.వెంకన్న, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

బాలోత్సవంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని పీవీఆర్ స్కూలులో ఈనెల 15, 16వ తేదీల్లో జరిగే బాలోత్సవం కార్యక్రమలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర కన్వీనర్ రామరాజు పిలుపునిచ్చారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం బాలోత్సవం వర్క్‌షాపునకు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన వారందరూ ముందుకు రావాలన్నారు. జిల్లా అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లల కోసం మేధావులు, విద్యావేత్తలు, పెద్దలు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు సమాజంలో జరిగే రుగ్మతలను చీదరించుకుంటే సరిపోదని, పిల్లలపై పడకుండా కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈనెల 12 వరకు బాలోత్సవంలో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డి.వీరాంజనేయులు, ఎస్.రవి, కె.శ్రీనివాసులు, అబ్దుల్లాహై, బాలకోటయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగ్ర జన్మదినం

» పలుచోట్ల అన్నదానాలు

కనిగిరి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. హనుమంతునిపాడు మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్‌టీఆర్) ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేశారు. ఈసందర్భంగా 22మంది రక్తదానం చేశారు. పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, మురహరి నరసయ్య, బలసాని కోటయ్య, ఉడుమలు సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పెంచికల రామ కృష్ణ, తాతపూడి స్టాలిన్ (బుజ్జి), దేవిరెడ్డి రఘునాదకాశిరెడ్డి, కత్తి తిరు పాలు, కందుల వెంకటసుబ్బారెడ్డి, కూరాకు బాలనారాయణ, కాశిరెడ్డి పి చ్చిరెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గాయం తిరుపాల్‌రెడ్డి, గంటా రవి, గుమ్మా కొండయ్య, దోసపాటి శివకుమారి, ముక్కు బాలిరెడ్డి దంపతులు, ముక్కు నాసర్‌రెడ్డి, వేశపోగు రాజేష్, శ్యామల చినవెంకటేశ్వర్లు, పగడాల విజ యభాస్కర్‌రెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, ఆలా బసవయ్య, గట్టా కృష్ణారెడ్డి, కాసు రమణారెడ్డి, మాసిపోగు ఎర్రయ్య, 23 పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

అలాగే, కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో డాక్టర్ ఉగ్ర జన్మదినం సందర్భంగా తెలుగురైతు రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్ల శ్రీనివాసరెడ్డి కేకు కట్ చేశారు. . టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు కుట్టిన దుస్తులను యువతులకు పంపిణీ చేశారు. మానసిక దివ్యాంగుల చిన్నారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తెలుగుమహిళలు పాల్గొన్నారు. స్థానిక చర్చి సెంటరులో టీడీపీ నాయకులు ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని కేకు కట్‌చేశారు. కార్యక్రమంలో తాతపూడి స్టాలిన్, నజీముద్దీన్, చిలకపాటి లక్ష్మయ్య, కొబ్బరి బొండాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ రోడ్డులో ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా యస్దానిబాషా(పులి), తాతపూడి బ్రాక్ ఆధ్వర్యంలో వీవీఆర్ మనోహరరావు (చిరంజీవి) కేకు కట్ చేశారు. కార్యక్రమంలో కరణం అరుణ, తాతపూడి ఐజక్, సూరె రాజు, బడేబాయి, కొండలు, బానుమూర్తి, ఎస్.జిలాని, మస్తాన్, తిరుపతయ్య, అబ్దుల్ కలాం పాల్గొన్నారు.



హనుమంతునిపాడులో కేకు కట్ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్టీఆర్ తదితరులు


పీసీపల్లి: ఎమ్మెల్యే ఉగ్ర పుట్టినరోజు సందర్భంగా కేకు కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు

పీసీపల్లిలో..

పీసీపల్లి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించారు. పీసీపల్లి, పెదయిర్లపాడు గ్రామాల్లో కేకు కట్ చేశారు. పీసీపల్లి పీహెచ్‌సీలో రో గులకు పండ్లు పంపిణీచేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాలకొండలో పీసీపల్లి నీటి సంఘం అధ్యక్షుడు వీరపనేని పెద్దన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఉగ్ర పేరున ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయం వెలుపల కేకు కట్‌చేసి భక్తులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, పెద్దన్న, ఏనుగంటి శ్రీను, ములకా నాగేశ్వరరావు, ముప్ప వరపు మాచర్ల, నాని బాబు, మాల్యాద్రి, మూలె సత్తిరెడ్డి, మానికొండ నరసయ్య, ఉండేల పిచ్చిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, చంద్రయ్య, పాలూరి మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి టీడీపీ నాయకులు ఫోన్‌చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు


కనిగిరి వైఎస్సార్ రోడ్డులో కేకు కట్ చేస్తున్న టీడీపీ సీనియర్ నేత చిరంజీవి


పామూరు: వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు

పామూరులో..

పామూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం స్థానికి టీడీపీ కార్యాలయంలో ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఉప్పలపాటి హరిబాబు, పువ్వాడి రామారావు, డీవీ మనోహర్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కేవీ రమణయ్య కేకు కట్ చేశారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఎన్.సాంబయ్య సహకారంతో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పాత బస్టాండ్ సెంటర్లో మెంటా నరసింహారావు సహకారంతో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు షేక్ ఖాజారహంతుల్లా, సయ్యద్ అమీర్‌బాబు, ఎం.నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్‌బాషా, పందిటి హరీష్, పిడుగు శ్రీను, ముబినామౌలాలి, వై.ప్రసాదరెడ్డి, పాలపర్తి రమణయ్య, బి.మార్క్, ఎన్.నాగేంద్రచారి, జి.వీరబాబు, దాసరి రత్తయ్య, ఎం. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడులోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి, పోకా నాయుడు బాబు, కేవీ రమణయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు పూజలు చేశారు. నర్రవాడలోని శ్రీవెంగ మాంబ దేవస్థానంలోనూ పూజలు నిర్వహించారు. పామూరులోని శ్రీమద నవేణుగోపాలస్వామి దేవస్థానంలో టీడీపీ శ్రేణులు పూజలు నిర్వహించారు.


కనిగిరిలో దుస్తులు పంపిణీచేస్తున్న రాచమల్ల శ్రీనివాసరెడ్డి తదితరులు





అమృత్.. అభివృద్ధి

- జిల్లాలోని మూడు రైల్వేస్టేషన్లకు మహర్దశ
- బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధుల కేటాయింపు
- ఇప్పటికే ప్రారంభమైన తొలి దశ పనులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)
అమృత్ పథకం కింద చీరాల, బాపట్ల, రేపల్లె రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేశాఖ స్పష్టంచేసింది. రైల్వేబడ్జెట్‌లో నిధులు కేటాయింపు కూడా జరిగింది. ఇప్పటికే తొలి విడత పనులు పూర్తయ్యాయని త్వరలోనే మిగిలిన పనులు పూర్తిచేసి సౌకర్యాల కల్పనలో మేటిగా నిలుపుతామని కేంద్రం ప్రకటించింది. అమృత్ పథకం కింద ఎంపిక చేసిన రైల్వేస్టేషన్లలో అధునాతన భవనాలు, ఫ్లోరింగ్ సైతం సుందరంగా ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. అమృత్ పథకంలో భాగంగా ప్లాట్‌ఫాం పొడవును పెంచడం, రద్దీ ప్లాట్‌ఫాంలలో ఎస్కలేటర్లు, ప్రాంగణంలోని ట్రాక్‌ల సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక వీల్ ఛైర్లు, రద్దీ లేకుండా ప్రవేశించే మార్గాలు ఇతర సదుపాయాలు కూడా కల్పించనున్నారు. వెయిటింగ్ హాల్స్‌తో పాటు వాటికి అనుబంధంగా కేఫేలు ఏర్పాటు చేయనున్నారు. స్టేషన్‌కు రెండు వైపులా అప్రోచ్ రోడ్లు, పార్కింగ్ ఏరియా, వైఫై సేవల కోసం 5జీ టవర్ల ఏర్పాటు ఆయా రైల్వే స్టేషన్లలో అందుబాటులోకి రానున్నాయి. అమృత్ పథకం కింద రైల్వే స్టేషన్లను సుందరీకరించడం వెనుక రైల్వే వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందివ్వడం కూడా ఈ అమృత్ వెనక కేంద్రం ఉద్దేశంగా ఉంది.



- రికార్డుల్లో ఉన్నారు.. మ్యాపింగ్‌లో లేరు
- మూడు నెలలుగా కొలిక్కిరాని కసరత్తు
- హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో పట్టణ ప్రాంతాలు వెనుకంజ
- గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో సర్వేకు దూరంగా పలు గృహాలు

వారెక్కడ?

2.19 లక్షల మంది జాడలేదు

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): 2,19,767 పౌరులు అదృశ్యమయ్యారు. వారంతా రికార్డుల్లో ఉన్నారు. కానీ ఎక్కడున్నారో తెలియడంలేదు. మూడు నెలలుగా కసరత్తు చేస్తున్నా వారి జాడ తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గ్రామ, వార్డు సచివాలయల పరిధిలో ఎవరు ఉన్నారో.. ఎవరు లేరో.. తేలితే పథకాలు అమలు చేయడం తేలిక అని కూటమి ప్రభుత్వం భావించింది. ఈ ఉద్దేశంతో మూడు నెలల క్రితం సచివాలయాల పరిధిలో హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ సర్వేకు ఆదేశించింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి ఇంటిని యాప్‌లో మ్యాప్ చేసి, అందరి వివరాలు నమోదు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించింది. అయితే జనాభా లెక్కల రికార్డుల్లో ఉన్న వారు ఆయా ఇళ్లలో లేరు. ఇళ్లలో ఉన్న వాళ్ళు జనాభా లెక్కల రికార్డుల్లో లేరు. ప్రభుత్వం మూడు నెలల క్రితం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హౌస్‌హోల్డ్ సర్వేలో ఇలాంటి వింత అనుభవాలు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అనేకం వెలుగుచూస్తున్నాయి.

కష్టంగా గుర్తింపు

హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువ మంది పౌరుల జాడ తెలియడంలేదు. వారిని గుర్తించి సర్వే పూర్తి చేయడం సచివాలయ సిబ్బందికి కత్తిమీద సాములా మారింది. గుంటూరు, తెనాలి, పొన్నూరు, తాడేపల్లి, మంగళగిరి పట్టణాల్లో ఎక్కువగా సిటిజన్స్ మిస్సింగ్ ఉంది. గుంటూరు జిల్లాలో 1,17,168 మంది, పల్నాడు జిల్లాలో 91,693 మంది, బాపట్ల జిల్లాలో 10,906 మంది సిటిజన్స్ మిస్సింగ్ అని లెక్కలు చెబుతున్నాయి. వీరంతా ఇక్కడ జనాభా లెక్కల్లో నమోదై వేరే ప్రాంతంలో ఉండడంతో మిస్సింగ్ కింద చూపిస్తున్నారు.

ఇల్లు ఉంది మనుషులు లేరు..

సచివాలయాలను క్లస్టర్లుగా విభజించి హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌ను సిబ్బంది చేపట్టారు. మూడు నెలలుగా సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని ఇళ్లకు వెళ్తున్నా చాలాచోట్ల అసమగ్ర సమాచారం లభ్యమవుతోంది. ఉమ్మడి మూడు జిల్లాలో చాలా గృహాల్లో అసలు మనుషులు లేనట్లు తేలుతుంది. ఉద్యోగం, ఉపాధి నిమిత్తం ఇంటి యజమాని వేరే చోట ఉండడంతో మ్యాపింగ్ ప్రక్రియ ఆలస్యం అవుతుంది. మూడు నెలలుగా ఈ కసరత్తు జరుగుతున్నా ఇంతవరకు ఒక కొలిక్కి రాలేదు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలో ఇంకా చాలా గృహాలు

(మిగతా 6వ పేజీలో)

పెంచకపోగా.. కుదింపా?

- రైల్వే బోర్డు నిర్ణయంపై ఆందోళన
- దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో గుంటూరుకు నష్టం
- సరుకు రవాణాతోనే డివిజన్‌కు 64 శాతం ఆదాయం
- లోడింగ్ స్టేషన్లు దక్షిణ మధ్య రైల్వేలోకి వెళ్లేలా ప్రతిపాదనలు
- వాటిని ఆమోదిస్తే గుంటూరు రైల్వే డివిజన్ ఉనికికే ప్రమాదం
- నడికుడి - శ్రీకాళహస్తి రైలుమార్గం పూర్తి అయితేనే పునర్ వైభవం


గుంటూరు రైల్వే డివిజన్‌లో సరుకు రవాణా టెర్మినల్

గుంటూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో ఉన్న గుంటూరు రైల్వే డివిజన్‌కి కొత్త సమస్య వచ్చి పడింది. ప్రత్యామ్నాయంగా నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గం సంపూర్ణమైతేనే సరుకు రవాణ పెరగడానికి ఆస్కారం ఉంటుంది. అప్పటివరకు గుంటూరు డివిజన్ పరిధి కుదించుకుపోనుంది. పొరుగున ఉన్న విజయవాడ డివిజన్‌కు అదనంగా మోటుమర్రి సెక్షన్‌ని ఇచ్చిన రైల్వే బోర్డు గుంటూరు డివిజన్ పరిధిని పెంచకపోగా తగ్గించేందుకు అడుగులు వేస్తుండటంపై ఇక్కడి అధికారవర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఆదాయంలో సింహ భాగం సరుకు రవాణాపై ఆధారపడి

(మిగతా 6వ పేజీలో)

12 షాపులకు.. 159 దరఖాస్తులు

- గీత కార్మికుల మద్యం షాపులకు చివరి రోజు భారీ స్పందన

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)
గీత కార్మిక కులాలకు జిల్లాలో కేటాయించిన 12 మద్యం షాపులకు గడువు ముగిసిన శనివారానికి మొత్తం 159 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం వరకు మద్యం దుకాణాలకు ఆశావహుల నుంచి స్పందన అంతంతమాత్రంగానే ఉండడంతో చివరి రోజు వచ్చే దరఖాస్తులపైనే ఎక్సైజ్ విభాగం ఆశలు పెట్టుకుంది. ఈ పరిస్థితుల్లో శనివారం ఒక్క రోజే 102 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో మూడు చోట్ల సిండికేట్ మంతనాలు భారీగా జరగడంతో చివరి రోజు వరకు ఆ దుకాణాలకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య రెండింటికి ఒకటి, మరోదానికి రెండుగానే నమోదయ్యాయి. కానీ గడువు ముగిసే సరికి అక్కడ కూడా దరఖాస్తుల సంఖ్య పెరిగింది. పర్చూరు నియోజకవర్గ పరిధిలోని ఇంకొల్లులోని షాపనకు అత్యధికంగా 32 దరఖాస్తులు రాగా, అత్యల్పంగా 6 రేపల్లె రూరల్ పరిధిలోని మద్యం దుకాణానికి వచ్చాయి బాపట్ల పరిధిలోని మద్యం షాపునకు 28, రేపల్లె పట్టణం 12, రూరల్ 6, చుండూరు 7, అమర్తలూరు 9, నగరం 9, చీరాల 12, కారంచేడు 8, వేటపాలెం 21, ఇంకొల్లు 32, అద్దంకి రూరల్ 9, జె. పంగలూరు షాపునకు 9 దరఖాస్తులు వచ్చాయి

రేపు లాటరీ

దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తవడంతో వాటి డాక్యుమెంటేషన్‌పై ఆదివారం ఎక్సైజ్ సిబ్బంది కసరత్తు చేయనున్నారు. కలెక్టర్ వెంకటమురళి సమక్షంలో కలెక్టరేట్ వేదికగా సోమవారం లాటరీ ప్రక్రియ చేపట్టి షాపులను కేటాయించనున్నారు. దరఖాస్తుదారులందరినీ సోమవారం ఉదయం 7 గంటలకల్లా కలెక్టరేట్‌కు చేరుకోవాలని ఈఎస్ దేవదత్తు శనివారం ఓ ప్రకటనలో కోరారు.

బెల్ట్‌పై ఉక్కుపాదం

- ఎక్సైజ్ అధికారి దేవదత్ హెచ్చరిక

వేమూరు: అనధికార బెల్ట్ దుకాణాల నిర్వహణదారులపై ఉక్కుపాదం మోపాలని ఎక్సైజ్ జిల్లా అధికారి జి.దేవదత్ తెలిపారు. శనివారం వేమూరు చావలి మద్యం దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు గొలుసు దుకాణాలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని దుకాణదారులను హెచ్చరించారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయం సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా తీసుకునే చర్యల గురించి దుకాణదారులకు వివరించాలన్నారు. కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణాల టెండర్లదారులకు నిబంధనల గురించి తెలియపరచాలన్నారు. ఆయనతో పాటు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, సీఐ రవి, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.


చావలి మద్యం దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి

సమష్టిగా తిరునాళ్లను విజయవంతం చేద్దాం

- అధికారులు, ప్రజాప్రతినిధులతో మంత్రి గొట్టిపాటి
- కోటప్పకొండలో ఏర్పాట్లు పరిశీలన

కోటప్పకొండ(నరసరావుపేట రూరల్), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండలో నిర్వహించే తిరునాళ్ల మహోత్సవాన్ని సమష్టి కృషితో విజయవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజా ప్రతినిధులు, అధికారులకు సూచించారు. కోటప్ప కొండలో తిరునాళ్ల ఏర్పాట్లను మంత్రి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లా రావు, డాక్టర్ చదలవాడ అరవిందబాబులతో కలిసి శనివారం పరిశీలించారు. కాలింది మడుగు, పర్యాటక కేంద్రం, ఫుడ్ కోర్టు, ఘాట్ రోడ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తిరునాళ్లకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. తిరునాళ్ల ఏర్పాట్లపై వైసీపీ నేతలు లేనిపోని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. నరసరావు పేట ఎంపీ మాట్లాడుతూ తిరునాళ్లలో ట్రాఫిక్, శానిటేషన్ సమస్య ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ భక్తుల మనోభావాలకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తిరునాళ్లలో సీసీ కెమేరాలతో నిఘా ఉంటుందన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, అరవిందబాబు



పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌ను అందిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు

ఆలపాటికి ఘన విజయాన్ని అందించాలి

మాజీ మంత్రి ఆనందబాబు

చీరాలటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు తిరుగులేని విజయాన్ని అందించాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎన్నికల ప్రచారాన్ని శనివారం చీరాల వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో నిర్వహించారు. ఈక్రమంలో ఉపాధ్యాయులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, పట్టభద్రుల ప్రత్యేకంగా కలిసి ఓటును అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలుపునకు సహకరించాలని కోరారు. అలాగే కార్యక్రమంలో హాజరయిన వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌ను అందజేశారు.

యూఎన్ పోర్టల్‌లో లబ్ధిదారుల పేర్లు



శింగరకొండపాలెంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ మనోజ్ ప్రద్యుమ్న

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : వ్యాధి నిరోధక టీకాలు, ఇతర ఆరోగ్య సేవలు పొందుతున్న లబ్ధిదారులందరినీ సంబంధిత యూఎన్ పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల ఇన్‌చార్జి అధికారి డాక్టర్ మనోజ్ ప్రద్యుమ్న ఆదేశించారు. శనివారం మండలంలోని మోదేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని శింగరకొండపాలెం సచివాలయంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యాక్సిన్స్ కొన్ని కొరతగా ఉందన్నారు. అవి వచ్చే బుధవారం వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం నాటికి పూర్తిగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ నెల 10వ తేదీన జరుగు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. మోదేపల్లి పీహెచ్‌సీ పరిధిలో 4283 మందికి ఆల్‌బెండా జోల్ మాత్రలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని మోదేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీ హర్ష తెలియజేశారు. ఇప్పటికే అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రలను పంపించడం జరిగిందని తెలిపారు. ఆయన వెంట ఎంపీహెచ్ఈవో ఏ.నాగేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

విజయవంతంగా ముగిసిన వర్క్‌షాప్



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ప్రతినిధులు

చీరాలటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గత రెండు రోజులుగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు నిర్వహిస్తున్న వర్క్‌షాపు శనివారంతో ముగిసింది. ఈసందర్భంగా కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ప్రిన్సిపాల్ డా.కె.జగదీష్ మాట్లాడుతూ ఆధునిక రంగంలో ఉన్నతంగా రాణించాలంటే శిక్షణ దోహదపడతాయని వివరించారు. కార్యక్రమంలో డీన్‌లు డా.శ్రీహరి, డా.రవీంద్రనాథ్‌చౌదరి, ప్రొఫెసర్ నికమర్, డా.కిరణ్‌కుమార్, విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- స్నేహితుడిని రైల్వే స్టేషన్‌లో దింపేందుకు వెళ్తుండగా ఘటన



దానియేల్

ఈపూరుపాలెం(చీరాలటౌన్), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : అరగంటలో వస్తానమ్మా అంటూ ఇంటి నుంచి స్నేహితుడిని స్టేషన్‌లో దింపేందుకు వెళ్లిన ఐటీసీ కార్మికుడు రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆ కుటుంబాలలో విషాదం అలుముకుంది. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల మండలం స్టూవర్టుపురం పెద్ద గ్యాంగుకు చెందిన దాసరి దానియేల్ ప్రసాద్(45) ఐటీసీ కార్మికుడు. ఇతనికి భార్య ఆశాజ్యోతి, ఇద్దరు కుమార్తెలు సంతానం. ఈ విధంగా ఎంతో ఆనందంగా జీవించే వీరి కుటుంబంలో రోడ్డు ప్రమాదంతో శోకసంద్రంలో మునిగింది. చెన్నైకు చెందిన కిరణ్‌ను చీరాల రైల్వే స్టేషన్‌లో దింపేందుకు చీరాలకు చెందిన విజయ్‌తో (ముగ్గురు స్నేహితులు) ఒకే బండిపై చీరాలకు వెళుతున్నారు. ఈనేపథ్యంలో ఈపూరుపాలెం బాయ్స్ హైస్కూల్ సమీపంలో ఆగి ఉన్న గడ్డి ట్రాక్టర్‌ను వేగంగా ఢీకొన్నారు. దీంతో దానియేల్ ప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందగా, మిగిలిన ఇద్దరికి తీవ్రగాయాలై పరిస్థితి విషమంగా ఉంది. దీంతో వారిని గుంటూరుకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

పాపాయిపాలెం రోడ్డులో..



నరసింహారావు

వేటపాలెం(చీరాలటౌన్), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, డెలివరీ బాయ్‌కి గాయాలయ్యాయి. అందిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పాపరాజుతోటకు చెందిన లంకోతుల నరసింహారావు (60) వాడరేవులోని సముద్రతీరంలో కోస్టల్ ప్యారడైజ్ నడుపుతున్నారు. శనివారం రాత్రి డ్యూటీ నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి వెళ్లారు. అయితే పాపాయిపాలెం రోడ్డులోని ఫార్మసీ కళాశాల సమీపంలో బలమైన రక్త గాయాలతో మృతి చెంది పడి ఉన్నారు. అది గ్రహించని ఓ డెలివరీ బాయ్ ద్విచక్ర వాహనంపై వెళుతూ అక్కడ పడిఉన్న ద్విచక్ర వాహనానికి తగిలి స్వల్ప గాయాల బారిన పడ్డాడు. అయితే సమాచారం అందుకున్న ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు పోస్ట్‌మార్టంకు తరలించారు. నరసింహారావుకే భార్య నాగేశ్వరమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి ఉంటుందని బంధువులు ఆరోపిస్తున్నారు. కాగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లీబిడ్డ ఆరోగ్యం.. దస్త్రాలకే పరిమితం

- ఏళ్లు గడుస్తున్నా అందని మాతృవందన సాయం
- ఎదురు చూస్తున్న తల్లులు
- వేలల్లోకి చేరిన అర్హుల సంఖ్య

చీరాలటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల జిల్లా వ్యాప్తంగా తల్లీబిడ్డల ఆరోగ్యం సంబంధించిన కార్యాలయాల గదులకే పరిమితమైంది. ఏళ్లు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మాతృవందన యోజన సాయం అందక అర్హులు కునారిల్లుతున్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి పౌష్టికాహారం లోపం ఏర్పడితే తల్లీబిడ్డకు క్షేమం కాదు. అంతేకాకుండా ఏడాదిలోపు పోషకాలు సక్రమంగా అందకుంటే ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఆటువంటి సమస్యలు లేకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను, కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. తల్లీబిడ్డ ఆరోగ్య భద్రతకు ప్రధానమంత్రి మాతృవందన యోజన (పీఎంఎంవీవై), జనని సురక్ష యోజన (జేఎస్‌వై), సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ), జననీ శిశు సురక్ష వంటి కార్యక్రమాలు గతంలోనే రూపొందించాయి. అలాగే ఇద్దరు ఆడ పిల్లలకు జన్మనిస్తే ఇద్దరికి పథకం అందుతుంది. లేకుంటే ఒక్కరికి మాత్రమే అర్హత సాధించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ కార్యక్రమాలు నీరుగారాయి. ప్రచారార్భాటాలే తప్ప క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోలేదు. దీంతో పేద మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈసంఖ్య వేలల్లోకి చేరి తల్లీబిడ్డల ఆరోగ్య భద్రత దస్త్రాలకే పరిమితమైంది.

పథకం వివరాలు

మొదటిసారి గర్భం దాల్చిన మహిళ ఆరోగ్య భద్రతకు రూ.5వేలు అందించాలనే సంకల్పంతో ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. గర్భిణి ఆరోగ్య కేంద్రం లేదా అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకుంటే ముందుగా రూ.వెయ్యి, ఆరు నెలలు తరువాత రూ.2వేలు, బిడ్డ జన్మించిన తరువాత ఆరు మాసాల పాటు సక్రమంగా టీకాలు అందిస్తే రూ.2 వేలు అందించే విధంగా ఈ పథకాన్ని రూపొందించారు. అది బాగానే ఉన్నా, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాలు అమలు నత్తనడకన సాగాయి. దీంతో సంబంధిత కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్‌ల సంఖ్య వేలకు చేరింది. నగదు అందక తల్లులు వారి బిడ్డలకు పౌష్టికాహారం అందించేందుకు తిప్పలు పడుతున్నారు. ఇరువురు బలహీన పడుతున్నారు.

డీఎంహెచ్‌వో వివరణ

దీనిపై డీఎంహెచ్‌వో విజయమ్మ వివరణిస్తూ.. గర్భిణుల డేటాను నమోదు చేసిన తర్వాత ఉన్నత శాఖకు మూడు దఫాలు అప్‌డేట్ చేస్తాం. నెలల తర బడి పథకం తాలూకా నగదురాని లబ్ధిదారులు ఆరోగ్య సిబ్బందిని కలిసి మరోసారి డేటాను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుది. తర్వాత కొద్ది రోజులకు నగదు జమ అవుతుంది.

పేద మహిళకు ప్రయోజనం



తొలిసూరి కాన్పు జరిగి మూడేళ్లు అవుతుంది. నేటికీ పైసా కూడా అందలేదు. ఇటువంటి సమయాల్లో నగదు అందకుంటే పథకం ఉన్నా ప్రయోజనం ఉండదు. ఈ ప్రభుత్వమైనా సకాలంలో నగదు అందించే విధంగా కృషి చేయాలి. పేద మహిళలకు ఇలాంటి పథకాలతో ప్రయోజనం

- బత్తుల రాణి, అర్హురాలు

నాలుగేళ్లయినా డబ్బులు రాలేదు



మొదటి కాన్పు జరిగి నాలుగేళ్లయింది. రెండో కాన్పు జరిగి రెండేళ్లయింది. నేటికీ డబ్బులు నా ఖాతాలో జమ కాలేదు. అయినా పట్టించుకున్న వారే లేరు. పథకాల అమలులో సమస్యలు ఏర్పడితే పేదలకు అన్యాయం జరుగుతుంది. అధికారులు వెంటనే సమస్య పరిష్కరించి పథకం అమలుకు కృషి చేయాలి.

- వీసా లావణ్య, అర్హురాలు

సముద్ర తాబేళ్ల సంరక్షణకు సమన్వయంతో పనిచేయాలి

పీసీసీఎఫ్ ఏకే నాయక్



సముద్ర తాబేళ్ల సంరక్షణకు సంబంధించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న పీసీసీఎఫ్ నాయక్ పక్కనే డీఎఫ్‌వోలు

నెల్లూరు(వ్యవసాయం), ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): సముద్ర తాబేళ్ల సంరక్షణకు అన్నీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(పీసీసీఎఫ్) ఏకే నాయక్ పేర్కొన్నారు. అటవీశాఖ, ట్రీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు రూరల్ మండలం గొలగమూడి రోడ్డులోని వీపీఆర్ కన్వెన్షన్‌లో సముద్ర తాబేళ్ల సంరక్షణపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సముద్ర జలాలను శుభ్రపరచడంలో తాబేళ్ల పాత్ర ఎంతో కీలమని చెప్పారు. వందల సంవత్సరాలు జీవించే తాబేళ్లు మానవుడి తప్పిదాల కారణంగా మృత్యువాత పడుతున్నాయన్నారు. ముఖ్యంగా మరబోట్ల కారణంగా చనిపోతున్నాయని తెలిపారు. అదేవిధంగా చేపలు కోసం వినియోగించే కొన్ని వలల కారణంగా కూడా అధికంగా మృత్యువాత పడుతున్నాయన్నారు. సముద్రంలో 8 నాటికల్ మైళ్ల అవతల మరబోట్లతో చేపలవేట సాగించాలని చట్టాలు చెబుతున్నా, వాటిని కొంతమంది మత్స్యకారులు పాటించడం లేదని చెప్పారు. వీటిపై ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలియజేశారు. తాబేళ్ల గుడ్లను కూడా అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్న హేచరీలలో 48రోజుల పాటు సంరక్షించి ఆతరువాత పిల్లలను సముద్ర జలాల్లో వదులుతున్నామని వివరించారు. మత్స్యశాఖ, కోస్ట్‌గార్డు, మెరైన్ పోలీసులతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా తాబేళ్ల సంరక్షణకు కృషి చేయాలని ఆయన తెలియజేశారు. తాబేళ్ల సంరక్షణకు అవసరమైన అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈసమావేశంలో గుంటూరు, తిరుపతి అటవీశాఖ కన్జర్వేటర్లు రాజు, సెల్వంలతోపాటు నెల్లూరు, సూళ్లూరుపేట, ప్రకాశం, బాపట్ల డీఎఫ్‌వోలు మహబూబ్‌బాషా, హారిక, వినోద్, వేమయ్య, నెల్లూరు రేంజ్ ఆఫీసర్ మాల్యాద్రితోపాటు మత్స్యశాఖ, ఇండియన్ కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసులు, మత్స్యకారులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ శకుంతల

మూలికలు, మందులతో ఆరోగ్యం

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి ప్రసాదించిన ఆయుర్వేద మూలికలు, మందులతో ఆరోగ్య ప్రయోజనాలు పొంది అందరూ ఆయుష్మంతులు కావాలని చీమకుర్తి ప్రభుత్వ వైద్యశాల ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.శకుంతల అన్నారు. సంతనూతలపాడు ఆయుర్వేద వైద్యశాల వైద్య నిపుణుడు డాక్టర్ డాక్టర్ ఏ.కరుణాకర్‌రావు మాట్లాడుతూ మన పూర్వీకులు ఆ యుర్వేదం ద్వారా 100 సంవత్సరాలకు పైగా ఆరోగ్య వంతులుగా ఉన్నారని, నేటి పరిస్థితులలో వయస్సుతో సంబంధం లేకుండా అనేక అనారోగ్య రుగ్మతలతో బాధపడుతున్నారని, నివారణకు ఆయుర్వేదంలో పూర్తి స్థాయిలో పరిష్కారం ఉందన్నారు. శనివారం అద్దంకిలోని నంబూరివారిపాలెంలో ఐఈఈఆర్‌డీ స్వచ్ఛంద సేవా సంస్థ, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శకుంతలతో పాటు, 110మంది రోగులను పరిక్షించి ఉచితంగా ఆయుర్వేద మందులను అందజేశారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ బి.కిరణ్ చంద్ పాల్గొన్నారు.

సాగు సంక్షోభం

- తగ్గిన దిగుబడులు దిగజారిన ధరలు
- ప్రధాన పంటలపై తీవ్ర ప్రభావం
- తెగుళ్లు, పురుగుల దాడి
- అతివృష్టి, అనావృష్టి ప్రభావం
- రైతులకు కోలుకోలేని దెబ్బ
- రూ.1200 కోట్ల మేర రాబడి కోల్పోయిన సాగుదారులు



జిల్లా రైతాంగానికి ఈ ఏడాది అంతగా కలిసిరాలేదు. ఒకవైపు అతివృష్టి, అనావృష్టి, మరోవైపు తెగుళ్లు, పురుగులు పంటలను తీవ్రంగా దెబ్బతీశాయి. ప్రధాన పంటలైన మిర్చి, శనగ, వరి, కంది, మినుము, పత్తి పంటలలో ఏ ఒక్కటి కూడా సాధారణ విస్తీర్ణంలో సాగుకు నోచుకోలేదు. పైగా సాగైన పంటలు కూడా దారుణంగా దెబ్బతిన్నాయి. మిర్చిపై నల్లిపురుగు, ఆకుముడత తెగుళ్లు సోకి, పత్తిపై గులాబి రంగు పురుగు ఆశించి తీవ్రంగా నష్టం చేయగా విభిన్న వాతావరణ పరిస్థితులతో కంది, శనగ, వరి దెబ్బతిన్నాయి. మినుము, అలసంద వంటి పంటలు దాదాపు తుడిచి పెట్టుకుపోయాయి. లక్షలాది క్వింటాళ్ల పంట ఉత్పత్తికి గండి పడింది. మరోవైపు ఏ ఒక్క పంట ఉత్పత్తులకు ధరలు సరిలేవు. ఇంచుమించు అన్ని పంటల ధరలు గణనీయంగా తగ్గిపోయాయి. ఇలా ఒకవైపు పంట ఉత్పత్తులు, దిగుబడులు తగ్గి మరోవైపు ధరలు దిగజారి సుమారు రూ.1,200 కోట్లకుపైగా జిల్లా రైతులు కోల్పోయారు.

ఒంగోలు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో సాగు సంక్షోభం నెలకొంది. కీలకమైన జూలై, నవంబరు నెలల్లో అనావృష్టి, డిసెంబరులో ఎన్నడూ లేనంతగా అతివృష్టి పైర్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీని వల్ల ప్రధాన పంటలు సగం విస్తీర్ణం మించి సాగుకు నోచుకోకపోగా సాగైన పంటలపై కూడా తెగుళ్లు, పురుగుల దాడి పెరిగింది. ఒక్క పొగాకు పంట మినహా ఇతర పంటలు సాధారణ విస్తీర్ణంలో సాగు జరిగిన దాఖలాలు లేకపోగా పొగాకు పంట మార్కెట్‌కు మరికొంత సమయం ఉండగా ఇతర పంట ఉత్పత్తులు ఇళ్లకు చేరుతున్నాయి. అలా ప్రస్తుతం ఇళ్లకు చేరుకున్న, మరికొద్దిరోజుల్లో చేరే అవకాశం ఉన్న కంది, పత్తి, వరి, శనగ, మినుము, అలసంద, మిర్చి ఇలా ఏ పంట పరిస్థితి చూసినా వాటి ద్వారా రావాల్సిన రాబడిని రైతాంగం కోల్పోక తప్పని పరిస్థితి కనిపిస్తుంది. పలు పంటలలో పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు.

మిర్చిని ముంచిన తెగుళ్లు

జిల్లాలో ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో కలిపి 66వేల ఎకరాలలో మిర్చి పంట సాగైంది. ఎకరాకు సగటున రూ.2లక్షల వరకు ఖర్చుచేశారు. సీజన్ బాగుంటే కనీసం 20 క్వింటాళ్ల దిగుబడి ఉంటుంది. గతంలో లభించిన ధరలు పరిశీలిస్తే సగటున క్వింటాకు రూ.15వేల వరకు ఉంది. ఆ ప్రకారం ఎకరాకు మూడు లక్షల రాబడి ఉంటుంది. ఖర్చులు పోను నికరంగా లక్ష మిగులుతుంది. అలాంటిది ఈ ఏడాది మిర్చిపై తెగుళ్ల, పురుగులు తీవ్రంగా దాడిచేశాయి. ఆకుముడత, నల్లి పురుగుతో మొక్కలు గిడసబారాయి. రైతులు చెప్తున్న ప్రకారం ఈ ఏడాది ఎకరాకు 10 క్వింటాళ్లు మించి వచ్చే అవకాశం లేదు. ధర కూడా క్వింటా రూ.10వేలు మించి లేదు. ఆ ప్రకారం ఎకరాకు రూ.లక్ష పెట్టుబడిని, మరో రూ.లక్ష రాబడిని వెరసి రూ.2లక్షలు వంతున రైతులు కోల్పోనున్నారు. అంటే సాగైన 66వేల ఎకరాలకు దాదాపు రూ.66 కోట్లు పెట్టుబడులు, మరో రూ.66కోట్లు మేర రాబడి వెరసి రూ.132 కోట్ల మేర రైతులు కోల్పోయారు.

మినుము, అలసంద మిగిలేదేం లేదు

మినుము పంట ప్రధానంగా రబీలో వేస్తారు. అలా ఈ సీజన్‌లో 28వేల ఎకరాలలో సాగైంది. ఎకరాకు సగటున నాలుగు క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటా రూ.10వేల వరకు ఉంటుంది. అయితే ఈ ఏడాది డిసెంబరులో కురిసిన వర్షం మినుము పంటను దెబ్బతీసింది. ఇంచుమించు మొత్తం విస్తీర్ణంలో దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. సాధారణంగా ఎకరాకు రూ.40వేలు రాబడి ఉంటే ఖర్చు రూ.15వేలు పోనే రూ.25వేల వరకు మిగులు ఉంటుంది. అయితే పంట మొత్తం పోవడంతో 28వేల ఎకరాలకు రావాల్సిన రూ.110కోట్లకుపైగా రైతులు కోల్పోయారు. కనీసం పెట్టుబడులు కూడా వచ్చిన పరిస్థితి లేదు. ఇటీవల కాలంలో అలసంద సాగు కూడా పెరగ్గా ఆ పంట కూడా దెబ్బతింది. దాదాపు 17వేల ఎకరాలలో ఆ పంట సాగు కాగా అంతా వర్షాలకు దెబ్బతిని దాదాపు రూ.40కోట్ల మేర రైతులు కోల్పోయారు.

శనగకు కలిసిరాని కాలం

రబీలో అధిక విస్తీర్ణంలో సాగు చేసే శనగ పంట కూడా అదే పరిస్థితి. సాధారణంగా లక్షా 20వేల ఎకరాలలో ఈ పంట సాగు చేస్తారు. అలాంటిది ఈ ఏడాది వాతావరణం అనుకూలించకపోవడంతో 55వేల ఎకరాలలో మాత్రమే సాగైంది. అందులోనూ సగానికి సగం దిగుబడులు తగ్గే పరిస్థితి కనిపిస్తోంది. సాధారణంగా ఎకరాకు 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది, క్వింటా రూ.6వేల ప్రకారం చూసినా రూ.45వేల నుంచి రూ.50వేల రాబడి ఉంటుంది. ఖర్చు రూ.20వేలు కావడంతో మరో రూ.25వేల వరకు మిగులుతాయి. అలాంటిది వాతావరణం సరిలేక సాగు జాప్యం జరగడంతోపాటు ఎండల తీవ్రత పెరిగింది. ఫలితంగా సగం కూడా దిగుబడులు వచ్చే అవకాశం లేకపోగా దాదాపు రూ.125కోట్ల మేర రైతులు నష్టపోయే పరిస్థితి కనిపిస్తుంది.

పత్తిపై పురుగు దాడి

జిల్లాలో సుమారు 75వేల ఎకరాలలో పత్తి పంట సాగైంది. వర్షాలకు కొంత దెబ్బతిని పోగా గులాబి రంగు పురుగు ధాటికి మిగిలిన విస్తీర్ణంలోనూ దిగుబడులు తగ్గిపోయాయి. ఎకరాకు సగటున రూ.50వేల వరకు ఖర్చు అవుతుంది. సగటున 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటా రూ10వేల ధర ఉంటే లక్ష రాబడి ఉండి సగం మిగులుతాయి. అలాంటిది ఈ ఏడాది ఆరు క్వింటాళ్లు మించి దిగుబడి లేకపోగా ధర కూడా క్వింటా రూ.6వేలు మించి లేదు. దీంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేకపోగా ఆ పంట ద్వారా రావాల్సిన సుమారు రూ.300 కోట్ల మేర రైతులు కోల్పోయారు.

కంది పూర్తిగా పోయింది

రాష్ట్రంలో అత్యధికంగా జిల్లాలో కంది పంట సాగు చేస్తారు. పూర్తిగా ఖరీఫ్ పంట అయిన కంది సాధారణ విస్తీర్ణం సుమారు 2.50లక్షల ఎకరాలు కాగా ఈ ఏడాది లక్షా 75వేల ఎకరాల్లో సాగు చేశారు. అయితే బాగా ఎదిగే దశలో నవంబరులో అనావృష్టి, పూత, పిందె బాగా ఉండే డిసెంబరులో అతివృష్టితో పైరు తీవ్రంగా దెబ్బతినిపోయింది. సాధారణంగా ఎకరాకు ఐదు క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటా రూ.8వేలు ధర ఉన్నా రూ.40వేల రాబడి వస్తుంది. ఖర్చులు రూ.15వేలు పోయినా ఎకరాకు రూ.25వేల వరకు రాబడి ఉంటుంది. అయితే ఈ ఏడాది రెండు, మూడు క్వింటాళ్లు కూడా వచ్చే అవకాశం కనిపించపోతుండగా ధర కూడా రూ.6వేలు మించి లేదు. ఆ రకంగా జిల్లాలోని కంది రైతులు ఎకరాకు సగటున రూ.25వేలు వంతున సుమారు రూ.450 కోట్ల మేర రాబడిని కోల్పోయారు.

వరిపై ఆసక్తి చూపని రైతులు

వరి పంట కూడా ప్రధానమైనదే. ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ సాగు చేస్తారు. అలా ఈ ఏడాది సుమారు 54వేల ఎకరాలలో సాగు చేశారు. నిజానికి ఈ పంట దాదాపు లక్ష ఎకరాల్లో సాగుకావాలి. అయితే లాభసాటిగా లేకపోవడంతో రైతులు పెద్దగా ఆసక్తిచూపక విస్తీర్ణం తగ్గింది. సాధారణంగా ఎకరాకు సగటున 30 క్వింటాళ్లు దిగుబడి వస్తోంది. క్వింటా రూ.1,600 వరకు ధర ఉంటే రూ.50వేల వరకు వస్తాయి. కాని చాలా చోట్ల దిగుబడితో 20 క్వింటాళ్లు మించి వచ్చే పరిస్థితి కనిపించకపోతుండగా ధరలు కూడా అంత ఆశాజనకంగా లేవు. అలా దిగుబడి తగ్గి, ధరలు లేక దాదాపు రూ.90కోట్లకుపైగా రైతులు కోల్పోయారు.

పెంచకపోగా.. కుదింపా?

(5వ పేజీ తరువాయి)

రైళ్లు, సండ్రీస్ ద్వారా వచ్చే ఆదాయం పైనే ఆధార పడక తప్పని పరిస్థితి నెలకొంటున్నది. గుంటూరు రైల్వే డివిజన్‌కి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు నెలాఖరు వరకు రూ.466.21 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో ప్రయాణికుల టిక్కెట్ చార్జీల రూపంలో రూ.171.55 కోట్లు వస్తే 2.77 మెట్రిక్ టన్నుల సరుకు రవాణాకు రూ.299 కోట్ల ఆదాయం వచ్చింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే 64.1 శాతం ఆదాయం సరుకు రవాణా ద్వారానే గుంటూరు రైల్వే డివిజన్‌కు వచ్చింది. జొన్న, డెక్కన్ సిమెంట్స్ నుంచి క్లింకర్, సిమెంట్ లోడింగ్ నిలిచిపోయినా ఈ ఆదాయాన్ని ఆర్జించింది. సండ్రీస్ రూపంలో రూ.16.87 కోట్లు వచ్చింది.

తెలంగాణ పరిధిలోనే లోడింగ్ స్టేషన్లు..

ఇప్పటి వరకు గుంటూరు డివిజన్ పరిధిలో మేజర్ లోడింగ్ స్టేషన్లుగా చిట్యాల, నల్గొండ, మిర్యాలగూడ, విష్ణుపురం, నడికుడి ఉన్నాయి. పొందుగుల, రెడ్డిపాలెం గూడ్స్ షెడ్డు, నరసరావుపేట, నంద్యాల, జాన్‌పహాడద్, నల్లపాడు(ఆర్ఎంసీ), శావల్యాపురం(ఆర్ఎంసీ), వినుకొండ, దొనకొండలోనూ ఫుల్ రేక్ లోడింగ్‌కు అవకాశం ఉన్నది. అయితే వీటిలో సరుకు దిగుమతి తప్ప బయటకు వెళ్లేది చాలా తక్కువ. ఇవికాక విష్ణుపురంలో ఇండియా సిమెంట్స్ సైడింగ్, జాన్‌పహాడ్‌లో పెన్నా సిమెంట్స్ సైడింగ్, డెక్కన్ సిమెంట్ సైడింగ్‌లున్నాయి. నల్గొండ, మిర్యాలగూడలో ఎఫ్‌సీ, మిర్యాలగూడలో మ్యాట్రిక్స్ వేర్‌హౌసింగ్ సైడింగ్స్ ఉన్నాయి. ప్రైవేటు ఫ్రైట్ టెర్మినల్ కూడా ఒకటి ఉన్నది. కంటైనర్ రైల్ టెర్మినల్ గుంటూరులో ఉన్నది. వీటిని పరిగణనలోకి తీసుకుంటే సరుకు రవాణా జరిగే ప్రదేశాలన్నీ తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయి. కొత్తగా విష్ణుపురం వద్ద యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు దిగుమతి అధికంగా జరుగుతున్నది. ఇప్పుడు సరుకు రవాణా వచ్చే సెక్షన్ మొత్తాన్ని దక్షిణ మధ్య రైల్వేలోనే కొనసాగిస్తూ సికింద్రాబాద్ డివిజన్‌లో చేర్చడానికి ప్రతిపాదనలు వెళ్లాయి. ఇదే జరిగితే ఇక గుంటూరు డివిజన్‌కు మిగిలేది నడికుడిలో చెట్టినాడ్ సిమెంట్స్ క్లింకర్ లోడింగ్ మాత్రమే. దాని వల్ల ప్రస్తుతం కోల్పోబోతోన్న ఆదాయంలో 10 శాతం కూడా భర్తీ కాదు. ఇక ప్రత్యామ్నాయంగా నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గం ద్వారా సరుకు రవాణాని పెంచుకోవాలి. అది జరగాలంటే ఈ రైలు మార్గం పూర్తి కావాలి. ప్రస్తుతం భూసేకరణ సమస్యని ఈ రైలు మార్గం ఎదుర్కొంటున్నది. ఒకవేళ ఇది పూర్తి అయితే నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్టుకు కనెక్టివిటి వస్తుంది. అప్పుడు ఆదాయం పెరగడానికి అవకాశం ఉంటుంది. అలానే మిర్చి రవాణా విషయంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలి. అప్పుడే లోటు భర్తీ జరిగి డివిజన్‌కి పూర్వవైభవం వస్తుంది.

వారెక్కడ?

(5వ పేజీ తరువాయి)

మ్యాపింగ్‌కు దూరంగానే ఉన్నాయి.

ఓటీపీ చెప్పకపోవడంతో జాప్యం

సర్వే ప్రక్రియలో ఇంటి యజమాని ఫొటో, బయో మెట్రిక్, ఓటీపీ ద్వారా వివరాలు ఖరారు చేయాలి. మనిషి అందుబాటులో లేకపోయినా మ్యాపింగ్ చేయవచ్చు. మ్యాపింగ్‌కు మనిషి దగ్గర ఉండాల్సిన పనిలేదు. వారెక్కడ ఉంటున్నా ఓటీపీ చెబితే సచివాలయ సిబ్బంది మ్యాప్ చేస్తారు. కానీ సైబర్ నేరాలు మీద ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో సచివాలయ సిబ్బంది అని చెప్పినా అంత తేలికగా ఓటీపీ చెప్పడం లేదు. దానివల్ల హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ ప్రక్రియలో జాప్యం జరుగుతుంది. ఓటీపీ వ్యవహారంలో ఎదురౌతున్న అనుభవాలను జిల్లా అధికారులు రాష్ట్ర అధికారులకు నివేదించడంతో యాప్‌లో మార్పులకు శ్రీకారం చుట్టారు.

మరో 15 రోజులు గడువు

హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌పై అధికారులు చాలా సీరియస్‌గా ఉన్నారు. మరో 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర అధికారులు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సర్వే పూర్తి కావడానికి వీలుగా యాప్‌లో మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. తాజా అప్‌డేట్ ప్రకారం ఇంటి దగ్గరకు వెళ్లి యజమాని వివరాలు సరిచూసుకుని సిబ్బంది యాప్‌లో ఎస్ అని కొడితే సర్వే పూర్తి అవుతుంది. ఈ సర్వేలో లేని వారికి ఆ సచివాలయ పరిధిలో ప్రభుత్వ పథకాలు పొందే అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు. కాబట్టి పౌరులు కూడా బాధ్యతగా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ సర్వేలో పాల్గొనాలని అధికారులు సూచిస్తున్నారు.

12న మండల సర్వసభ్య సమావేశం

యద్దనపూడి,(మార్టూరు)ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : యద్దనపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 12వతేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ శనివారం ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

నేడు మంత్రి రవికుమార్ పర్యటన వివరాలు

అద్దంకి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. ఉదయం 9-30 గంటలకు చీరాల, 11 గంటలకు యద్దనపూడి, మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులోని జిల్లా పరిషత్ సమావేశం హాల్‌లో జరిగే కార్యక్రమాలకు హాజరుకానున్నారు.

11న హుండీల లెక్కింపు

అద్దంకి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ లోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో హుండీల కానుకల లెక్కింపు ఈ నెల 11వ తేదీన జరుగుతుందని ఈవో కోటిరెడ్డి తెలిపారు. హుండీల కానుల లెక్కింపులో పాల్గొనేందుకు ఆసక్తిగల భక్తులు రావచ్చని తెలిపారు.

వంగ ధరలు పతనం

- గత నెలలో 10కేజీల వంకాయలు రూ.400, నేడు రూ.50
- లబోదిబోమంటున్న రైతులు
- ముదిరిన కాయలను కోసి పారబోస్తున్న సాగుదారులు



వైదనలో సాగులో ఉన్న వంగ తోట



ధర లేక ముదిరిన వంకాయలను కోసి రోడ్డు పక్కన పడేసిన రైతులు

బల్లికురవ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : వంగ ధరలు ఒక్క సారిగా పతనమయ్యాయి. గత నెలలో పది కేజీలు రూ.400 పలికిన వంకాయలు ఇప్పుడు పది కేజీలు రూ.50 పలుకుతున్నాయి. దీంతో రైతులు అమ్మకాలకు తీసుకువెళితే కోత కూలి కూడా రావచ్చిం లేదని రైతులు లబోదిబో మంటున్నారు. కొందరు రైతులు ముందు ముందు ధర వస్తుందన్న ఆశతో ముదిరి పోయిన వంకాయలను కోసి రోడ్ల వెంబడి పారబోస్తున్నారు. నెలరోజుల వ్యత్యాసంలోనే ధరలు ఇలా తగ్గడంతో వంగ సాగు చేసిన రైతులు దిగాలుగా ఉన్నారు.

బల్లికురవ మండలంలోని వైదన, కొప్పెరపాడు, ఎస్ఎల్‌గుడిపాడు, కొణిదెన, అంబడిపూడి, కొత్తపాలెం, గుంటుపల్లి, గంగపాలెం, కొప్పెరపాలెం తదితర గ్రామాలలో రైతులు బోరు బావుల నీటి ద్వారా వంకాయలను సాగు చేశారు. మెదట్లో వంకాయల ధరలు అకాశాన ఉండడంతో గత ఏడాది మాదిరి ఈ ఏడాది కూడా ధర ఉంటుందని రైతులు ఎంతో ఆశ పడ్డారు. గత నెల మెదట్లో పది కేజీల వంకాయులు నాలుగు వందల నుంచి అయిదు వందల వరకు అమ్మకాలు జరిగాయి. ఈ నెల మెదటి నుంచే పది కేజీల వంకాయల ధర రూ.50 పలుకుతోంది. బహిరంగ మార్కెట్‌లో గత నెలలో కేజీ రూ.60 పలకగా ఇప్పుడు రూ.15కి అమ్మకాలు జరుగుతున్నాయి. రైతులకు కోత కూలి బాడుగ కూడా చేతికి రావడం లేదని రైతులు తెలిపారు. వైదన గ్రామంలో వంగ సాగు చేసిన రైతులు కొందరు ధర లేక కొద్దిరోజులకు ధర వస్తుందని ఎదురుచూసి చివరకు వంకాయలు ముదిరిపోవడంతో వాటిని కోసి అద్దంకి నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి పక్కన పారబోస్తున్నారు. కొందరు రైతులు హైదరాబాద్ మార్కెట్‌కు వంకాయలను తీసుకు వెళుతున్నారు. అక్కడ పది కేజీలు రూ.150 వరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు అంటున్నారు. అక్కడకు వెళ్లిన రైతులకు బాడుగ పోను చేతికి ఒక్క రుపాయి కూడా మిగలడం లేదని కొందరు అంటున్నారు. ఎప్పుడు కూరగాయల ధరలు భగ్గు మంటాయో ఎప్పుడు దిగజారుతాయో అర్థం కాని పరిస్థితిలో తాము ఉన్నామని రైతులు అంటున్నారు. నిలకడ లేని ధరలతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు తెలిపారు. గత పది రోజుల నుంచి అనిన రకాల కూరగాయల ధరలు తగ్గుముఖంలో ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కొణిదెనలో స్వామి వార్షికోత్సవ పూజలలో పాల్గొన్న భక్తులు

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరుని వార్షికోత్సవం

బల్లికురవ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొనిదెన గ్రామంలో బ్రహ్మకుండం వద్ద ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి 5వ వార్షికోత్సవం శనివారం వైభవంగా జరిగింది. గ్రామస్థుల సమష్టి కృషితో రెండు రోజుల నుంచి బ్రహ్మ కుండం వద్ద ప్రత్యేక హోమాలు జరుగుతున్నాయి. వేద పండితుల పర్యవేక్షణలో రుద్రాభిషేకం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్వామి వారి అభిషేకం నిర్వహించి ఆనంతరం శాంతి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం గ్రామోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కొణిదెన, గంగపాలెం గ్రామాలకు చెందిన భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఇందిరాకాలనీలో పల్లెనిద్ర



కాలనీవాసులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మాల్యాద్రి

పర్చూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : ఎస్పీ ఆదేశాల మేరకు పర్చూరు మండల పరిధిలోని ఇందిరాకాలనీలో శుక్రవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు, నేరాల వల్ల కలిగే అనర్థాలు తదితర అంశాలపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. కక్షలుకార్పణ్యాలతో విలువైన జీవితం వృథా చేసుకోవద్దని హితవు పలికారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తి శాంతియుత వాతావరణానికి భంగం కలిగే పరిస్థితి ఉంటే వెంటనే సమాచారం అందించాలని కోరారు. శాంతియుత వాతావరణంతోపాటు, ప్రజలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందన్నారు.

టీడీపీ నేత మృతి



ఖాసివలిమృతదేహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

బల్లికురవ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వల్లాపల్లి గ్రామంలో ముస్లిం కాలనీకి చెందిన టీడీపీ నేత షేక్ ఖాసిం వలి (53) శనివారం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలిసిన స్థానిక టీడీపీ నేతలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎన్నికల్లో టీడీపీ విజయానికి ఖాసిం వలి ఎంతో కష్ట పడ్డారని, మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజయానికి శ్రమించారని టీడీపీ నేతలు గుర్తుచేశారు. టీడీపీ నేతలు పరుసు ప్రసాద్, చింతల అమరనాథ్, పత్తిపాటి వెంకట్రావు తదితరులు ఖాసింవల్లి మృతదేహానికి నివాళులర్పించారు.

కుక్కలతో ప్రజల బెంబేలు




ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేశ్వర్లు

అద్దంకి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : కుక్కల బెడద మరింత పెరిగింది. కుక్కలు ఇష్టానుసారం రోడ్లకు అడ్డంగా పరుగెడుతుండడంతో ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అదే సమయంలో కుక్కలు కరిచి తీవ్రంగా గాయపడుతున్నారు. అద్దంకి పట్టణంలో ఇటీవల కాలంలో కుక్కలు మరింత పెరిగాయి. వీధి కుక్కలు కొత్త వ్యక్తులు కనిపిస్తే కరుస్తున్నాయి. కొన్ని సందర్భాలలో ఆయా వీధులలో నిత్యం తిరిగే ప్రజలను కూడా కరుస్తున్నాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. అద్దంకి పట్టణంలోని మధురానగర్‌లో నివాసం ఉండే విప్పర్ల వెంకటేశ్వర్లు ప్రైవేటుగా పశు వైద్యం చేస్తుంటారు. శనివారం పట్టణంలోని ఎన్‌టీఆర్‌లో పశు వైద్యం చేసేందుకు వెళ్లగా కుక్కలు వెంటపడి కరిచాయి. దీంతో తీవ్రంగా గాయపడ్డ వెంకటేశ్వర్లు అద్దంకిలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్యం చేయించుకున్నారు. కుక్కల బెడద విషయమై పలు మార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని ఆయా కాలనీలకు చెందిన ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బెడద లేకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మద్యం దుకాణానికి 32 దరఖాస్తులు

పర్చూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : నూతన మద్యం పాలసీలో భాగంగా గౌడ కులస్తులకు పర్చూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇంకొల్లు మండలంలో ఒక మద్యం షాప్‌ను కేటాయించినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.భుజంగరావు తెలిపారు. శనివారంతో గడువు ముగిసిన సమయానికి 32 దరఖాస్తులు అందినట్లు ఆయన వెల్లడించారు. దరకాస్తు చేసుకున్న వారు ఈనెల 10న బాపట్ల జిల్లా, బాపట్ల కలెక్టరేట్ ఆవరణలో ఉన్న పీజీఆర్ఎస్ హాల్‌లో ఎంట్రీ పాస్, అప్లికేషన్‌తో హాజరు కావాని కోరారు. ప్రకాశం, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో పర్చూరులోని అత్యధికంగా దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు.

ట్రాఫిక్ కంట్రోల్‌కు పోలీసు పోస్టులు



అద్దంకి పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ట్రాఫిక్ పోలీస్ పోస్టులు

అద్దంకి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ అధికారులు ఇంకొక అడుగు ముందుకు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన కూడలి ప్రాం తాలలో రద్దీ సమయాలలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ విధులు రిలాక్స్‌గా నిర్వహించేందుకు నాలుగు ట్రాఫిక్ పోలీస్ పోస్టులు సిద్ధం చేశారు. భవానీ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, బంగ్లా రోడ్డు, రామ్‌నగర్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీస్ పోస్టులు సిద్ధం చేశారు. ఆయా ప్రాంతాలలో కానిస్టేబుల్స్ ట్రాఫిక్ పోలీస్ పోస్టులలో ఉండి విధులు నిర్వహించనున్నారు. అదే సమయంలో ఆయా పోలీస్ పోస్టుల వద్ద ప్రత్యేకంగా మైక్ లను కూడా ఏర్పాటు చేయనున్నారు. మైక్‌ల ద్వారా వాహనచోదకులకు తగు డైరెక్షన్ లు ఇ వ్వనున్నారు. ట్రాఫిక్ నియంత్రణపై పోలీస్ అధికారులు దృష్టి పెట్టడంతో కొంత మేర ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



మాసోత్సవాల కరపత్రికను ఆవిష్కరిస్తున్న దేవరాజ్

ఘంటసాలను గౌరవించాలి

చీరాలటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఘంటసాల ఘనతను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కామాక్షికేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరక్టర్ తాడివలస దేవరాజ్ అన్నారు. ఘంటసాల 51వ వర్ధంతి మాసోత్సవాల కరపత్రికలు ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక వ్యవస్థాపకుడు కోట వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఘంటసాల విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ చీరాల్లోని ఘంటసాల విగ్రహం సెంటర్‌ను రాష్ట్రస్థాయి సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మునిసిపల్ వైస్ ఛైర్మన్ అందె నరసింహారావు, జయరామిరెడ్డి, రాజశేఖర్, సుధీర్, చిన్నబాబు, రాజు, రత్నరాజు, ప్రకాష్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు అవమానం

- ఇకపై ఎంపీ కృష్ణ ప్రసాద్‌తో టచ్‌లో ఉంటా
- మాజీ మంత్రి పాలేటి



విలేకరులతో మాట్లాడుతున్న డా.పాలేటి

చీరాలటౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : చీరాల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు తీరని అవమానం జరుగుతుందని, దీనిని చూస్తూ ఊరుకునేది లేదని మాజీ మంత్రి డా.పాలేటి రామారావు అన్నారు. శనివారం ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు, ఈసందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు దైవంగా భావించే ఎన్టీఆర్ విగ్రహాన్ని చీరాల గడియార స్తంభం కూడలిలో ఏర్పాటు చేయాలని గతంలో మునిసిపల్ అధికారులను కోరినట్లు చెప్పారు. ఈక్రమంలో కొందరు ఉద్దేశపూర్వకంగా విగ్రహాన్ని వాడరేవు బస్‌లు ఆగే సమీపంలోని సులబ్ కాంప్లెక్సు వద్ద నిర్మించి ఎన్టీఆర్‌ను అవమాన పరిచేలా చూస్తున్నారు. దీనిపై నెలకొన్న వివాదంపై విచారణకు విచ్చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ సైతం కుట్రదారులకు మద్దతు తెలుపుతూ వైసీపీ కార్యకర్తలా వ్యవహరించారని ఆరోపించారు. విగ్రహాలకు అనుమతిచ్చే అధికారం తమకు లేదని ప్రత్యక్షంగా తెలిపిన జేసీ విచారణకు రావ డం వెనుక రాజకీయం దాగుందని ఆరోపించారు. జేసీపై సీఎంకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌తో జత కట్టినట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, కానీ ఇకపై రెగ్యులర్‌గా ఎంపీతో టచ్‌లోకి వెళతానని మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల చోటుచేసుకున్న వివాదాలు ఇంకా చేలరేగే విధంగానే చీరాల పరిస్థితులు ఉన్నట్లు తేటతెల్లమవుతున్నాయి.

రేపు సీతారామస్వామి దేవాలయ ప్రతిష్ఠ

బల్లికురవ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంబడిపూడి గ్రామంలో సోమవారం ఉదయం సీతారామస్వామి దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. శనివారం ఉదయం నుంచి వేద పండితులు ఆధ్వర్యంలో ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బంధుమిత్రుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

అక్రమ లేఅవుట్‌లపై చర్యలు

ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు



లేఅవుట్‌లను పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ పార్వతి

వేటపాలెం(చీరాలటౌన్), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలు పాటించకుండా అనధికార లేఅవుట్‌లు నిర్మిస్తే చర్యలు తప్పవని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు అన్నారు. వేటపాలెం తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అక్కాయిపాలెంలో కన్వర్షన్ కోసం అర్జీలు చేసుకున్న లేఅవుట్‌లను పరిశీలించి విచారణ చేశారు. కొనుగోలు దారులకు, ప్రభుత్వానికి నష్టం వాటిల్లకుండా నియమాలు పాలించాలన్నారు. మండల పరిధిలోని నాయునిపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 75-3లోని రెండు ఎకరాలు సొన పోరంబోకు భూమి ఆక్రమణ పాలవుతున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందిని పురమాయించారు. భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అధికారులు వెంట డీటీ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వైభవంగా బాలాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ



ప్రత్యేక అలంకరణలో సీతారామస్వామి విగ్రహాలు

చినగంజాం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : భూ సమేత భావనారాయణస్వామి దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బాలాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. భావనారాయణస్వామి దేవస్థానం ప్రాంగణంలో శనివారం ఉదయం పురోహితులు అగ్నిహోత్రం వెంకట శేషాచార్యులు, ఆలయ అర్చకులు మోహనలక్ష్మీనరసింహాచార్యులు వలివేటి వెంకటరామానుజం, మోటుమర్రి రామసుబ్బారావు దంపతులచే అగ్నిప్రతిష్ఠాపన, మహాశాంతి హోమాలు, మూర్తి హోమం, ఉక్తహోమాలను నిర్వహించారు. తదనంతరం బాలాలయంలో సీతారామ లక్ష్మణ, హనుమ, రామానుజాచార్యుల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం స్వామివార్ల విగ్రహాలను విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పూజల తదనంతరం భక్తులు స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రాంగణం జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది. భక్తులకు తీర్థప్రసాదాలను వినిమోగం చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శిథిలావస్థలో ఉన్న సీతారామాస్వామి దేవస్థానాన్ని తొలగించే కార్యక్రమాలు శనివారం నుండి ప్రారభించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయశాఖ ఈవో శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య, నాయకులు టీ.జయరావు, సందు శ్రీనివాసరావు, నరహరి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఢిల్లీలో విజయంపై బీజేపీ నేతల సంబరాలు



అద్దంకిలోని బంగ్లా రోడ్డులో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నేతలు

అద్దంకి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : ఢిల్లీ ఎన్నికలలో బీజేపీ గెలుపుతో అద్దంకిలోని బీజేపీ నాయకులు శనివారం సంబరాలు చేసుకున్నారు. స్థానిక బంగ్లా రోడ్డులో అంబేడ్కర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో నాయకులు బంగారుబాబు, పరుచూరి శ్రీనివాసరావు, జాగర్లమూడి యలమందరావు, కాలేషాబాబు విరాట్, ఈదా చిన్న శ్రీనివాసరెడ్డి, కొండ్రగుంట శ్రీనివాసరావు, దేవరపల్లి సురేష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పంగులూరు : దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ గెలుపొందిన సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు బైటమంజులూరులో శనివారం రాత్రి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బీజేపీ యువమోర్చా ఉపాధ్యక్షుడు చక్రవరం రామాంజనేయులు, మాజీ మండలాధ్యక్షులు నరసరాజు నాయకత్వంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరాలటౌన్ : ఢిల్లీలో విజయం సాధించిన సందర్భంగా బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మువ్వల వెంకటరమణ మాట్లాడుతూ ఢిల్లీలో ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించి అభివృద్ధిని సాధించే ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ప్రధానీ మోదీ సేవలను దేశమంతా గుర్తించినట్లు వివరించారు. పేదల సంక్షేమాల కోసం పీఎం నిరంతరం శ్రమిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



విజయోత్సవంలో పాల్గొన్న చీరాల నాయకులు

నిస్సహాయులకు సాయం ఆనందం



అల్పాహారం అందిస్తున్న సభ్యులు

పేరాల(చీరాలటౌన్), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : నిస్సహాయకులకు సాయం అందించడంలో ఎంతో ఆత్మ సంతృప్తి ఉందని పలువురు నేతాజీ సేవా సమితి ప్రతినిధులు అన్నారు. శనివారం పేరాల చిన్న రథం కూడలిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సుమారు 100 మంది రిక్షాపుల్లర్‌లు, యాచకులకు అల్పాహారం అందించారు. సమితి ఆధ్వర్యంలో కొంత కాలంగా సేవలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, భానుచంద్రమూర్తి, రామారావు, రవికుమార్, ప్రసాదరావు, రమేష్, మణిబాబు, చంద్రమౌళి పాల్గొన్నారు.


కరేడు పంచాయతీ పరిధిలో ఉన్న భూములు

- జీపీసీఎల్ రిఫైనరీ కూడా ఆ ప్రాంతంలోనే?
- విస్తారంగా భూములూ ఉన్నాయ్
- అధికారుల చూపంతా అక్కడే

పారిశ్రామిక ప్రగతి..
కరేడు చుట్టూనే!

కందుకూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రామాయపట్నం పోర్టు అనుబంధ పరిశ్రమల కోసం ఉలవపాడు మండలం కరేడు వరకు భూసేకరణ ప్రక్రియ జరగనుంది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ఆయిల్ రిఫైనరీ కమ్ పెట్రో కెమికల్స్ భారీ పరిశ్రమను కరేడు పరిధిలోనే ఏర్పాటు చేయాలన్న ఆలోచనకు అధికార యంత్రాంగం వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో జాతీయ రహదారికి తూర్పున సముద్రతీరం వరకు గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లోని అన్ని గ్రామాలలో భూమిని ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా సేకరించనున్నట్టు సమాచారం. శుక్రవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎస్.యువరాజ్, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ ఓ. ప్రవీణ్ ఆదిత్యలు కలెక్టరు ఆనంద్, కందుకూరు సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజలను వెంటబెట్టుకుని కరేడు పంచాయతీలోని భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కరేడు మీడియం ఇరిగేషన్ చెరువును, దానికి ఉన్న నీటి పారదుల సౌలభ్యాన్ని విచారించడమేగాక భూముల సమగ్ర డేటాను కలెక్టరును అడిగి తెలుసుకోవటం ద్వారా బీపీసీఎల్ కర్మాగారం ఏర్పాటుకు కరేడు ప్రాంతం అన్ని విధాలా అనుకూలమని ప్రాథమికంగా ఓ నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది.

3 గ్రామాలు, 5 వేల ఎకరాలు

పోర్టు కోసం గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీలోని భూములను సేకరించగా పోర్టు అనుబంధ పరిశ్రమల కోసం చేవూరు, రావూరు, ఏలూరుపాడు గ్రామాల పరిధిలో భూసేకరణ ప్రక్రియ జరుగుతోంది. ఈ మూడు గ్రామాలలో ఇప్పటికే 50 శాతం మేర భూసేకరణ పూర్తవగా రమారమి 5వేల ఎకరాలను సేకరించనున్నారు. ఇప్పటికే చేవూరు సమీపంలో ఇండోసోల్ సోలార్ ప్యానల్స్ పరిశ్రమ రూపుదిద్దుకోగా దానికే 2వేల ఎకరాలకుపైగా భూమి అవసరమని భావిస్తున్నారు. దీంతో ఈ మూడు గ్రామాలను పరిశ్రమల కోసం వదిలేసి బీపీసీఎల్ రిఫైనరీ కోసం రామాయపట్నం, చాకిచర్ల, చాకిచర్ల పెదపట్టపుపాలెం, చిన పట్టపుపాలెం గ్రామాల పరిధిలో 6వేల ఎకరాల భూసేకరణ జరపాలని ఆలోచన చేశారు. అయితే ఆ గ్రామాలకన్నా పోర్టుకు కొద్దిదూరం అయినా కరేడు బీపీసీఎల్ రిఫైనరీకి అనుకూలమని, అక్కడ 12వేల ఎకరాలకుపైగా భూములు ఉండటం, అతిపెద్ద నీటివనరుగా కరేడు మీడియం ఇరిగేషన్ చెరువు ఉండటం సానుకూల పరిణామంగా భావిస్తున్న అధికారులు ఆ దిశగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. పోర్టు నుంచి బీపీసీఎల్ కర్మాగారం వరకు పైప్‌లైను ఏర్పాటు చేసుకుంటే సరిపోతుందని కరేడులో భూసేకరణ ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేయవచ్చన్న ఆలోచన కూడా చేస్తున్నట్లు చెబుతున్నారు. కరేడు పరిధిలో మన్నేరు ప్రవహించి వెళ్లి సముద్రంలో కలుస్తుండటం కూడా రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్స్ కర్మాగారం ఏర్పాటుకు అనుకూలాంశంగా భావిస్తున్నట్లు సమాచారం.


కరేడులో భూములను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

కరేడులోనే భూములన్నీ

ఒక్క కరేడు పంచాయతీ పరిధిలోనే 12,632 ఎకరాలు ఉండగా అందులో 2602 ఎకరాల ప్రభుత్వ భూమి, 1200 ఎకరాల అటవీ శాఖ భూమి ఉంది. అంటే బీపీసీఎల్ రిఫైనరీకి అవసరమని భావిస్తున్న భూమిలో 65 శాతం వరకు ఎలాంటి భూసేకరణ చేయకుండానే సేకరించుకునే అవకాశం ఉంది. అలాగే చాకిచర్ల పంచాయతీలోనూ ప్రభుత్వ, ఫారెస్టు భూములు భారీగానే ఉన్నందున వాటిని సేకరించనున్నట్లు సమాచారం. చాకిచర్లలో 6262 ఎకరాలు ఉండగా అందులో ప్రభుత్వ భూమి 1809 ఎకరాలు, ఫారెస్టు భూమి 1498 ఎకరాలు ఉంది. పట్టా 2384 ఎకరాలు మాత్రమే ఉంది. రామాయపట్నంలో 1782 ఎకరాలు భూమి మాత్రమే ఉండగా అందులో పట్టా కేవలం 624 ఎకరాలు మాత్రమే. ఈ గ్రామ పరిధిలో 677 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా 435 ఎకరాల ఫారెస్టు భూమి ఉంది. వీరేపల్లి పరిధిలో 3157 ఎకరాలు ఉన్నా అందులో సగం మాత్రమే జాతీయ రహదారికి తూర్పున ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ గ్రామం పరిధిలో కూడా ప్రభుత్వ భూమి 753 ఎకరాలు, ఫారెస్టు భూమి 660 ఎకరాలు ఉంది. అయితే ఈ గ్రామాలలోనూ భూసేకరణ ప్రక్రియ జరగటం పక్కా అని అయితే బీపీసీఎల్‌కు త్వరితగతిన భూమిని అప్పగించాలంటే కరేడు అనువైనదిగా అంచనాకు వచ్చిన అధికారులు ఆ మేరకు మారిటైమ్ బోర్డు ద్వారా భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా ప్రారంభించాలని భావిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.



అరచేతిలోనే అన్ని సేవలు

ఒక్క మెసేజ్‌తో 161 పౌర సేవలు
వాట్సాప్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
విభాగాల వారీగా పరిష్కారం

నెల్లూరు (హరనాథపురం), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : పౌరసేవల్లో వేగం పెంచేందుకు, పారదర్శకత తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 'మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను అమలులోకి తెచ్చింది. మొబైల్ వినియోగిస్తున్నవారిలో నూటికి 90 శాతం మంది వాట్సాప్ వాడుతున్నారు. ఈ యాప్ ద్వారానే ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత

- మిగతా 6లో

జిల్లాలో రెండు ఫైర్‌స్టేషన్ల భవన నిర్మాణాలకు నిధుల మంజూరు

ఆత్మకూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పోలీస్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో రెండు ఫైర్‌స్టేషన్లకు నూతన భవన నిర్మాణాల కోసం నిధులు విడుదలయ్యాయి. ఈ క్రమంలో ఆత్మకూరులోని అగ్నిమాపక కేంద్ర భవనం కోసం రూ.42,01,306, బుచ్చిరెడ్డిపాళెంకు రూ.1,43,94,790 మంజూరయ్యాయి. ఆత్మకూరులో 1983లో నిర్మించిన ఫైర్‌స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరడంతో దాని పక్కనే నూతన భవన నిర్మాణానికి 2016లో టెండర్ల ప్రక్రియ జరిగింది. అయితే, పనులు దక్కించుకున్న కాంట్రాక్టరు ఆకస్మికంగా మృతి చెందడంతో భవన నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోయింది. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ పనుల గురించి పట్టించుకున్ననాథులే లేరు. ఈ క్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.42 లక్షలు విడుదల చేస్తూ టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. ఈ నెల 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో టెండర్లు వేసే ప్రక్రియ కొనసాగుతుంది. ఆ వెంటనే పనులు ప్రారంభించేందుకు ఆ శాఖ అధికారులు సన్నద్ధమవుతున్నారు.



ఆత్మకూరు : అసంపూర్తిగా నిలిచిపోయిన ఫైర్‌స్టేషన్ భవన నిర్మాణం

కమలనాథుల సంబరాలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో శనివారం నెల్లూరులోని ఆ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద నాయకులు మిఠాయిలు పంచి, బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కర్నాటి ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి గట్టి బుద్ధి చెప్పారన్నారు. మరో రాష్ట్ర నేత పీ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు అవినీతికి గట్టి సమాధానం ఇచ్చి, అభివృద్ధికి పట్టం కడుతూ బీజేపీని గెలిపించారన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో బీజేపీ అన్నీ రాష్ట్రాల్లో విజయతీరాలకు చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కందికట్ల రాజేశ్వరి, రాజేష్, గడ్డం విజయ్‌కుమార్, నరసింహనాయుడు, ఎస్సీ పెంచలయ్య, పరుశురాం, చిలకా ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

- నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట,ఆంధ్రజ్యోతి)



నెల్లూరులోని బీజేపీ కార్యాలయం వద్ద సంబరాలు చేసుకుంటున్న నాయకులు

విద్యార్థులు మెచ్చేలా 'క్రీడా సామగ్రి

- స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పరికరాలు
- ఆన్‌లైన్‌లో పాఠశాలల వివరాలు నమోదు
- స్కూళ్లలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు



నెల్లూరు(విద్య), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పాఠశాలల్లో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆయా స్కూళ్లలో స్థానిక పరిస్థితులు, క్రీడామైదానాలతో పాటు విద్యార్థులకు నచ్చిన క్రీడాంశాల పరికరాలను పంపించి, వారిని మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రూ.30వేలు విలువ చేసే క్రీడా పరికరాలు అందించేందుకు అధికారులు వెంటనే సర్వే చేపట్టి, వివరాలను పంపించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో కూడా విద్యార్థులకు ఇష్టమైన క్రీడాంశాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపించారు.

గతంలో నాసిరకం సామగ్రి పంపిణీ

గత వైసీపీ ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా, సీఎం కప్.. అంటూ నాసిరకం క్రీడా సామగ్రిని కొనుగోలు చేసి గ్రామాలకు పంపిణీ చేసి, కమీషన్లు దండుకుంటారు. దీంతో గత ఐదేళ్లలో క్రీడారంగానికి చేసిన సేవలు ఏమీలేవు. పాఠశాలల్లో క్రీడా నిర్వహణ కూడా లేకపోవడం, ఉన్నా క్రీడాకారుల వద్ద నుంచి ఫీజుల రూపంలో నగదును వసూలు చేయడం, ఎలాంటి ప్రోత్సాహం లేకపోవడం.. కారణాలతో పాఠశాలల్లో క్రీడావాతావరణం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువత క్రీడాభివృద్ధిపై దృష్టి సారించింది. ఒలింపిక్స్ ఆసియా క్రీడల్లో పతకాలు సాధించే క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది. క్రీడాకోటాను మూడుశాతానికి పెంచింది. తాజాగా పాఠశాలల్లో క్రీడల ఉన్నతి కోసం ప్రత్యేక ప్రణాళికలతో అంచనాలను సిద్ధం చేస్తోంది. పాఠశాలలకు అందించే క్రీడా సామగ్రిలో ఇష్టానుసారంగా అన్నీ పంపించకుండా ఏ పాఠశాలకు ఏమి అవసరమో, స్థానిక విద్యార్థులు ఏ క్రీడాసామగ్రిని కోరుకుంటున్నారో వాటినే అందించాలని నిర్ణయించారు.



పాఠశాల స్థాయిని బట్టి పంపిణీ

జిల్లాలో అన్నీ ప్రభుత్వ మేనేజ్‌మెంట్లలోని ప్రాథమిక పాఠశాలలు 2,043, ప్రాథమి కోన్నత పాఠశాలలు 197, ఉన్నత పాఠశాలలు 338, కలిపి మొత్తం 2,602 పాఠశాలల్లో 1.70 లక్షలమందికిపైగా విద్యనభ్యసిస్తున్నారు. వీటిలో ఒక్కో పాఠశాల స్థాయిని బట్టి పరికరాలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక స్థాయిలో ఒక్కో పాఠశాలకు రూ.7వేలు, ప్రాథమికోన్నత స్థాయిలో రూ.14వేలు, ఉన్నత పాఠశాలలకు రూ.30వేలు చొప్పున క్రీడా సామగ్రిని అందించనున్నారు. గతంలో దాతల ద్వారా, పాఠశాలల గ్రాంటు ద్వారా మాత్రమే కొంత నగదును వెచ్చించి క్రీడా పరికరాలు కొనుగోలు చేసేవారు. ఈ పరిస్థితిని తప్పించి ఇకపై ప్రతి పాఠశాలకు కూడా విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా క్రీడా సామగ్రి అందించడం శుభ పరిణామమని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాకు సంబంధించిన పూర్తి వివరాలను రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపామని, త్వరలోనే జిల్లాకు క్రీడా పరికరాలు రానున్నాయని తెలిపారు.

మాలకొండ ఆదాయం రూ.8,28,253

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ.8,28,253 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేవీ. సాగర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం టిక్కెట్, కుంకుమార్చన, వివాహాలు, తలనీలాలు, వాహనపూజలు, ప్రత్యేకదర్శనం, విరాళాలు ఇలా పలురకాలుగా ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.



ఆలయంలో తులసి పూజ నిర్వహిస్తున్న భక్తులు

వేదగిరి క్షేత్రంలో లక్ష తులసి పూజ

నెల్లూరురూరల్, ఫిబ్రవరి8, (ఆంధ్రజ్యోతి): భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం వేదగిరి క్షేత్రంలో భక్తులు లక్ష తులసి పూజ నిర్వహించారు. ముందుగా స్నపన తిరుమంజనం, గీత, వేదపారాయణం, సూర్యనమస్కారాలు అనంతరం ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆదిలక్ష్మి అమ్మవార్లకు కుంకుమార్చన, పూర్ణాహుతి, కల్యాణం, అనంతరం గిరిప్రదక్షిణలు చేపట్టారు. కార్యక్రమాల్లో ఈవో గిరి, ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

పోర్టు ఆధారిత పరిశ్రమలతో కావలి అభివృద్ధి

- యువత వ్యక్తిగత నైపుణ్యాలను పెంచుకోవాలి
- కలెక్టర్ ఆనంద్ వెల్లడి

కావలి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుతో కావలి పారిశ్రామికంగా అభివృద్ధి చెంది కావలి రూపురేఖలే మారనున్నాయని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శనివారం సాయంత్రం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి కలెక్టర్ కావలిలో విస్తృతంగా పర్యటించారు. తొలుత ఎన్టీఆర్ సర్కిల్‌లోని ఐలవ్‌యూ కావలి సెల్ఫీ పాయింట్ వద్ద ఎమ్మెల్యే, ఆర్డీవోలతో కలిసి సెల్ఫీ ఫొటోలు దిగారు. అనంతరం వెంగళరావునగర్‌లో కోటి రూపాయలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం కొత్త శివాలయం నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు రూ.1.6 కోట్ల నుడా నిధులతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్‌యూబీని పరిశీలించారు. తదుపరి మద్దూరుపాడులోని టిడ్కో గృహాలను పరిశీలించి, స్థానికుల సమస్యలు విని మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ కాలనీల వద్ద ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టుకు అనుసంధానంగా బీపీసీఎల్ రిఫైనరీ, ఇండోసోల్, సోలార్ ఎనర్జీ ప్లాంట్ వంటి అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. ఈ ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగ యువత స్కిల్ నైపుణ్యాలను మెరుగు పరుచుకుని పోర్టు ఆధారిత పరిశ్రమలలో ఉపాధి పొందాలని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కావలి ప్రాంతంలో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కావలి అభివృద్ధికి నుడా నిధులు కేటాయించటం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి కోసం ఇంకా నిధుల మంజూరుకు కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి ప్రాంత యువత కోసం తన సొంత నిధులతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తానన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేశారు. అలాగే ఇందిరమ్మ కాలనీ వాసుల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో కావలి ఆర్డీవో ఎం. సన్నీ వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్‌కుమార్, డీఎంహెచ్‌వో సుజాత, డిప్యూటీ డీఎంహెచ్‌వో బ్రిజిత, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్, పక్కన నుడా చైర్మన్ కోటంరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తదితరులు

హాకీలో మహిళలు సత్తా చాటాలి

- ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్

నెల్లూరు(విద్య), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): హాకీ క్రీడలో మహిళలు సత్తాచాటితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఏఆర్ డీఎస్పీ ఎస్.చంద్రమోహన్ తెలిపారు. నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం 15వ ఏపీ సీనియర్ మహిళా హాకీ ఛాంపియన్ షిప్‌పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు రాష్ట్రంలోని 15 జిల్లాల నుంచి మహిళా హాకీ జట్లు పాల్గొనడం శుభపరిణామమన్నారు. హాకీ క్రీడకు ఎంతో చరిత్ర ఉందని, మనదేశ క్రీడాకారులకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మహిళలు సైతం అంతర్జాతీయ హాకీలో రాణిస్తూ దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేస్తున్నారన్నారు.ఏపీ హాకీ డైరెక్టర్ ఎన్.నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హాకీ క్రీడకు విశేష ఆదరణ ఉందని, మహిళలు పెద్ద ఎత్తున హాకీలో సాధన చేస్తూ రాణిస్తున్నారన్నారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఆర్‌కె.యతిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలకు పూర్వవైభవం వచ్చిందని, ఎన్నో రాష్ట్ర, జాతీయ పోటీల నిర్వహణే ఇందుకు నిదర్శనమన్నారు. తొలుత వివిధ జిల్లాల క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా, అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అతిథులు క్రీడాజ్యోతిని వెలిగించి, పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జీ హర్షవర్ధన్, రాష్ట్ర పోటీల డైరెక్టర్ థామస్ పీటర్, వెటర్నరీ డాక్టర్ వై.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాజ్యోతితో ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్ తదితరులు

మాలకొండ రెండో ఘాట్‌రోడ్డు జంగిల్ క్లియరెన్స్‌కు చర్యలు

- భూమిపూజ చేసి పనుల ప్రారంభం
- 2.2కిలో మీటర్ల వర్కులకు రూ.20 కోట్లతో ప్రతిపాదనలు
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రెండో ఘాట్‌రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు ముందుగా జంగిల్ క్లియరెన్స్ చేపట్టేందుకు శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భూమిపూజ చేసి పనులు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి శనివారం రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిమంది భక్తులు తరలిస్తారని వారి సౌకర్యార్థం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఘాట్‌రోడ్డు ఇబ్బందులను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించడంతో రూ.20కోట్లతో ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. అనుమతులు రాగానే పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమీషనర్ సాగర్‌బాబు, ఎండోమెంట్ డీఈ శ్రీనివాసులు, ఏఈ మురళి, టీడీపీ మండలాధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కాకుమాను హర్షకుమార్, వలేటి మధుసూధన్‌రావు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం కామినేని వీరయ్య, కామినేని అశోక్, కాకుమాను ఆంజనేయులు, కొంకా రమేష్, కాకుమాను మాల్యాద్రి, చినబ్రహ్మయ్య పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి : ఆర్ఐవో

నెల్లూరు (విద్య), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆర్ఐవో డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు అన్నారు. నగరంలోని డీకే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన 28వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రిటైర్డ్ లెక్చరర్ కే కుసుమకుమారి మాట్లాడుతూ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థినికి రూ. లక్ష అందచేస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచినవారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో డికేడబ్ల్యు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమణరావు, విడవలూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దీనదయాళ్, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక పురోగతికి కాస్ట్ అకౌంట్స్ ఎంతో దోహదం

- కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ జేడీ లక్ష్మీప్రసాద్

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 8 (ఆంధ్ర జ్యోతి): దేశ ఆర్థిక పురోగతికి, ఉత్పత్తి అంచనాలకు కాస్ట్ అకౌంట్స్ ఎంతో దోహదపడతాయని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జేడీ ఐసీఎల్ఎస్ కే లక్ష్మీప్రసాద్ తెలిపారు. శనివారం నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా, కమిటీ ఫర్ అకౌంటింగ్ టెక్నిషియన్స్, నెల్లూరు చాప్టర్‌లు సంయుక్త ఆధ్వర్యంలో రెండవ జాతీయ క్యాట్ స్టూడెంట్స్ కన్వెన్షన్ జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్పొరేట్ ప్రపంచంలో సమ్మతి, నైతిక ఆర్థిక పరిస్థితులు, క్యాట్, సీఎంఏ కోర్సుల ఆవశ్యకతను వివరించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ రాజేంద్ర సింగ్ బాటి, కాస్ట్ అకౌంట్స్ విశ్వనాథ్‌భట్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు యడపల్లి శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ ఫైనాన్స్, అకౌంటింగ్ రంగంలో ఉపాధి, ఉద్యోగాలు పొందాలనుకునేవారికి క్యాట్, సీఎంఏ కోర్సులు ఎంతో ఉపయోగమని తెలిపారు. దేశవ్యాప్తంగా కాస్ట్ అకౌంట్స్ చదివే విద్యార్థులు దక్షిణాదిలోనే అధికంగా ఉన్నారని తెలిపారు. అందులో నెల్లూరు ద్వితీయ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న సీఎంఏ టీసీఏ శ్రీనివాసప్రసాద్, డాక్టర్ సీఏవీఎస్ ఎస్ మూర్తి, సీఎంఏ వినయరంజన్, సీఎంఏ సురేష్ తదితరులు విద్యార్థులకు క్యాట్, సీఎంఏ కోర్సుల్లో విజయం సాధించేందుకు ఉపయోగపడే మెలకువలను తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. క్యాట్ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సదస్సును విజయవంతం చేసిన నెల్లూరు చాప్టర్ చైర్మన్ విశ్వనాథ్‌భట్, వైస్ ప్రెసిడెంట్ యడపల్లి శ్రీనివాసరావును అభినందించారు.



విద్యార్థినికి ప్రతిభా పురస్కారం అందచేస్తున్న ప్రముఖులు

అరచేతిలోనే అన్ని సేవలు

(5వ పేజీ తరువాయి)

చేరువ కానున్నాయి. 95523 00009 నెంబరును మొబైల్‌లో నమోదు చేసుకోవాలి. ఆ నెంబరుతో ఉన్న వాట్సాప్‌ను తెరచి హాయ్ అనే ఆంగ్ల పదాలను టైప్ చేసి పంపితే చాలు 161 పౌరసేవలు అందుబాటులోకి వస్తాయి. గత నెల 30వ తేదీ నుంచి ఈ కొత్త విధానం అమలులోకి రాగా జిల్లా, నగర ప్రజల వినియోగం క్రమంగా పెరుగుతోంది.

● ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 200 నుంచి 400 వరకు ప్రజల నుంచి అర్జీలు వస్తున్నాయి. ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులో ఏకంగా 14వేలకు పైబడి దరఖాస్తులు అందాయి. వాటిలో ఎక్కువగా గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నవి కాగా, పరిష్కారం కానివి ఎన్నో ఉన్నాయి. సమస్యలు పరిష్కారం కాలేదంటూ కలెక్టరేట్ చుట్టూ పలుమార్లు అర్జీదారులు తిరుగుతూనే ఉన్నారు. మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందజేసినా ఫలితం ఉండటం లేదు. దీంతో పల్లెవాసులు సైతం కలెక్టరేట్‌కు తరలి వస్తున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది వారి సమస్యలను పరిష్కరించకపోగా ఏదో ఒక కొర్రి పెట్టి తిప్పుతుండటం మామూలు అయింది. ఈ సందర్భంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ సేవలు పౌరులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

● వాట్సప్ సేవలు పొందాలనుకునేవారు 95523 00009 వాట్సప్ నెంబరుకు మొదట హాయ్ అని సందేశం పంపాలి. అలా పంపితే ప్రధానంగా 8 విభాగాలు సేవలు వస్తాయి. అందులో అవసరమైన దాన్ని ఎంచుకోవాలి. ఆ తర్వాత ఎంచుకున్న సేవ ఆధారంగా వ్యక్తిగత వివరాలు, ఆధార్ నెంబరు నమోదు చేస్తే సరిపోతుంది. ఇంగ్లీషు, తెలుగు రెండింటిలోనూ సేవలు వివరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ డబ్ల్యూఎస్ ఎంపిక చేసుకుంటే ఆధార్ నెంబరు ఇతర వివరాలు నమోదు చేయాలి. కాసేపటికి ఆ సమస్య ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతుందో తెలుపుతూ సందేశం వస్తుంది. ఇలా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వాట్సాప్ సేవలను పొందుతున్న ఎందరో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

● కొన్ని పత్రాలు ఎప్పుడు అందుబాటులోకి వచ్చేది వాట్సాప్‌లో సమాచారం వస్తుంది. ప్రతి సేవకు నిర్దేశిత రుసుమును డిజిటల్ విధానంలో చెల్లించాల్సి ఉంటుంది.

● అందుబాటులో ఉన్న సేవలు

ఆర్టీసీ : బస్ టికెట్, బుకింగ్ రద్దుకు ఉపయోగించుకోవచ్చు. దూర ప్రయాణాలు, రిజర్వేషన్ సదుపాయం ఉన్న బస్సుల్లో టికెట్లను సైతం మన మిత్ర ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఏయే ప్రాంతాలకు ఏ సమయాల్లో సర్వీసులు నడుపుతున్నది ఆ వివరాలు కూడా అందులో ఉంటాయి. అలాగే టిక్కెట్‌ను రద్దు కూడా చేసుకోవచ్చు.

రెవెన్యూ : కుల ధ్రువీకరణ పత్రాలు, టైటిల్ డీడ్, పాస్ పుస్తకం వంటి 13 రకాల సేవలు పొందవచ్చు.

విద్యుత్ : విద్యుత్ బిల్లులు చెల్లింపు, సర్వీసు ఇతర సమస్యలను తెలియజేయవచ్చు. విద్యుత్ బిల్లులో సర్వీస్ నెంబరు నమోదు చేస్తే ఆ నెల ఎంత వినియోగించింది తెలుసుకోవచ్చు. ఆ మొత్తాన్ని చెల్లించవచ్చు. కొత్త సర్వీసు కావాలన్నా, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఎదురవుతున్నా ఫిర్యాదులు చేయవచ్చు.

ఎన్టీఆర్ వైద్య సేవ కార్డులు : గతంలో చేసిన ఫిర్యాదులు, దాని ప్రస్తుత స్థితి గురించి తెలుసుకోవచ్చు.

పోలీసు శాఖ : మిస్సింగ్ డాక్యుమెంట్ల ఫిర్యాదులు, పోయిన ధ్రువపత్రాలు గురించి ఫిర్యాదు చేయవచ్చు. సమాచారం తెలుసుకోవచ్చు.

దేవాలయాలు : ఆలయాల దర్శన టికెట్లను బుక్ చేసుకోవచ్చు. రాష్ట్రంలోని పలు ముఖ్యమైన దేవాలయాల సేవలను పొందవచ్చు. శ్రీకాళహస్తి, ద్వారకాతిరుమల, అన్నవరం, విజయవాడలోని దుర్గా మల్లేశ్వరస్వామి, సింహాచలం అప్పన్నస్వామి, కాణిపాకం, తదితర దేవాలయాల్లో ఏయే సేవలు జరుగుతాయో తెలుసుకోవచ్చు.

మున్సిపల్ : నగర, పట్టణ పరిధిలోని ప్రజలు కొత్త కొళాయి కనెక్షన్, ట్రేడ్ లైసెన్సులు పొందవచ్చు. ఆస్తి పన్ను, ఖాళీ స్థలం, నీటి చార్జీలు చెల్లించవచ్చు.

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

న్యూస్ బాక్స్

దుప్పట్ల పంపిణీ

కావలి టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉప తహసీల్దారు మొగల్ సిరాజ్‌బేగ్ సల్మా దంపతులు శనివారం గిరిజన కాలనీల్లో హ్యాపీ సేవాసంస్థల ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, బిర్యానీ ప్యాకెట్లు, మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. సిరాజ్ బేగ్ మనవరాలు రైసా పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమం చేపట్టినట్లు సంస్థ గౌరవాధ్యక్షుడు ఖాదర్‌బాష తెలిపారు. కార్యక్రమంలో హ్యాపీ సంస్థ అధ్యక్షుడు సయ్యద్ గనీబాష, లోక్‌అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి,ప్రభయ్య, నౌషాద్ అలీ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ తరగతులు

కావలి టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మహిళా ఆర్థిక స్వావలంభనతో సమాజాభివృద్ధి సాధ్యమని ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు. శనివారం సంయుక్త సేవాసంస్థ సభ్యులు వెంగళరావునగర్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ తరగతులను ఆర్డీవో ప్రారంభించి నిర్వాహకులు సురేంద్రను అభినందించారు. కార్యక్రమంలో వీవీ సుబ్బారావు, శివప్రసాద్, సంస్థ ఉపాధ్యక్షులు గంధం ప్రసన్నాంజనేయులు, జాఫర్‌ఖాన్, రఘుకుమార్ రెడ్డి, ఖాదర్ బాష పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడి సన్నిధిలో ఎమ్మెల్సీ తూమాటి

వలేటివారిపాలెం,ఫిబ్రవరి 8(ఆంధ్ర జ్యోతి):మాలకొండ లక్ష్మీనరసింహస్వామిని శనివారం ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి గర్భగుడిలో ప్రధాన ఉప అర్చకులు గౌరీశంకర్ అష్టోత్తర పూజలు చేసి శాలువా, పూలమాలతో సత్కరించి ప్రసాదం అందజేశారు.

రేపు రక్తదాన శిబిరం

కందుకూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): బ్లడ్ డోనార్స్ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు శనివారం సక్షమ్ కార్యదర్శి చెన్నా రామాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. ఏరియా హాస్పిటల్ బ్లడ్‌బ్యాంకులో రక్త నిల్వలు పూర్తిగా తగ్గిపోయిన నేపథ్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

కందుకూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిసరాల్లో లైన్ వర్క్ పనులతో బృందావనం, మాయాబజారు, రిజిస్ట్రేషన్ కార్యాలయ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం నుంచి సా యంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టౌన్ ఏఈ టీవీ నరసింహ ఓక ప్రకటనలో తెలిపారు.

● లింగసముద్రం:పెదపవని మసీదు సెంటర్‌లో 100కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ షేక్ ఫిరోజ్ ప్రకటనలో తెలిపారు.

చౌక దుకాణం తనిఖీ

దుత్తలూరు (ఉదయగిరి), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):నందిపాడు చౌక ధరల దుకాణాన్ని శనివారం తహసీల్దారు నాగరాజు తనిఖీ చేసి నిల్వలు, నాణ్యతను పరిశీలించారు. దుకాణం వద్ద సరుకుల వివరాల బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అవకతవ కలకు పాల్పడితే చర్య తప్పదన్నారు.

శివరాత్రి వేడుకలపై సమీక్ష

సీతారామపురం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి):ఘటిక సిద్దేశ్వరంలో 26న నిర్వహించే శివరాత్రి వేడుకపై శనివారం మండల పెద్దలు సమీక్షించారు. అనంతరం దుకాణాల నిర్వహణకు వేలం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, ముత్తంశెట్టి చెన్నకేశవులు, ఎడమ తిరుపతయ్య, పిడుగు రమేష్ పాల్గొన్నారు.

నేడు టాలెంట్ టెస్ట్

అనంతసాగరం ఫిబ్రవరి 8(ఆంధ్ర జ్యోతి):స్థానిక టీజేఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయిలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

జాకీర్ హుస్సేన్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న కమిటీ సభ్యులు

ఉదయగిరి,ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లిలో శనివారం మండల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న జాకీర్‌హుస్సేన్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఆవాజ్‌కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్, సభ్యులు బాలకృష్ణ, అబ్దుల్‌రజాక్, ఖజావలి పాల్గొన్నారు.

కంకర..డస్ట్ వేశారు !

కొండాపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కొమ్మి పంచాయతీ గండికట్ల చెరువు రామానుజపురం ప్రాంతంలో అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టారు. అందులో భాగంగా కంకర, డస్ట్‌వేసి వదిలేశారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



ప్రశాంతంగా నవోదయ పరీక్ష



పరీక్షను తనిఖీ చేస్తున్న తహసీల్దారు నాగరాజు

ఉదయగిరి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఉన్నత పాఠశాలలో శనివారం జవహర్ నవోదయలో 9వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు 124మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెంటెంట్ బాలకేశవులు తెలిపారు.

దుత్తలూరులో..

మండలంలోని నందిపాడు, దుత్తలూరు జిల్లా పరిషత్ ఉన్నత, ఆదర్శ పాఠశాలల్లో జవహార్ నవోదయలో 9వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఆదర్శ పాఠశాలలోని పరీక్ష కేంద్రంను తహసీల్దారు నాగరాజు తనిఖీ చేశారు.

అదిగో ఇస్తాం..ఇదిగో చూస్తాం !

● గోకులం షెడ్ల నిర్మాణాలకు అందని బిల్లులు
● మండలానికి 25మంజూరు ● ప్రారంభంకానివి.. 5
● వాటిలో 15పూర్తి.. 6 షెడ్లు వివిధ దశల్లో..

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):మూగజీవాలకు నీడ కల్పించాలనే సదుద్దేశంతో ఉపాధిహామీ పథకం కింద ప్రభుత్వం గోకులం షెడ్లు మంజూరు చేసింది. పశువులు ఎక్కువగా ఉన్న వారు సొంత నిధులతో నిర్మాణాలు పూర్తి చేశారు. నెలలు గడుస్తున్నా పైసా కూడా బిల్లు మంజూరు కాలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. పనులు పూర్తి చేస్తే బిల్లులు చెల్లిస్తామని చెప్పిన అధికారులు నేడు నిమ్మకు న్నట్లు వాపోతున్నారు. వారి మాటలు నమ్మి వడ్డీలకు అప్పులు తెచ్చి గోకులం షెడ్లు నిర్మించుకున్నామని ఇపుడు మా పరిస్థితి ఏంటో మాకే అర్థం కావడం లేదంటున్నారు.

● కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు..

21గ్రామ పంచాయతీల్లో 25గోకులం షెడ్లు మంజూరయ్యాయి. అందులో 14 గోకులం షెడ్లు పూర్తయ్యాయి. వాటిలో 6షెడ్లు వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉండగా మిగిలిన 5గోకులం షెడ్లు పనులు ప్రారంభం కాలేదు. పూర్తయిన షెడ్లకు బిల్లులు ఇవ్వకుండా అధికారులు తిప్పుకుంటున్నారని లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి

అధికారుల మాటలు నమ్మి అప్పులు తెచ్చి గోకులం షెడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశాం. ఇపుడు నెలలు గడుస్తున్నా బిల్లు ఇవ్వడంలో కాలయాప చేసున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బిల్లులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

- కల్లూరి కోటేశ్వరరావు, పోలినేనిపాలెం



పోలినేనిపాలెంలో పూర్తయిన గోకులం షెడ్డు

శ్రీవారికి వైభవంగా గరుడసేవ

కావలి టౌన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):హనుమన్ క్షేత్రంలోని లక్ష్మీపద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి శనివారం భక్తులకు గరుడ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ వ్యవస్థాపక ప్రధాన అర్చకులు వేదగిరి సూర్యనారాయణాచార్యులు పర్యవేక్షణలో జరుగుతున్న ఉత్సవాల్లో శ్రీవారు శాంతినగర్, కోఆరేటివ్ కాలనీల్లో గ్రామోత్సవం చేపట్టారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఉదయం తోమల సేవ, హోమంతో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కల్యాణ మహోత్సవం, ఆటోనగర్‌వాసులతో అన్న ప్రసాద వితరణ చేపడతామని అర్చకులు తెలిపారు.

● ఉదయగిరి: దాసరిపల్లి పంచాయతీ వడ్డ మూడిపల్లి కోదండరామస్వామి ఆలయంలో సీతా లక్ష్మణ హనుమత్ సమేత అభయరామస్వామి విగ్రహాల ప్రతిష్ఠోత్సవం నిర్వహించారు. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణతంతు నిర్వహించారు. గ్రామంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు.



అలంకరణలో స్వామివారు

వేర్వేరు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఇంటూరి బిజీబిజీ

కందుకూరు: నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఉపాధి నిధులతో నిర్మించనున్న తారురోడ్లకు ఆదివారం ఎమ్మెల్యే ఇంటూరి శంకుస్థాపన చేయనున్నట్లు శనివారం టీడీపీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. వలేటివారిపాలెం మండలం కళవళ్ల నుంచి లింగసముద్రం మండలం వీఆర్.కోట వరకు రూ.2కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, కళవళ్ల సచివాలయం వద్ద, కందుకూరు మండలం కొండముడుసుపాలెం సచివాలయ కేజీటీ రోడ్డు నుంచి ఎస్సీ కాలనీ మీదుగా రూ.70లక్షలతో నిర్మించే బీటీరోడ్డు, డ్రైనేజీల నిర్మాణం, ఉలవపాడు మండలం కుమ్మరిపాలెం నుంచి కొల్లూరుపాడు వరకు రూ.50లక్షలతో తారురోడ్డు పనులు ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

● ఉలవపాడు: ఆత్మకూరు, కరేడులో జరిగిన వివాహ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో నాయకులు పోలుబో యిన శ్రీనివాసులు, అమరనేని వెంకటాద్రి నాయుడు ఉన్నారు. అనంతరం మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు బాసనపల్లి సుబ్రహ్మణ్యం కమిటీ సభ్యులతో మాలకొండలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

● వలేటివారిపాలెం: చుండి మోడల్‌స్కూల్ వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వళనతో వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఉపాధ్యాయులు శాలువా, మెమొంటోతో సత్కరించారు.



ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న ప్రిన్సిపాల్, టీచర్లు

కార్యక్రమంలో ప్రిన్స్‌పల్ శ్రీవెంకటేశ్వర్, ఎస్ఎంసీ చైర్మన్ వసంత్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికృష్ణ, టీడీపీ మండలాధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, ఆలయ మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, వీరయ్య పాల్గొన్నారు.

● లింగసముద్రం: ముత్యాలపాడు కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామస్థులు, ఆలయ పండితులు పూలమాలలు, శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజలు చేశారు. నేతలు సుబ్బులు నాయుడు, ఒట్టిగుంట వెంకటరావు, మాజీ సర్పంచు బత్తుల శ్రీనివాసులు, కొండూరి ప్రసాదరావు, సోంపల్లి మనోహర్ పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల పనులు ప్రారంభం

బిట్రగుంట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కొండబిట్రగుంట బిలకూట క్షేత్రం ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల పనులు ఊపందుకున్నాయి.ఉదయం స్వామికి ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు సత్యనారాయణచార్యులు, ఈవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో గుంజ నాటే కార్యక్రమం శాస్త్రోక్తంగా చేపట్టారు. ఆలయ తూర్పు ముఖద్వారానికి రావికుటుంబ స భ్యులు రంగులు వేయించే పనులు చేపట్టారు. దగదర్తి మండలం చవట పేత్తేడు గిలక శ్రీహరియాదవ్, శ్రీలత దంపతులు అన్నసంతర్పణ ఉభయకర్తలుగా వ్యవహరించారు. భక్తులు స్వామిఅమ్మవర్లను దర్శించుకున్నారు.



అలంకరిస్తున్న శ్రీవారి ప్రధాన ముఖద్వారం

రోగ నిర్ధారణపై అవగాహన అవసరం

● జిల్లా వైద్యాధికారి సుజాత

కావలి టౌన్,ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రోగ నిర్ధారణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యాధికారి సుజాత తెలిపారు. శనివారం పట్టణ ఏరియా వైద్యశాలలోని డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయ ప్రాంగణంలో డివిజన్‌పరిధిలోని వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. లెప్రసి కేసులపై ఇంటింటి సర్వే చేపట్టాలన్నారు. ప్రతిఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని లక్షణాలుంటే మొదట దశలోనే నయం చేసుకోవచ్చన్నారు. ఎన్ఎంలు, సూపర్‌వైజర్లకు తగు సూచనలివ్వాలని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో బ్రిజిత, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ పద్మావతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి సుజాత

పొగాకు బ్యారన్ దగ్ధం

● రూ.5లక్షల ఆస్తి నష్టం

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కాకర్లవారిపాలెంలో నల్లబోతుల బ్రహ్మయ్య అనే రైతుకు చెందిన పొగాకు బ్యారన్ శనివారం దగ్ధం అయ్యింది. ప్రమాదంలో రూ.5లక్షల మేరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధిత రైతు తెలిపారు. బ్యారన్ క్యూరింగ్ సమయంలో పొగాకు కర్రలు జారి గొట్టాలపై పడటంతో మంటలు వ్యాపించాయన్నారు. సుమారు 1200 పొగాకు కర్రలు ఉన్నట్లు చెప్పారు. బోర్డు అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు బ్రహ్మయ్య కోరాడు.

'ఉపాధి'లో అవినీతికి తావులేకుండా చూస్తాం

● మురళీధరరావు, ఏపీవో, కొండాపురం



కొండాపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అన్ని పంచాయతీల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయి. గతంలో ఎలా ఉన్నా నేడు ఆ పరిస్థితి లేదు. సిబ్బందితో పనులు చేయించి గరిష్ఠ కూలీ అందేలా చ ర్యలు తీసు కుంటాం.

? మండలంలో ఎన్ని జాబ్‌కార్డులు ఉన్నాయి!

! 19పంచాయతీల్లో 10,914 జాబ్‌కార్డులున్నాయి. నూతన జాబ్‌కార్డులకు ఫారం-1పై అన్ని వివరాలు నమోదు చేసి గ్రామ స్థాయిలో కార్యదర్శితో సంతకం చేయించుకొని ఎంపీడీవో కార్యాలయంలో అందచేస్తే నూతన జాబ్‌కార్డు మంజూరు చేస్తాం.

? పనుల అవినీతిని ఎలా అధిగమిస్తారు!

! గతంలోమాదిరి కాకుండా ప్రతిరోజూ ప నులు జరిగే ప్రదేశానికి వెళ్లి మస్టర్లు, హాజ రయిన కూలీలను పరిశీలిస్తాం. అలాగే వారుచేసిన కొలతలు ఖచ్చితంగా కొలతలు చేపడతాం. ప్రభుత్వం నేడు అందజేస్తున్న కూలీ రూ.300లను పొందేందుకు ఎంత పనిచేయాలో కూలీలకు వివరిస్తాం.

? అన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయా.

! అన్ని పంచాయతీలలో ఉపాధిహామీ పనులు జరుగుతున్నాయి. రోజుకు సగటు న 1500 వందల మంది పనిచేస్తున్నారు.

? మేటీ కింద ఎంతమంది ఉంటారు.

! మేటీకి 50మంది చొప్పున శ్రమశక్తి సంఘాలను నియమిస్తున్నాం. ఇప్పటివరకు 22శ్రమశక్తి సంఘాలు ఏర్పాటు చేశాం. 50 మంది ఒకేచోట పనిచేయాల్సి ఉంటుంది.

? సిబ్బంది కొరత ఉందా!

! గుడవళ్లూరు, ఇస్కదామెర్ల, నేకునాం పేట పంచాయతీల్లో క్షేత్రసహాయకులు లేరు. అలాగే గరిమెనపెంట, సత్యవోలు పంచాయతీల క్షేత్ర సహాయకులు గత సామాజిక తనిఖీ బహిరంగా విచారణతో సస్పెన్షన్ అయ్యారు. ముగ్గురు టీఏలు, ఉండగా, ఈసీ సస్పెన్షన్‌లో ఉన్నారు.

మండలాభివృద్ధికి కలసికట్టుగా పనిచేయాలి

● ఎంపీపీ ఆలూరు కొండమ్మ

కావలి రూరల్, ఫిబ్రవరి8(ఆంధ్రజ్యోతి): మండలాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులందరూ కలసికట్టుగా పనిచేయాలని ఎంపీపీ ఆలూరు కొండమ్మ పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాగునీరు, ఉపాధిహామీ, పంచాయతీరాజ్, హార్టికల్చర్, అగ్రికల్చర్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈవోపీఆర్డీ అబ్దుల్ సమద్ మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల ల్లోని చెత్త సంపద తయారీ కేంద్రాలను ఉపయోగంలోకి తీసుకరావాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. అలాగే గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకుని ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ఆముదాలదిన్నె పంచాయతీలో కాలనీల నిర్మాణానికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులను కోఆప్షన్ సభ్యులు ఖలీల్ కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అరగల కవిత, పామంజి రాజయ్య, సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

పైపులైన్ పగిలి నీరంతా వృథా



కొండాపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): భీమవరప్పాడు ఓవర్‌హెడ్ ట్యాంకునకు సాయిపేట పంచాయతీ ఇస్కపాలెం నుంచి నీరు సరఫరా చేసేందుకు పైపులైను ఏర్పాటు చేశారు. 20రోజుల కిందట స్థానిక చెత్త సంపద తయారీ కేంద్రం సమీపంలో పైప్‌లైన్ పగిలి నీరు వృథా అవుతూనే ఉన్నాయి.

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

సీతారామపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన సంఘటన గ్రామ పంచాయతీలోని కస్తూర్బా విద్యాలయం పక్కన ఉన్న ఎస్టీ కాలనీలో శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఎస్టీ కాలనీలోని సవరం వెంగయ్య, భార్య అంజమ్మ ఇటీవల పనుల కోసం బెంగళూరుకి వెళ్లారు. వారి పిల్లలు ముగ్గురు శనివారం పాఠశాలకు సెలవు కావడంతో ఇంటి వద్ద వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పూరిల్లు, అందులోని వస్తువులు, బట్టలు కాలిపోయాయి. స్థానికులు వచ్చి మంటలను ఆర్పారు. అప్పటికే ఇల్లు మొత్తం కాలిపోయింది. ప్రమాదంలో ల క్షా50వేల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని వారి బంధువులు తెలిపారు.

అధ్వానంగా మారిన గ్రామీణరోడ్లు

లింగసముద్రం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఈ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై తారు మెటల్ లేచిపోయి గుంతలు పడింది. అన్నెబోయినపల్లి- అంగిరేకులపాడు, విశ్వనాథపురం-వీఆర్.కోట, తిమ్మారెడ్డిపాలెం- గంగపాలెం, ముత్యాలపా డు-ముత్తంవారిపాలెం, కొత్తపేట- రాళ్లపాడు, మొగిలిచెర్ల ఎస్సీ కాలనీ నుంచి దత్తాత్రేయస్వామి గుడి వరకు వెళ్లే రోడ్డు దారుణంగా ఉన్నాయి. ఈ రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై కందుకూరు పీఆర్ ఏఈ చంద్రమౌళి మాట్లాడారు. అన్ని లింకురోడ్లను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపామన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపడతామన్నారు.



దెబ్బతిన్న అన్నెబోయినపల్లి - అంగిరేకులపాడు రోడ్డు

అచ్యుతస్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

కలువాయి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):పెంచలకోన లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న కలువాయి మండలంకుల్లూరులోని అచ్యుత స్వామి ఆలయానికి లక్కాకుల హైమావతి శనివారం రూ.లక్ష విరాళం ఇచ్చారు. గ్రామానికి చెందిన అందే చెన్నప్పశెట్టి ట్రస్టు తరపున ఆమె పెంచలకోన ఆలయం సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణకు చెక్కు అందజేశారు. ఆమె వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.



లక్ష్మీనారాయణకు చెక్కు అందిస్తున్న లక్కాకుల హైమావతి

సాగు, తాగునీటి కష్టాలు తీర్చాలి

● వ్యవసాయ కూలీలు, రైతుల ఆందోళన

ఉదయగిరి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):నియోజకవర్గంలో సాగు, తాగు నీటి కష్టాలు తీర్చాలని సీపీఎం రైతుసంఘం ఆధ్వర్యంలో శనివారం లింగంనేనిపల్లిలో వ్యవసాయ కూలీలు, రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, కోడె రమణయ్య మాట్లాడుతూ నియోజకవర్గానికి వరప్రసాదాలైన పెద్దిరెడ్డిపల్లి, సీతారాం సాగర్ జలాశయాలను పూర్తిచేసి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సాగునీరు లేక భూములు బీళ్లుగా మారాయని, దీంతో ప్రజలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి ఆయా ప్రాజెక్టులను పూర్తిచేసి మెట్టప్రాంతంలో సాగు, తాగునీటి కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బండగానిపల్లి ఎంపీటీసీ విజయమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



గాయపడిన శివయ్య

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):మండలకేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో చుండి గ్రామానికి చెందిన శివయ్య తీవ్రంగా గాయాలయ్యాయి. వలేటివారిపాలెం వస్తుండగా అదే సమయంలో కందుకూరు నుంచి పామూరు వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. శివయ్యను 108లో సిబ్బంది కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

లక్ష కుంకుమార్చన

కందుకూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక పెద్దబజారులోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు రాజాస్వామి ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన, అమ్మవారి మాలమంత్ర హోమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు లలితాసహస్రనామం ఆలపించారు. కార్యక్రమంలో భాగంగా నక్షత్ర హోమం, పూర్ణాహుతి కుంభం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకటనరసింహం, అన్నమూరి నరసింహం పాల్గొన్నారు.



పాల్గొన్న భక్తులు

ఢిల్లీలో విజయంపై బీజేపీ సంబరాలు



ఉదయగిరిలో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

బిట్రగుంట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించడంతో పార్టీ మండలాధ్యక్షుడు వీరాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు శనివారం మిఠాయిలు పంపిణీ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. సంతోషకరం అన్నారు. ర్యక్ర మంలో మాజీ మండలాధ్యక్షులు నూక సాని శ్రీనివాసులుయాదవ్, గుర్రం వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, పార్టీ మహిళ మండలాధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మీ ఉన్నారు.

● అనంతసాగరం: స్థానిక బీజేపీ కార్యాలయం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకుని మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, జగదీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● కావలి: శనివారం సాయంత్రం కావలిలో బీజేపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. డబ్బులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానిక మాగుంట పార్వతమ్మ ట్రంకు రోడ్డులోని శివాజీ సెంటర్‌లో బాణ సంచాకాల్చి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో సీవీసీ సత్యం, మందా కిరణ్, కమల, బ్రహ్మానందం, వెంకటసుబ్బారావు, రంగారెడ్డి పాల్గొన్నారు.

● కలువాయి: స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. సీనియర్ నాయకుడు దండు పెంచలయ్య బస్టాండులో స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

● ఉదయగిరి: శనివారం రాత్రి స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోటపో తుల చెన్నయ్య, బీజేపీ నాయకులు ఆవుల రోశయ్య యాదవ్, చల్లా సుబ్బరత్నం, సయ్యద్ షాజహాన్, శానంపూడి నరసయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కలువాయి: బస్టాండులో స్వీట్లు పంచుతున్న బీజేపీ నాయకుడు పెంచలయ్య



అనంతసాగరం: సంబరాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు



కావలి: శివాజీ సెంటర్ వద్ద సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నేతలు